తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 311 పేజీలు: 8+4 వెల: 6.50













# ఐటీ హబ్‌గా విశాఖ

## నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం




#ChooseSpeedChooseAP

ఈ సంస్థల ద్వారా
రూ.3,740.31 కోట్ల పెట్టుబడులు
41,967 ఉద్యోగాలు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**

గౌ॥ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & విద్యాశాఖల మంత్రి
**శ్రీ నారా లోకేష్ గార్లచే**

విశాఖలో నేడు కాగ్నిజెంట్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
మరియు 9 ఐటీ, ఐటీ ఆధారిత సర్వీస్ సంస్థల
నూతన కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

తేదీ : డిసెంబర్ 12, 2025 సమయం : ఉదయం 9:00 గంటలకు
స్థలం : ఐటీ జోన్, మధురవాడ

cognizant SATTVA motherson FLUENTGRID
ACN Nonrel Tech Tammina imaginnovate QUARKS



రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం



గురువారం అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పూల విక్రమ్ చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి దుర్గేష్

## అధికార భాషా సంఘం అధ్యక్షునిగా

# పూల విక్రమ్ బాధ్యతల స్వీకరణ

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలలా తెలుగు భాష ఔన్నత్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని తెలియజేసేలా అధికార భాషా సంఘం సారథిగా, వారధిగా పనిచేస్తుందని మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన చైర్మన్ పి. త్రివిక్రమరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్‌గా నియమితులైన పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) గురువారం స్థానిక పున్నమిఘాట్‌లోని హరిత బెర్మ్ పార్క్ సమావేశ మందిరంలో పదవీ బాధ్యతల స్వీకరోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ పి. త్రివిక్రమరావు మాట్లాడుతూ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విచ్చేసినటువంటి పెద్దలు, మిత్రులు, ఆత్మీయులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్‌గా తనను నియమించడం మర్చిపోలేనన్నారు. అదేవిధంగా నా నియామకానికి తోడ్పడిన వారిలో మంత్రి నారా లోకేష్, కూటమి నాయకులు ఉన్నారన్నారు. తెలుగు భాషా సంఘానికి చైర్మన్‌గా రావడం అనేటువంటిది కత్తిమీద సాము లాంటిదని, ఎందుకంటే ఇతర భాషల ప్రభావం తెలుగుపై ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు భాషని కాపాడుకుంటూ, తెలుగు భాషను సంరక్షించడంతోపాటు ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు భాష ఉపయోగాన్ని పెంచడంవంటి కార్యక్రమాలపై అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళ్లతానన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు భాషాభివృద్ధికి రెండు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. మొదటిది ప్రముఖ తెలుగు పండితుడు, ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాషకు ప్రత్యేకమైన స్థానం తీసుకువచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరుతో అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయడం అనేది తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.

# ఎపి అనూహ్య అభివృద్ధి

>> తికతల బలోపేతానికి సహకరించాలని గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ తయారీలో అగ్రగామి సంస్థ ఎన్‌విడియాను మంత్రి లోకేష్ కోరారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్‌పురితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సేవల్లో ఎఐ వినియోగానికి శిక్షణ, ఎఐ పాఠ్యాంశాల రూపకల్పనలో సూచనలు అందించండి. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఎపిలోని విశ్వవిద్యాలయాలు లేదా పరిశోధన సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయండి. డిజిటల్ ట్విన్, ఎఐ ఆధారిత పరిశ్రమల ఆప్టిమైజేషన్ కోసం ఎన్‌విడియా ఓమ్నివర్స్, ఐజాక్ సిమ్ వినియోగించేలా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించండి. భారత్‌లో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా కేటాయించిన 850 మిలియన్ డాలర్లను ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, మెంటారింగ్ కోసం కేటాయించండ్డి అని ఆయన ప్రతిపాదించారు. వాటిపై సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్‌పురి తెలిపారు. అమరావతి లేదా విశాఖలో పరిశోధన, అభివృద్ధి లేదా ఇంజినీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జూమ్ సంస్థ ప్రతినిధులను లోకేశ్ కోరారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్టు పనులు ప్రారంభించడంపై వారితో చర్చించారు.

# ట్రంప్ ఫోన్ కాల్

>> భారత్‌ను తనవైపు తిప్పుకోవాలనిచూసారు. అలాగే ఆపరేషన్ సింధూర్‌నిలిపివేతలో తనదే కీలక పాత్ర అని చెప్పుకున్న ట్రంప్ వాదనను భారత్ ఖండించడం వంటి క్రమంలో గురువారం ఇరువురు అగ్రరాజ్య అధినేతలు సుదీర్ఘ చర్చలుజరిపారు. విభిన్న రంగాల్లోపరస్పర సహకారంపై ఇద్దరినేతలమధ్య చర్చలు జరిగాయి. వాణిజ్యం, సంక్లిష్ట టెక్నాలజీలు, ఇంధనం, రక్షణరంగం, భద్రతా రంగాలపరంగా ఇరువురిమధ్య చర్చలుజరిగాయనితెలుస్తోంది. ద్వైపాక్షిక సహకారం మరింత పటిష్టం చేసుకునేదిశగా ఇరువురిమధ్య చర్చలుజరిగాయి ద్వైపాక్షిక వాణిజ్యం పెంపొందించుకునేదిశగా తమ మధ్య చర్చలుజరిగినట్లు ఇరువురు నేతలు ప్రకటించడం మరికొంత ఆసక్తిని పెంచింది. రెండుదేశాలకు మేలుచేసే విధంగా కార్యాచరణ అమలుకు అధినేతలు అంగీకారానికి వచ్చారని అంచనా. భారత్ అమెరికా కంపాక్ట్ ఒప్పందాన్ని 21వ శతాబ్దం మొత్తం అమలుచేసేవిధంగా ఇరువురునేతలు చర్చించినట్లు సమాచారం. కంపాక్ట్ అంటే కేటలైజింగ్ ఆపర్చునిటీస్ ఫర్ మిలిటరీ పార్టనర్‌షిప్ యాక్సిలరేటెడ్ కామర్స్ టెక్నాలజీ పరంగా ఇరుదేశాలు ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఫోన్‌కాల్ తర్వాత ప్రధానిమోడీ సోషల్‌మీడియా పోస్టులో అధ్యక్షుడు ట్రంప్‌తో అర్థవంతమైన చర్చలుజరిగాయని ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించామని, ప్రాంతీయ అంతర్జాతీయ పరిణామాలపైనా సుదీర్ఘ చర్చలుజరిపినట్లు తెలిపారు. అమెరికా భారత్ రెండుదేశాలు కూడా ప్రపంచ శాంతి, సుస్థిరత, సామరస్యంకోసం పనిచేయాలనినిర్ణయించినట్లు మోడీ తన పోస్టులో వివరించారు. అమెరికాతోభారత్ సంబంధాలు ఇటీవలికాలంలో భారీగా బెడిసికొట్టిన సంగతి తెలిసిందే. జులై నుంచి 25శాతం సుంకాలు అమలుచేసిన ట్రంప్ మరో 25శాతం రష్యాచమురుకొన్నందుకు గాను విధించడంపై భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓపక్క రష్యా చమురు, గ్యాస్‌లను యూరోపియన్ యూనియన్ భారీగా కొనుగోలుచేస్తుండగా భారత్‌పైనే ఏకపక్షంగా సుంకాలు వేస్తోందని ఆరోపించింది. ఈ ధోరణులు కొనసాగుతుండగానే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ భారత్‌లో 26 గంటలపాటు పర్యటించడం అమెరికాకు అస్సలు మింగుడుపడలదు. దీనితో వెంటనే నష్టనివారణ చర్యలకు ఉపక్రమించి వాణిజ్య చర్చలను వేగవంతంచేసింది. అమెరికా వాణిజ్యప్రతినిధి బృందం ఢిల్లీలోనే మకాంవేసి చర్చలు పురోగతిని తమ దేశాధ్యక్షుడికి వివరిస్తూ వస్తోంది. అదేవిధంగా పుతిన్ భారత్‌పర్యటనలో మోడీ పుతిన్‌లు ఒకే కారులో పర్యటించిన చిత్రాలు కూడా అమెరికాలో వైరల్ అయ్యాయి. డెమొక్రాటిక్ ప్రతినిధి ఒకరు పిఎంమోడీ పుతిన్ ఒకే కారులోప్రయాణించడం వంటివిషేర్‌చేసి ట్రంప్ విదేశాంగ విధానం విఫలం అయిందని విమర్శలు కూడా చేసారు. మనిషిపై ద్వేషం పెట్టుకుని ముక్కుకోసుకున్నట్లుగా ట్రంప్ వైఖరి ఉందని కూడా ఆ సెనేటర్ ఆరోపించారు. రెండుదేశాలమధ్య వ్యూహాత్మకభాగస్వామ్యం, పరస్పరబంధం తీవ్రస్థాయిలో దెబ్బతీసే విధంగా చర్యలున్నాయని సిడ్నీ కమ్లాగేర్ దోవ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్యచర్చల్లో పురోగతి కనిపిస్తోందని, వాణిజ్యడీల్ సత్వరమే ముగుస్తుందని చెప్పుకొచ్చారేకానీ గడువు నిర్దిష్టమైన తేదీలు చెప్పలేకపోయారు.

# సిఎం-6, డిసిఎం-11, లోకేష్-9

>> స్థానంలో ఉన్నారు.ఆయన 2,001 ఫైళ్లు పరిష్కరించారు. 67 పార్కింగ్‌లో ఉంచారు. తన లాగిన్‌కొచ్చిన ఫైళ్లను చూసేందుకు ఆయన సగటున 4 రోజుల 9.43 గంటల సమయం తీసుకుంటున్నారు. అయితే,ఈఆఫీసు ఫైళ్లను చూడడంలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర వెనుక బడ్డారు. ఫైలు చూసేందుకు రాంప్రసాద్‌రెడ్డి సగటున 15 రోజుల 19.53 గంటలు తీసుకుంటున్నారు. కొల్లు రవీంద్ర 15 రోజుల 5:23 గంటలు తీసుకుంటున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్‌కు 11 రోజులు పడుతోంది. ఈయన చివరి నుంచి మూడోస్థానంలో నిలిచారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సిఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సిఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు.సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్ధిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్ధిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సిఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లునిర్మిస్తారా? లేదా? అనేది తెలుసుకోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్ధిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఇకపై కేబినెట్ భేటీ మంత్రులు ఎవరైనా ముందే రావాలని.. ఆలస్యం రావద్దని స్పష్టం చేసారు.బుధవారం జరిగిన శాఖాధిపతుల సమావేశానికి తాను 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చానని.. దీని కారణంగా అక్కడ ఉన్న అందరికీ క్షమాపణ చెప్పానని వెల్లడించారు. తన తప్పును సరిదిద్దుకున్న నట్లు వివరించారు.



గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శిస్తున్న సోషల్ వెల్ఫేర్ ఇంచార్జ్ డిడి శ్రీనివాసరావు, ఆర్ఐఒ వెంకటరమణ నాయక్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్

# హాస్టల్ విద్యార్థినులు ఆత్మహత్యా యత్నం

>> యించుకొని గురువారం ఉదయం హాస్టల్ నుండి కళాశాలకు వెళ్లారు. అక్కడ ఆ నలుగురు విద్యార్థినీలు సూపర్ వాస్మల్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. వెంటనే సిబ్బంది గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం లేదని వైద్యులు తెలిపారు.

**ఘటనపై విచారణకు ఆదేశం :**

నలుగురు విద్యార్థులు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనపై సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. వెంటనే ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని, అలాగే దీనిపైన సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయాలని సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి డిడి శ్రీనివాసరావును ఆదేశించారు. వెంటనే డిడి సోషల్ వెల్ఫేర్ మెడికల్ ఆఫీసర్‌తో కలిసి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినీలను పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి బాగా ఉందని, ఎలాంటి ప్రాణ నష్టం లేదని వైద్యులు చెప్పినట్లు డిడి డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులను ఉంచనున్నట్లు తెలిసింది. ఇన్‌చార్జ్ డిడితో పాటు ఆర్ఐఒ వెంకటరమణ నాయక్, అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్ కూడా విద్యార్థినులను పరామర్శించారు. వార్డెన్ వసంత కూడా ఉదయం నుండి ఆసుపత్రిలోనే ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**ఘటనపై సమగ్ర విచారణ చేస్తాం : సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డిడి శ్రీనివాసరావు**

వార్డెన్ తిడుతున్నారని మనస్థాపం చెంది నలుగురు ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇందులో ఎవరికి ప్రాణహాని లేదు. అందరూ క్షేమంగా ఉన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయాలని సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పిన్నెల్లి సోదరులు లొంగుబాటు

>> పరిశీలిస్తే.. ఈ యేడాది మే 24న వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. తెలంగాణలోని బంధువుల ఇంట్లో వేడుకకు వెళ్లి వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న బైక్‌ను కారుతో ఢీకొట్టి వీరిని బండరాళ్లతో కొట్టి హత్య చేసిన సంఘటన అప్పట్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. కాగా జంట హత్యల కేసులో మొత్తం 9 మందిని నిందితులుగా చేర్చారు. వారిలో ఎ6గా మాజీ ఎమ్మెల్యే పిఆర్కే, ఎ7గా వెంకటరామిరెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు నమోదు చేశారు. అనంతరం తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టులో పిన్నెల్లి సోదరులకు చుక్కెదురవ్వటంతో వీరు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొద్దిరోజుల పాటు వీరికి సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే కేసు విచారణలో భాగంగా ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు విన్పించారు. నిందితులు కేసు విచారణకు సహకరించటం లేదని, సాక్షులను బెదిరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయటంతోపాటు వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. కాగా రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి తరపు న్యాయవాది కోరగా, ఈ క్రమంలో పిన్నెల్లి సోదరులు లొంగిపోయేందుకు రెండు వారాల పాటు సుప్రీం కోర్టు గడువు ఇచ్చింది. సుప్రీం ఆదేశాల మేరకు కోర్టులో లొంగిపోయేందుకు నిర్ణయించిన పిన్నెల్లి సోదరులు గురువారం మాచర్ల జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోయారు.

## 'పిన్నెల్లి' సోదరులకు 14 రోజుల రిమాండ్

**మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులైన మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. వీరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. నిందితులు పిన్నెల్లి సోదరులకు మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ 14 రోజులు రిమాండ్ విధించారు. పోలీసు బందోబస్తు మధ్య పిన్నెల్లి సోదరులను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. గుండ్లపాడు టిడిపి నేతల జంటహత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. టిడిపి నాయకులు జె.కోటేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు హత్యకేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్నారు.

## రవికుమార్ ఆస్తులపై మళ్లీ సిఐడి, ఎసిబి ఆరా

>> లోక్‌అదాలత్ ద్వారా కేసు రాజీచేసుకోవడం పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఆ రెండు శాఖల అధికారులు ముందుకు కదలనున్నారు. ఇప్పటికే పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలోని అధికారులు పూర్తినివేదికలను హైకోర్టుకు సమర్పించారు. 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి మీడియాకు వెల్లడించడం విశేషం. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది హైకోర్టు అనుమానాలు. రాజీ వెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్ధిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ధర్మాసనం కూఫీ లాగనుంది. నిందితుడుకి సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది.

# నిందితునికి 20 యేళ్లు జైలు

>> స్కూలుకు వెళుతున్న సమయంలో కిడ్నాప్ చేసి దగ్గరలో ఉన్న కొబ్బరి తోటలోకి ఎత్తుకుపోయి అత్యాచారం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 5-7-2023న పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, అప్పటి విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు మైనపు హరీష్ (19 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,500/లు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు.

# నేడు విశాఖకు సిఎం చంద్రబాబు

>> నంగా ప్రారంభించనున్నారు. మరోవైపు ఇదే సమయంలో మంత్రి లోకేష్ ఐటీ హిల్స్ లో మరో 8 సంస్థలకు కేటాయించిన స్థలాల్లో ఒకేసారి నూతన కార్యాలయాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ప్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు విశాఖలో కార్యకలాపాలు త్వరలో ప్రారంభించనున్నాయి. కాగ్నిజెంట్ సహా ఈ సంస్థలు రూ.3,740 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి. 41,700 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకూ 9 జిల్లాల సమగ్ర అభివృద్ధి రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. 9 జిల్లాల అధికారులు, మంత్రులు ప్రజాప్రతినిధులు, నిపుణులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

# కడప మేయర్‌గా పి. సురేష్ ఎన్నిక

>> ధన్యవాదాలుతెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో 39 మంది వైఎస్సార్సీ కార్పొరేటర్‌లు పాల్గొన్నారు. మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబును మేయర్ పదవిని తొలగించింది కూటమి ప్రభుత్వం. కాగా కడప నగర మేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైఎస్సార్సీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరేటర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు.

# అమరావతికి అంతర్జాతీయ స్థాయి

>> పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56 వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుంది. ఈ 3 రోడ్ విస్తరణ ఎల్1 బిడ్‌కు ఏడీసీఎల్‌కు అధికారం ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 227 తెలుగు పండిట్స్, 91 హిందీ పండిట్స్, పీఈటీస్‌గా 99 మంది మొత్తం 417 మంది గిరిజన శాఖలో స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు లభించాయి. ఈ మేర కీలక నిర్ణయం తీసుకున్నందుకు సిఎం చంద్రబాబుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రూ.169 కోట్లతో లోక్ భవన్ (గవర్నర్‌బంగ్లా) నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు సిఎం ఆమోదం తెలియజేశారు. జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటుకు రూ.163 కోట్లతో పరిపాలనా అనుమతులకు ఆమోదం తెలిపారు. 2024-25 వార్షిక నివేదికలు ఇచ్చేందుకు ఆమోదించారు. నాబార్డు నుంచి అమరావతి నిర్మాణానికి రూ.7,380.70 కోట్లు రుణం తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు నిర్ణయించారు.

**రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,000 పైచిలుకు ఉద్యోగాలు కల్పించబడనున్నాయి. అలాగే, పలు సంస్థలకు భూమి కేటాయింపులకు అనుమతి ఇచ్చారు. సిఆర్‌డిఎ తీసుకున్న నిర్ణయాలకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని చెబుతున్నారు.

గిరిజన సంక్షేమ శాఖలో 417 మంది భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం గిరిజన విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని అధికారులు తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా మీద సమావేశంలో విస్తృత చర్చ జరిగి ఆమోదం తెలిపారు. ఈ బిల్ జైళ్ల సంస్కరణలు, కొత్త సౌకర్యాలు, ఖైదీల పునరావృత్తికి దృష్టి సారిస్తుంది. సమావేశంలో రాష్ట్ర క్రీడా ప్రతిభలకు ప్రోత్సాహం అందించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత మహిళా క్రికెట్ ప్లేయర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు మరియు విశాఖపట్నంలో 500 చదరపు గజాల భూమి కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఆమె రాష్ట్రానికి పేరు తెచ్చినందుకు ఈ బహుమతి అందజేయాలని సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రతిపాదించారు. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగానికి సిఎం ఆదేశించారు. 22ఏ, మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ క్లౌడ్ లో సేవ్ చేయాలని సీఎం ఆదేశించారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని అన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రొడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 యేళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# దేశ సమైక్యత

>> సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ అనంతపురం ప్రాంతంతో తన అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. నీలం రాజశేఖర్ రెడ్డి జాతీయ కార్యదర్శిగా ఉన్న సమయంలో పార్టీ సిద్ధాంతకర్తగా తాను ఎన్నోసార్లు అనంతపురం సందర్శించానని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజాసంక్షేమం కోసం తమ వ్యక్తిగత జీవితాలను, ఆస్తులను అర్పించారని ఆయన స్మరించారు. దేశ చరిత్రలోనే అతి చిన్న పార్లమెంట్‌గా ప్రస్తుతం నడుస్తున్న సభ ఉన్నప్పటికీ, పాలకులు వందేమాతరం వంటి విషయాలపై చర్చలు ముందుకు తెస్తున్నారని వ్యాఖ్యానించారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లోనే ఆవిర్భవించిందని గుర్తుచేసిన రాజా, స్వాతంత్రోద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ ఇచ్చిన సర్వమత సౌహార్దం, సమానత్వం సందేశాలను కమ్యూనిస్టులే ఆచరణలో పాటిస్తున్నారని రాజా పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం విలువలను పీఠికలో పొందుపరచినా, మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు ఆంధ్ర ప్రజలు వ్యతిరేకంగా నిలబడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. భారత కమ్యూనిస్టుల చరిత్ర త్యాగధనమయినదని, ఇటువంటి చరిత్ర కల కమ్యూనిస్టులు మతాధారిత ప్రభుత్వాల ఎదుట తప్పకుండా పోరాటం కొనసాగిస్తారని రాజా ప్రకటించారు.స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు సలిపిన ఎర్రజెండా పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల భూమిని పేదలకు పంచి దున్నేవాడికి భూమి నినాదాన్ని బలంగా తీసుకెళ్లారని చెప్పారు. నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను ఆదాని అంబానీలకు దారాదత్తం చేయడానికి పూనుకున్నారన్నారు. విద్య , వైద్యం , ప్రాజెక్టులు సైతం కార్పొరేట్ శక్తులకు అమ్ముకోవడానికి ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. దేశం ప్రమాదంలో పడుతుందని, హిందూ , ముస్లిం, క్రైస్తవులకు తగాదాలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీకి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు.

**మూడో ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం చేద్దాం :**

జి.ఈశ్వర య్యరాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందని రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య వెల్లడించారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ముగ్గురూ ముగ్గురేనని రాష్ట్ర ప్రజల బాగోగులు వారికి పట్టవని భారతీయ జనతా పార్టీతో ఒప్పందాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు కుట్ర చేశారని దీన్ని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సిపిఐ ముందుండి నడిపిస్తుందని ఇందుకోసం బడుగు బలహీన వర్గాలు, వామపక్ష భావజాలంతో కలిగిన పార్టీలన్నీ ఏకం కావాలని ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఆతిరథ మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగును భారతదేశమంతా వ్యాపింప జేశారని, మహానుభావుల ఉద్యమాల బాటలో మనం పయనించాల్సిన అవసరమాసన్నమైందన్నారు.

## వారం - వర్జ్యం

12-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
అష్టమి మ.3.01
ఉత్తరఫల్గుణి తె.5.50, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.3.06-4.51
దు.ఉ.8.41-9.26,
2) మ.12.24-1.09
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** రావలసిన మొత్తాలు, క్లయిములు చెల్లించ వలసిన పద్దులు పరిష్కార మవుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** మీ కృషి ఫలిస్తుంది. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** పిల్లల విద్య, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. విందు వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. శుభవార్తలు వింటారు.

**సింహం:** ఒక వ్యవహారంలో మర్మంగా వ్యవహరిస్తారు. ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి.

**కన్య :** సంతానం విషయంలో కొంత మానసిక ఆందోళనకు గురవుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల:** మీ కుటుంబ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునే వారిని ఆదిలోనే తృంచివేయండి.

**వృశ్చికం:** తామరాకు మీద నీటి బిందువులా ఉండటం వలన లాభపడతారు. వస్తు లాభం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. సోదరుల కలయిక.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** విదేశీ వస్తువుల ఆకర్షణ నుండి బయట పడుటకు జాగ్రత్తను వహించండి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మీనం :** వినోదమును సౌకర్యమును కలిగించే వస్తువులకు, పూజలకు దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 311 పేజీలు: 8 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
45 YEARS
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# అమరావతికి అంతర్జాతీయ స్థాయి

**సీడ్‌యాక్సెస్ రహదారి అనుసంధాన పనులకు రూ. 532 కోట్లు**

**పాలేరు నదిపై చెక్ డ్యాముల నిర్వహణకు అనుమతులు**

**భాషా పండితులకు పదోన్నతి**

**క్రికెట్ ప్లేయర్ శ్రీచరణికి రూ. 2.5 కోట్లు, ఇంటి స్థలం**

**సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం**


గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా నిలవాలనుకునే శక్తులు పూర్తి స్థాయిలో పతనంకావడం ఖాయమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు ఆమోద యోగ్యమయ్యే దిశలోనే ఉంటుందన్నారు. అమరావతి అంతర్జాతీయస్థాయి రాజధాని రూపొం దుతుందన్నారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాలు ఎక్కువగా ఉన్నందున ఉదయం కొంచెం ముందుగానే సమావేశం ప్రారంభ మయ్యింది.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు 9,500 కోట్ల రూపాయలతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, 2 గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే ఇంటర్‌చేంజ్, వంతెనలు, అండర్ పాస్‌ల పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు క్యాబినేట్ ఆమోదముద్ర వేసింది. ఎల్1 బిడ్ ఆమోదానికి సీఆర్‌డీఏ కమిషన్‌కు ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

రాజధాని అమరావతి అభివృద్ధికి మంత్రివర్గం భారీ మద్దతు తెలిపింది. లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి పరిపాల నాత్మక అనుమతులు మంజూరు చేశారు. అలాగే, క్యాపిటల్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీకు రూ.7,258 కోట్లరుణం తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. సీడ్ యాక్సిస్ రోడ్‌ను ఎన్‌హెచ్16కు అనుసంధానించే రోడ్ కనెక్టివిటీ పనులకు రూ. 532 కోట్ల బడ్జెట్‌తో టెండర్లు పిలవడానికి కూడా ఆమోదం తెలిపారు.

కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై క్యాబినేట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న >>2



# ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్ కాల్

**ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చించినట్లు సమాచారం**

**పుతిన్ భారత్ పర్యటన తర్వాత ట్రంప్ మాట్లాడడంలో ఆంతర్యం!**

**సుంకాల విషయం కూడా ప్రస్తావన!**

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** అమెరికాకు భారత్ దిగుమతులపై 50శాతం సుంకాలు, మరోపక్క రెండుదేశాలమధ్య జరుగుతున్న ట్రేడ్‌డీల్ ఖరారులో సందిగ్ధతల నడుమ గురువారం ప్రధానిమోడీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఫోన్‌కాల్‌భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవలికాలంలో సుంకాలు విదించిన క్రమంలో రెండుదేశాలమధ్య సంబంధాలు చెడిన సంగతి తెలిసిందే. రష్యా ముడిచమురు కొనుగోలుపై భారత్‌కు అదనంగా 25శాతం సుంకాలు విధించి ట్రంప్ >>2

## కడప మేయర్‌గా పి. సురేష్ ఎన్నిక



**కడప కార్పొరేషన్, డిసెంబరు11 ప్రభాత వార్త:** కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక గురువారం జరిగింది. ఈ ఎన్నికల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నికయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైఎస్సార్సీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. ఈ ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. అనంతరం సురేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛాంబర్‌లో విలేకరులతో పాకా సురేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వైఎస్సార్సీ కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలిపారు. కడప ఎంపి అవినాష్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్ర నాథ్‌రెడ్డి, మాజీమంత్రి అంజాద్ భాష >>2

# అన్ని రంగాల్లో ఎపి అనూహ్య అభివృద్ధి

**● అమెరికాలో ఐదోరోజున పలు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ భేటీ ● కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్టీ హైదర్, ఫెయిర్‌ఫాక్స్ సిఇఒ వాత్సాతో చర్చలు**

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అత్యంత ఆధునీక టెక్నాలాజీని అందిపుచ్చుకుని ఎపి అన్నిరంగాలో అనుహ్య అభివృద్ధిని సాధిస్తుందని ఎపి ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టంచేసారు. ఎపికి భారీ పెట్టుబడులను సాధించే క్రమంలో కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్డి హైదర్, విక్టర్ థామస్తోతో ఎపి మంత్రి భేటీ అయ్యారు. పెట్టుబడులకు ఎపికి అనుకూలమని ఆయన గోల్డీహైదర్‌తో వివరించారు. ఫెయిర్ ఫాక్స్ సిఇఒ వాత్సాతో ఆయన భేటీ అయ్యారు, పనామా సిటీ తరహా రిసార్ట్స్ ఎపిలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఇంటెల్‌ను మంత్రి లోకేష్ కోరారు. అమెరికాలో అయిదవ రోజు నారా లోకేష్ పర్యటన జరుగుతుంది. ఈ క్రమంలో ఆయన ఎందరో పారిశ్రామిక దిగ్గజ కంపెనీ ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. ఇప్పటికే గూగుల్ సంస్థతో ఆయన సంప్రదింపులు ఫలవంతంగా జరిగాయి. ఇంటెల్ అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీసిటీ ట్రిపుల్‌ఐటీ, ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించారు. ఆ సంస్థ ఐటీ విభాగం సిఇఒ శేష కృష్ణపురతో సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు.

ఇంటెల్ ఆధారిత హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటు చేసి విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసాయ, వాతావరణ నమూనా పరిశోధనలకు సహకరించాలి అన్నారు. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబులిటి సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిశీలించాలని అడోబ్ సంస్థను మంత్రి లోకేశ్ కోరారు. ఆ సంస్థ సిఇఒ శంతను నారాయణ్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అమెరికా టెక్ సంస్థలు ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి సంస్థలను అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల ఏర్పాటుకు సహకరిం చాలని కోరారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనల పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని నారాయణ్ పేర్కొన్నారు. ఎపిలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్‌మాన్యుఫ్యాక్చరింగ్, భవిష్యత్ సాంకే >>2


గురువారం కెనడా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్టీ హైదర్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం



## మాచర్ల కోర్టులో పిన్నెల్లి సోదరులు లొంగుబాటు

**గుంటూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు అన్న దమ్ములిద్దరూ కోర్టుకువచ్చారు.

వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో ఎ6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎ7 పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి నింది తులుగా ఉన్న విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి రెండువారాల్లో లొంగిపోవాలంటూ వీరిద్దరికీ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందికూడా. అయితే గురువారంతో సుప్రీం కోర్టు గడువు ముగియనుండటంతో ఉదయం మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో పిన్నెల్లి సోదరులు లొంగిపోయారు. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు >>2

## రవికుమార్ ఆస్తులపై మళ్లీ సిఐడి, ఎసిబి ఆరా

**నేడో, రేపో రంగంలోకి అధికారులు**

**తిరుమల, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో అమెరికన్ డాలర్లు చోరీచేసిన కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులను గుర్తించి తదుపరి ఐటి,ఇడిలకు సమా చారం అందించాలని హైకోర్టు ధర్మాసనం ఆదే శించడంతో మరోసారి సిఐడి, ఎసిబి అధికా రులు రంగంలోకి దిగనున్నారు. రవికుమార్‌కు, అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటిల్లో ఎన్ని విక్రయిం చారు, ఎవరికి విక్రయించారనే వివరాలతో కూడిన డాక్యుమెంట్లను సిఐడి రాబట్టనుంది. ఇప్పటికే కొంతవరకు ఆస్తుల వివరాలపై కూపీ లాగిన సిఐడి, ఎసిబి అధికారులు ఇప్పుడు మళ్లీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయనున్నారు. పరకా మణి చోరీకేసులో పోలీసులు కేసు నమోదు చేయడం, తదుపరి విచారణ చేసినా చట్ట పరంగా చర్యలు తీసుకోలేదని, >>2

## నలుగురు హాస్టల్ విద్యార్థినులు ఆత్మహత్యా యత్నం

**వార్డెన్ తిడుతున్నారని ఆరోపణ**

**ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు**

**ఘటనపై విచారణకు ఆదేశం**

**అనంతపురం న్యూటౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** వార్డెన్ తిడుతున్నారని నలుగురు విద్యార్థినీలు మనస్థాపం చెంది కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ముచ్చుకోట గ్రామానికి చెందిన విద్యార్థినులు సౌజన్య, జాహ్నవి, లావణ్య, సౌమ్య అనంతపురంలో గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ నెంబర్-1లో వసతి పొందుతూ కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అయితే వార్డెన్ వసంత మమ్మల్ని ప్రతిరోజు పదే పదే తిడు తున్నారని, దీనివల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. దీనిని భరించలేక లోలోపలే ఆవేదన చెందుతున్నారు. ఈబాధ భరించలేక చనిపోవాలని నిర్ణ >>2

# సిఎం-6, డిసిఎం-11, లోకేష్-9

**వివిధ మంత్రుల పనితీరు ర్యాంకులు ప్రకటించిన సిఎం చంద్రబాబు**

**ఇకనైనా మంత్రుల సామర్థ్యం పెరగాలని సూచన**

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మంత్రుల పనితీరును అనుసరించి వారికి ర్యాంకింగ్‌లను సిఎం చంద్రబాబు గురువారం మంత్రిమండలి నేపథ్యంలో వెల్లడించారు,. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల వేగాన్ని బట్టి సిఎం చంద్రబాబు ఈ ర్యాంకులు ప్రకటించారు, ఈ ర్యాంకులో సిఎం చంద్రబాబు 6వ స్థానంలో ఉంటే, ఉప ముఖ్యమంత్రి పవన్ 11వ స్థానానికి, ఐటి విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు పరిమితమై ఉన్నారు.. ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలని నిర్దేశించారు. శాఖల వారీగా మంత్రుల వద్దకు వస్తున్న ఫైల్స్.. వాటి క్లియరెన్స్‌కు తీసుకుంటున్న సమయం.. ఏ మంత్రి వద్ద ఎన్ని ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయనే అంశం పైన వివరాలను చెబుతూ... కీలక సూచనలు చేసారు. కాగా, ఫైళ్ల క్లియరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆరోస్థానంలో ఉన్నారు. మిగిలిన మంత్రుల ర్యాంకులను బయట పెట్టారు. ఫైల్స్ క్లియరెన్స్ టైం రిపోర్ట్‌ను ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌సదస్సులో ప్రదర్శించారు. కాగా, ఈ ఆఫీస్ ఫైళ్ల పరిష్కారంలో సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ముందు వరసలో ఉన్నారు. ఆయన లాగిన్‌కు ఫైల్ రాగానే సగటున రెండు రోజుల 41 నిమిషాల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారు. ఆ తర్వాతి స్థానంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ ఇద్దరూ ఒక్క ఫైలు కూడా పార్కింగ్ (ఎటూ తేల్చకుండా పెండింగ్‌లో పెట్టడం)లో ఉంచలేదు. మూడో స్థానంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఉన్నారు. ఫైళ్ల పరిష్కారం, లాగిన్‌కు వచ్చిన ఫైళ్లు చూసుకునే సమయం ఆధారంగా ఇచ్చిన డేటాలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరో స్థానంలో నిలిచారు. వాస్తవానికి మంత్రుల అందరికంటే సిఎంకు ఎక్కువ ఫైల్స్ వచ్చాయి. ఇప్పటి వరకు ఆయనకు 6,713 ఫైళ్లు రాగా 6,653 పరిష్కరించారు. అత్యధికంగా 401 ఫైళ్లను పార్కింగ్‌లో ఉంచారు. ఆయన ఫైల్స్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 8.18 గంటల సమయం తీసుకుంటున్నారు. ఐటీ, విద్యా శాఖల లోకేశ్‌ది 9వస్థానం. ఆయన లాగిన్‌కు మొత్తం 3,916 ఫైల్స్ రాగా, 3,669 పరిష్కరించారు. 266 పార్కింగ్‌లో ఉంచారు. ఒక ఫైల్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 14:10 గంటలు తీసుకుంటున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11వ >>2

## పోక్సో కేసు: నిందితునికి 20 యేళ్లు జైలు

**రూ. 3,500 జరిమానా**

**విజయనగరం, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పోక్సో కేసులో నిందితుడు మైనపు హరీష్ (19)కు 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ విజయనగరం పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి తీర్పునిచ్చారు. అలాగే నిందితుడికి రూ.3,500 జరిమానాకూడా విధించారు. బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ఈ మేరకు గురువారం తీరు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. పూసపాటిరేగ మండలం పెదపతివాడ గ్రామంకు చెందిన మైనపు హరీష్ (19 సం.లు) తేదీ 04-07-2023నఅదే గ్రామానికి చెందిన ఒక మైనరు బాలిక (8) ను >>2

**బిజెపి ప్రభుత్వానికి చంద్రబాబు, నితీష్ ఎందుకు మద్దతిస్తున్నారు?**

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా విమర్శ**

**కమ్యూనిస్టులు ఏకం కావాలన్న సిపిఐ నేత కె. రామకృష్ణ**

**అనంతలో సిపిఐ శత వార్షికోత్సవాలు**

# కమ్యూనిస్టుల పునరేకీకరణతోనే దేశ సమైక్యత

**అనంతపురం, డిసెంబరు11, (ప్రభాతవార్త బ్యూరో):** భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు దేశానికి ప్రమాదంగా మారాయని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ లౌకిక పదాలను తొలగించి మత రాజ్యాం గంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఈ పరిస్థితుల్లో కేంద్రంలో బిజెపికి చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ ఎందుకు మద్దతిస్తున్నారని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అభిప్రాయపడ్డారు. శతాబ్ద ఉత్సవాలు జరుపుకుంటున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించడానికి సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అనంతపురంలోని లలిత కళా పరిషత్ వేదికగా సిపిఐ జిల్లా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్రకార్యదర్శి జి.ఈశ్వ రయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ జిల్లా >>2


గురువారం అనంతపురంలో జరిగిన శతవార్షికోత్సవంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

## నేడు విశాఖకు సిఎం చంద్రబాబు

**కాగ్నిజెంట్ సహా 9 ఐటి కంపెనీలకు శంకుస్థాపన..**

**విజయవాడ డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు పర్యటించనున్నారు. విశాఖలోని కాపులుప్పాడ సమీపంలోని ఐటీ హిల్స్ వద్ద అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కంపెనీ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన, కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రేపు ఉదయం ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఐటీ జోన్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సొల్యూషన్స్ సంస్థ కార్యకలాపాలను సిఎం లాంఛ >>2

వార్త

కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.

-యావా చర్చిస్

# ఇండిగో సమస్య ఒక గుణపాఠం!

**ఇండిగో సమస్య నుండి ఏర్పడిన పాఠాలు, ఇతర విమానయాన సంస్థలకు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విమానయాన సేవలను మరింత స్థిరంగా, భద్రతాయుతంగా ప్రయాణికుల మద్దతు కలిగించేలా చేస్తాయి. ఈ వివాదం చూపిన ముఖ్య పాఠం ఏమిటంటే, సౌకర్యం లాభం కోసం భద్రతా ప్రమాణాలను దాటకూడదు, ప్రభుత్వ పర్యవేక్షణను తప్పనిసరిగా పాటించాలి. ఇది మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. ఒక పెద్ద కంపెనీ అయినా, భద్రతా ప్రమాణాలను పాటించకపోతే, ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకుంటుంది. కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ప్రయాణికుల న్యాయం, సిబ్బంది భద్రత, విమానయాన వ్యవస్థ స్థిరత్వం కోసం కీలకమైనవి. ఈ ఘటన, భారతీయ విమానయాన రంగంలో ఒక పున ర్వ్యవస్థాపనకు కారణమయ్యింది, భవిష్యత్తులో సమస్యలు తక్కువగా ఉండేలా చేస్తుంది. అందువలన, ఇండిగో వివాదం కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు చర్యలు, ప్రభుత్వ పాలన, భద్రతా ప్రాముఖ్యత, ప్రయాణికుల రక్షణలో ఒక నమూనాగా నిలుస్తాయి.**

అప్పన్న గొనప

భారతీయ విమానయాన రంగంలో ఇటీవల జరిగిన ఇండిగో విమానాల విపత్తు, దేశవ్యాప్తంగా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. డీజీసీఏ రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైం పరిమితులు, విశ్రాంతి నియమాలు అమలులోకి రాగానే, ఇండిగో విమానాల్లో అనేక రద్దులు మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పరిస్థితి దేశంలోని ప్రధాన విమానయాన కంపెనీ అయిన ఇండిగోపై సవాళ్లను తెచ్చింది. ఈ సందర్భంలో, ముఖ్యమైన భూమికను నిర్వర్తించినవారు కేంద్ర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు. ఆయన వ్యవహారంలో చూపిన సక్రియత, నియంత్రణ విధానం, సమస్యకు సమాధానం, భవిష్యత్తులో ఇదే తరహా సమస్యలు కలగకుండా తీసుకున్న చర్యలు విమానయాన రంగానికి ఒక ఉదాహరణగా నిలిచాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో అంతర్గత ఆపరేషనల్ ప్లానింగ్ లోపాలు. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైం నియమాలు అమలు కావడానికి ముందుగా అన్ని విమానయాన సంస్థలు తగినంత ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఉండింది. అయితే, ఇండిగో సంస్థ తన క్రూ రోస్టరింగ్ సిబ్బంది మేనేజ్మెంట్‌లో సరైన ప్రణాళికను రూపొందించకపోవడం వల్ల ఇది విపత్తుగా మారింది. అనేక విమానాలు రద్దు కావడం, ప్రయాణికుల ప్రయాణ ప్లాన్లలో విఘాతం కలగడం, విమానాశ్రయాల్లో కలతకు కారణమయ్యాయి. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు పార్లమెంట్‌లో వ్యాఖ్యానిస్తూ, సమస్యపై ప్రభుత్వం దృఢస్థితిని స్పష్టం చేశారు. ఆయన అభిప్రాయానుసారంగా, విమానయాన భద్రత అత్యంత ప్రధానమైన అంశం, దానిపై తేడాలేకుండా పాలన అవసరం. సిబ్బంది సమస్యల కారణంగా కలిగిన అంతరాయం పూర్తిగా ఇండిగో సంస్థలోని నిర్వాహకుల లోపాల కారణంగా ఉద్భవించిందని మంత్రి స్పష్టంచేశారు. ఆయన ప్రస్తావన ప్రకారం, భద్రతా ప్రమాణాలను దాటి వ్యాపార ప్రణాళికలు అమలు చేయడం కుదరదు. మంత్రి రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలలో ముఖ్యంగా, విపత్తుకు కారణమైన ఇండిగోపై పూర్తి పరిశీలనను చేపట్టడం ఉంది. కంపెనీకి షోకాజ్ నోటీసులు ఇవ్వడం ద్వారా, పైస్థాయి నిర్వాహకుల బాధ్యతను గుర్తించగా, భవిష్యత్తులో ఇలా జరిగేందుకు అడ్డుకట్ట వేయడం జరిగింది. అలాగే, ప్రయాణికుల హక్కులను రక్షించడానికి రిఫండ్ బ్యాగేజ్ క్లెయిమ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, ఎలాంటి ధర పెరుగుదలను నిరోధించడానికి ప్రత్యేక పర్యవేక్షణ




విధించడం వంటి చర్యలు కూడా చేపట్టబడ్డాయి. విమానయాన రంగంలోని దీర్ఘకాలిక ప్రభావాల విషయంలో కూడా రామ్ మోహన్ నాయుడు తీసుకున్న నిర్ణయాలు గమనార్హంగా ఉన్నాయి. ఇండిగో మాదిరిగా ఒకే కంపెనీ పై అధికంగా ఆధారపడి ఉండటం ద్వారా ప్రయాణికులు అనుభవించే ప్రమాదాలను ఈ వివాదం ప్రదర్శించింది. సిబ్బంది నిల్వను పెంచడం, రోస్టర్లు తగినంత రీతిలో రూపొందించడం వంటి చర్యలు, భవిష్యత్తులో మరింత భద్రతా ప్రమాణాలు పాటించడానికి విమానయాన సంస్థలకు మోడల్‌గా నిలుస్తాయి. ప్రభుత్వం తీసుకున్న కఠినపాలన విధానం ద్వారా ఇతర విమానయాన సంస్థలకు కూడా ఒక హెచ్చరికగా నిలిచింది, ఇది భవిష్యత్తులో అంతరాయం తక్కువగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా, మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విమానయాన సంస్థలకు మార్కెట్లో ప్రేరణ కలిగే విధంగా ఏర్పాట్లు తీసుకోవాలని అన్నారు. ఈ విధానం, భారతీయ విమానయాన రంగంలో పోటీని పెంచి, ప్రయాణికులకుమెరుగైన సౌకర్యాలను అందించడంలో సహాయపడుతుంది. రిఫండ్, సిబ్బంది సమస్యల పరిష్కారం, ఆపరేషన్ల పునరుద్ధరణ వంటి చర్యల ద్వారా, సాధారణ పరిస్థితులకు తిరిగి వచ్చేందుకు ముఖ్యమైన పథకాలు రూపొందించబడ్డాయి. వీటితో పాటుగా, కేంద్ర ప్రభుత్వం రామ్ మోహన్ నాయుడు చూపిన కఠినమైన, స్పష్టమైన, భద్రతా ప్రాముఖ్యత కలిగిన నిర్ణయాలు భారతీయ విమానయాన రంగానికి ఒక సానుకూల ఉదాహరణగా నిలిచాయి. ఇండిగో సమస్య నుండి ఏర్పడిన పాఠాలు, ఇతర విమానయాన సంస్థలకు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విమానయాన సేవలను మరింత స్థిరంగా, భద్రతాయుతంగా ప్రయాణికుల మద్దతు కలిగించేలా చేస్తాయి. ఈ వివాదం చూపిన ముఖ్య పాఠం ఏమిటంటే, సౌకర్యం లాభం కోసం భద్రతా ప్రమాణాలను దాటకూడదు, ప్రభుత్వ పర్యవేక్షణను తప్పనిసరిగా పాటించాలి. ఇది మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. ఒక పెద్ద కంపెనీ అయినా, భద్రతా ప్రమాణాలను పాటించకపోతే, ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకుంటుంది. కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ప్రయాణికుల న్యాయం, సిబ్బంది భద్రత, విమానయాన వ్యవస్థ స్థిరత్వం కోసం కీలకమైనవి. ఈ ఘటన, భారతీయ విమానయాన రంగంలో ఒక పునర్వ్యవస్థాపనకు కారణమయ్యింది, భవిష్యత్తులో సమస్యలు తక్కువగా ఉండేలా చేస్తుంది. అందువలన, ఇండిగో వివాదం కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు చర్యలు, ప్రభుత్వ పాలన, భద్రతా ప్రాముఖ్యత, ప్రయాణికుల రక్షణలో ఒక నమూనాగా నిలుస్తాయి. ఈ సంఘటనతో వచ్చే పాఠాలు భవిష్యత్తులో మరింత స్థిరమైన, సురక్షితమైన, సమర్థవంతమైన విమానయాన రంగానికి దారితీస్తాయి. •

# విద్యార్థులపై 'శతదిన చర్య' ప్రభావం

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో పది తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన శతదిన చర్యా ప్రణాళిక విద్యా వ్యవస్థలో పెద్ద చర్చకు దారితీస్తోంది. సాధారణ పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్షలు నిర్వహించడం, వెంటనే పత్రాలు సరిదిద్దడం, అదే రోజు నమోదులు పూర్తి చేయడం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలపై పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ విధానం ఎంతవరకు విద్యార్థుల అభివృద్ధికి మేలు చేస్తుందన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు రోజంతా తరగతుల్లో చదివి అలసిపోయిన సమయమే పరీక్ష సమయం కావడం వారి ఏకాగ్రతను దెబ్బతీస్తోంది. మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం పిల్లల్లో ఏకాగ్రత ఒక స్థాయికి మించి కొనసాగదు. రోజంతా పాఠాలు విని, హోంవర్క్ పూర్తి చేసి చివర్లో పరీక్ష రాయడం శారీరకంగా కూడా కష్టమే కాక మానసికంగా మరింత ఒత్తిడి కలిగిస్తుంది. ఈ విధానం పిల్లల్లో చదువుపై భయాన్ని పెంచుతుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. పాఠశాల అంటే నేర్చుకునే స్థలం అని కాకుండా, పరీక్షలు పెట్టే కేంద్రం అని భావించే ప్రమాదం ఉంది. పరీక్షల కంటే నేర్పు ముఖ్యమని తెలియజేయాల్సిన సమయంలో, పరీక్షలను మరింత కఠినంగా చేయడం పెద్ద లోపం. ఉపాధ్యాయులపై పడుతున్న పనిభారం రోజురోజుకు పెరుగుతోంది. బోధన పూర్తయ్యాక పరీక్ష నిర్వహణ, పేపర్ కరెక్షన్, వెంటనే ఆన్లైన్లో నమోదు, తదుపరి రోజు పాఠాల ఏర్పాట్లు ఇలా నిరంతరంగా కొనసాగుతున్న పనిలో ఉపాధ్యాయులకు విశ్రాంతి అనే భావన లేకుండా పోతోంది. ఇది బోధన నాణ్యతను తగ్గించడమే కాకుండా, ఉపాధ్యాయుడు చూపే మానవత్వాన్ని కూడా అలసట కారణంగాతగ్గిస్తోంది. ఆరు నుంచి తొమ్మిది తరగతుల పిల్లలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఉపాధ్యాయులు మొత్తం సమయాన్ని పది తరగతి పనులకు కేటాయించడంతో మిగతా తరగతులకు సరైన బోధన అందడం లేదు. టైం టేబుల్ మార్పులు, తరగతుల రద్దు, పాఠ్యాంశాలలో ఖాళీలు ఏర్పడి మధ్య తరగతుల విద్యార్థులు నష్టాన్ని భరించాల్సి వస్తోంది. ఇదంతా జరుగుతున్నప్పటికీ, విద్యార్థుల ఆరోగ్యం అనే ముఖ్య అంశం పూర్తిగా మరచిపోయినట్టే కనిపిస్తోంది. రోజూ ఒకే రకమైన ఒత్తిడితో ఉన్నపుడు పిల్లలలో శారీరక అలసట, తలనొప్పి, నిద్రలోపం, ఆందోళన వంటి సమస్యలు రావచ్చు. ఇది పిల్లల దీర్ఘకాలిక ఆరోగ్యానికి హానికరం. పిల్లల కుటుంబాలు కూడా ఆందోళనలో ఉంటున్నాయి. సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాతే పిల్లలు ఇంటికి చేరడం భోజనం, విశ్రాంతి, ఆటపాటలకు అవుతున్న అంతరాల వల్ల పిల్లల వ్యక్తిత్వవికాసం ప్రభావితమవుతోంది. తల్లిదండ్రులు చదువు కోసం పిల్లలు ఇంత శ్రమపడటం చూసి మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయుల కుటుంబాలకు కూడా ఇదే సమస్య. వారు ఇంటికి చేరేసరికి అలసటతో శక్తి లేకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులతో



మాట్లాడే సమయం, పిల్లలతో గడపాల్సిన సమయం, వారి వ్యక్తిగత అవసరాలు అన్నీ తగ్గిపోతున్నాయి. ఇలా సాగితే ఉపాధ్యాయుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా కార్యక్రమాలు నిరవధికంగా కొనసాగించడం విద్యార్థులు, ఉపాధ్యాయులను పూర్తిగా శ్రమలోకి నెట్టేస్తోంది. సెలవు అనే మాటకు అర్థం లేకుండాపోతుంది. సెలవు విశ్రాంతికి, పండగలు ఆనందానికి, కుటుంబంతో గడపడానికి ఉపయోగపడాలి. నేర్చుకునే ప్రక్రియకు విరామం కూడా అవసరం. విరామం లేకుండా చదువు కొనసాగితే నేర్చుకునే ప్రక్రియ మందగిస్తుంది. మనోవిజ్ఞాన శాస్త్రం చెబుతున్నది ఏమిటంటే పిల్లల అభ్యాసం క్రమ పద్ధతిలో, శారీరకంగా మానసికంగా అనుకూల వాతావరణంలో సాగాలి. ఒత్తిడిలో నేర్చుకున్న పాఠాలు ఎక్కువకాలం నిలబడవు. శాంతమైన వాతావరణంలో నేర్చుకున్నవి మాత్రమే స్థిరంగా నిలుస్తాయి. ప్రస్తుత విధానం ఈ సూత్రాలకు అనుగుణంగా లేదు. తరచుగా పరీక్షలు పెట్టడం పిల్లల ప్రతిభను కొలిచే సరైన మార్గం కాదు. పరీక్షల ద్వారా సాధన పరచడం మంచిదే కానీ, పరీక్షలే చదువు లక్ష్యం కావడం తప్పుడు పద్ధతి. పిల్లలు నేర్చుకోవాలి అంటే ప్రశ్నించే గుణం, ఆలోచించే శక్తి, సృజనాత్మకత పెంపొందాలి. ఇవి నిరంతర ఒత్తిడిలో ఎదగవు. ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినకుండా తీసుకునే నిర్ణయాలు జరగడం కూడా సమస్య. తరగతి గదుల్లో జరిగే వాస్తవ పరిస్థితులను బాగా తెలిసిన వారు ఉపాధ్యాయులే. వారితో సమాలోచన చేయకుండా ఈ విధానాలు అమలు చేయడం వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. చదువు, పాఠాలు, పరీక్షలు అన్నీ సమతుల్యంలో ఉండాలి. అధిక ఒత్తిడి ఉన్నపుడు పిల్లలు సాధించే ఫలితాలు తక్కువగా ఉంటాయి. శ్రమ తప్పకుండా అవసరం కానీ, శ్రమ విశ్రాంతి రెండూ సమానంగాఉండాలి. పాఠశాల అనేది పిల్లల ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రదేశం. అక్కడ వారు ఆటలు నేర్చుకోవాలి, స్నేహాలు పెంచుకోవాలి, సమతుల్యమైన వ్యక్తిత్వం తయారవ్వాలి. మరీ కఠిన షెడ్యూల్ వాటన్నింటిని అడ్డుకుంటోంది. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తోంది అన్న అభిమతం ఉన్నా, పిల్లల వయస్సుకు, వారి మానసిక స్థితికి అనుగుణంగా ఉండాలి. పాలనలో ప్రధాన లక్ష్యం ఒత్తిడి తగ్గించి, నేర్పు పెంచే దిశగా ఉండాలి. పరీక్షల కోసం పిల్లలను సిద్ధం చేయడం మంచిది కానీ, పిల్లల ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాలతో గడపాల్సిన విలువైన సమయాన్ని త్యాగం చేస్తూ ఈ రీతిలో కార్యక్రమాలు నిర్వహించడం సమంజసం కాదు. విద్య ఒక సహజ ప్రక్రియ. సహజ మార్గంలోనే వికసిస్తుంది. చివరగా చెప్పాల్సినది ఏమిటంటే విద్య ఒక బలమైన భవిష్యత్తును నిర్మించే సాధనం. అది ఒత్తిడితో కాకుండా ఆత్మవిశ్వాసంతో వికసించాలి. పిల్లల బలహీనతలను గుర్తించి బలాలుగా మార్చడం నిజమైన విద్య. కానీ ఈ ప్రస్తుత విధానం ఆ దిశగా తీసుకెళ్లడం లేదు. అందుకే ఈ సమయంలో ప్రభుత్వం, విద్యా అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యా విధానాలపై మళ్లీ సమాలోచన చేయాలి. పిల్లలకు సంతోషం, ఉపాధ్యాయులకు గౌరవం, కుటుంబాలకు సమతుల్యం కలిగిన విధానాలు మాత్రమే దేశ భవిష్యత్తును బలపరుస్తాయి. •

# దళిత మహిళలకు రక్షణ కరవు!

డా.కె. ఆసయ్య, ఐఐఎస్

భారతదేశంలో మహిళలకు మంచి గౌరవమైన పరిస్థితులున్నాయి. కొందరు త్యాగఫలితంగా మహిళలకు హక్కులు వసతులు కలిగాయి. అందులో ఆస్తి హక్కు, విద్యావసతులు, పురుషునితో సమానంగా ఉద్యోగం, వృత్తి, భత్యములు కూడా లభించాయి. భారతీయ మహిళలు ఇంకా కొన్ని రంగాలలో వెనుకబడే ఉన్నారు. స్విట్జర్లాండ్ లాంటి ప్రత్యక్ష ప్రజాస్వామ్య దేశాలలో ఇంకా స్త్రీలకు ఓటు హక్కు లభించలేదు. కాని ఇండియాలో మహిళలు గత 75 సంవత్సరాల నుండి ఓటు హక్కు కలిగి ఉన్నారు. అందుకు కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పవచ్చు. మహిళలు మాత్రం కులం ఉచ్చులో చిక్కుకున్నారు. ఉన్నత కులాల మహిళలకు పని చేయవలసిన అవసరం లేదు. కాని పేద మహిళలు భర్తతోపాటు భార్య కూడా పనిచేయాలి. లేకపోతే కుటుంబం అంతా పస్తులుండాల్సి వస్తుంది. అందుకే భారత్‌లో కుటుంబాలకు ముఖ్యంగా మహిళలు, పిల్లలను దృష్టిలో ఉంచుకొని అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉచిత అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టాయి. అందులో నగదు పంపిణీ, ఆహార పథకం, ఉపాధి పథకం తదితరాలుగా పేర్కొనవచ్చు. ఉచిత పథకాలు మహిళలకు కల్పించడం ద్వారా మొబిలిటీ పెరిగింది. తెలంగాణలో మొదట ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ఇప్పుడు ఢిల్లీలో మహిళలకు ఉచిత బస్సు రవాణా, వెల్‌నెస్ సెంటర్లు పెట్టారు. అదే రీతిలో మహిళలకు ఉచిత బస్సు పథకం ఆంధ్రప్రదేశ్‌లో కూడా పెట్టారు. తమిళనాడులో ఉచిత వాషింగ్ మిషన్‌ల పంపిణీ లాంటివి ఎన్నో పథకాలు అమలువుతున్నాయి. ఇందులో దళిత మహిళలకు ఉపయోగపడేవి చాలా తక్కువ. దళిత మహిళ, పురుషునితోపాటు పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకోవాలి. మరల వచ్చి ఇంటిల్లిపాదికి ఆహార అవసరాలు తీర్చాలి. దళిత మహిళలకు అయినా సరైన పోషకాహారం అందడం లేదు. వీరు త్వరగా మరణానికి గురవుతున్నారు. దళిత మహిళ ఇంటిల్లిపాది తిన్నాకే ఆఖరుకు తింటుంది. అంటే మిగిలితే తింటుంది. లేకపోతే చాలాసార్లు ఆకలితోనే నిద్రపోతుంది. దళిత మహిళ స్థితి మిగతా ఇతర కులాల మహిళల కంటే భిన్నంగా ఉంటుంది. భారత్‌లో చదువుకున్న మహిళల సంఖ్య 48శాతం నుంచి 62 శాతం కంటే తక్కువ. అందులో దళితులలో మహిళల చదువు 27 శాతం దాటలేదు. చదువుకొన్న మహిళ 5వ తరగతి లేదా 10వ తరగతి తర్వాత చదువు ముగుస్తుంది. దానితో మిగతా వారి వలే ఉద్యోగ మహిళలు దళితులలో నాలుగు శాతం కూడా ఉండరు. గ్రామాలలో దళిత మహిళలు చదివి ఉద్యోగం



చేసే వారి సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చును. మిగతా దళిత మహిళల కంటే ఎక్కువగా పీడింపబడుతుంది. ఇటు ఇంటిలోనూ, అటు పనిచేయు ప్రదేశాలలోను పీడనకు గురవుతూ జీవనం సాగించుతుంది. దళిత మహిళలు పనిచేసే చోట తగిన సదుపాయాలుండవు. పురుషునితోపాటు సమానంగా వేతనం ఇవ్వరు. కాని పనిగంటలు సమానంగా ఉంటాయి. కూలికి వెళ్లిన దళిత మహిళలు ఒక్కోసారి వేధింపులకు, లైంగిక వేధింపులకు గురవుతుంటారు. వీరు బయటకు చెప్పుకోలేరు. ఇంట్లో చెప్పుకోలేరు. వారిలో వారు కుమిలిపోతుంటారు. దళిత మహిళలకు ముఖ్యంగా గిరిజనులకు వైద్యం చాలా తక్కువగా అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్ ఉంటే మందులు ఉండవు. పేద మహిళలకే పిల్లలు ఎక్కువ. కారణం 11 సంవత్సరాలకే తల్లి అవుతారు. తమ పట్ల తమకే అవగాహన ఉండదు. పిల్లలను మంచిగా పెంచగలరా? దానితో పేదరికం, పిల్లలకు సరైన సౌకర్యాలు లభించడం లేదు. ప్రభుత్వాలు ఇచ్చే అంగన్‌వాడిలను ఉపయోగించుకోరు. అంగన్‌వాడీల మీద వారికి సరైన అవగాహన ఉండదు. ప్రభుత్వ ఆస్పత్రులు బాగుంటే కార్పొరేట్ ఆస్పత్రికి జనం వెళ్లరు. దళిత మహిళలకు ఆధునిక సదుపాయాలు ముఖ్యంగా గ్యాస్‌పొయ్యి లాంటివి కొంత మందికే అందుబాటులోకి వచ్చాయి. కొన్ని రాష్ట్రాలు తెల్లరేషన్ కార్డులున్న వారికి ఉచితంగా సిలెండర్లు యేడాదికి కేటాయిస్తున్నారు. దళితుల్లో సుదూర ప్రాంతాలలో ఉండే వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదు. వైద్యం అరుదు, బడిలో చదువు ఉండదు. అంగన్‌వాడీలు చాలా మంది దళిత మహిళలకు అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీ వెసులుబాటు కల్పించింది. ఇది అన్ని రాష్ట్రాలకు పాకింది. ఏలూరు జిల్లా డ్వాక్రా మహిళా సంఘాలు ముందున్నాయి. పేద దళిత మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా తన భాగస్వామి సహకారం లేకుండా ఏమీ చేయలేదు. అంతేకాకుండా ముఖ్యంగా దళిత మహిళలు గృహహింసతోపాటు అత్యాచారాలకు గురవుతున్నది. ఒక్కోసారి హత్యలకు కూడా గురవుతున్నారు. ఒంటరి దళిత మహిళలను, బాలికలను అపహరించి విదేశాలకు అమ్ముకోవడం జరుగుతుంది. అంతేగాక సరోగసీ పేరుతో దళిత మహిళల గర్భం అమ్ముకొని డబ్బులు పొందుతున్నారు. వీరికి రక్షణ కరవైంది. ప్రభుత్వాలు ఎన్ని మహిళా పథకాలు తెస్తున్నా వాటిని అమలు చేయడంలో ఎక్కువగా జాప్యం జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, యుపి, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో దళిత మహిళల స్థితి దయనీయంగా ఉంది. దళితులు అభివృద్ధి చెందితే ఉన్నత కులాలకు సేవలు ఎవరు చేస్తారు అనే ప్రశ్నలు సంధిస్తూ ఇంకా దళితులను మరీ ముఖ్యంగా దళిత మహిళలను అణచివేస్తారు తప్ప వారికి చేయూతనిచ్చి పైకి తీసుకురారు. ఇది నేటి దళిత మహిళల స్థితి. వారిని ఉద్ధరించేందుకు ప్రాయోజిత వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి దళితులను కాపాడాలి. •

# సంక్షోభంలో 'సహకారం'

అప్పిచ్చువాడు వైద్యుడు, నెప్పుడు నెడతెగక పారు నేరును, ద్విజుడున్ చొప్పడిన యూర నుండుము, చొప్పడకున్నటి యూరు చొరకుము సుమతీ. అంటూ సుమతీ శతకకారుడు కొత్త ప్రదేశాల్లో స్థిరపడలేననుకునేవారికి కొన్ని సూచనలు ఇచ్చారు. అందులో మొట్టమొదటిది ముఖ్యమైంది అప్పు. అప్పుకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చాడో అర్థమవుతుంది. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చిందికాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచి వడబోసిన సుమతీ శతకమిది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉండేవి. రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామాల్లో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. లాభాపేక్ష ఉండేది కాదు. రైతులు అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధాలు ఉండేవి. ఎంతో మానవతా విలువలు ఉండేవి. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన ఉండేది. దిగజారిపోయిన మానవతా విలువలతో పాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికిబస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధినపడ్డాయి. మరో మాటలో చెప్పాలంటే వెట్టిచాకిరి ఆవిర్భావించింది దీని నుంచే. ఈ దోపిడీని అడ్డగించిన వారు, వ్యతిరేకించిన వారిలో కొందరు యువకులుఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచారు. పోరాట బాట పట్టారు. ఒక దశలో బ్రిటిష్ ప్రభుత్వానికి ఈసమస్య తలనొప్పిగా మారింది. అప్పులభారం భరించలేక వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో వడ్డీ వ్యాపారులను కట్టడిచేయలేక అటు రైతులనుఆదుకోలేక, ఆనాటి ఆంగ్ల పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు సుదీర్ఘ అధ్యయనం అనంతరం గ్రామీణ పరిస్థితిని అర్థం చేసుకొని బ్రిటిష్ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి17న గుంటూరు లో జిల్లా స్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వర రావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటివారు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభిసీతారామయ్య భూముల ను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేభూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొదటిసారిగా కృష్ణ జిల్లా గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయనే చెప్పొచ్చు. రైతులందరికీ కాకపోయినా కొందరికి ఈ వ్యవస్థ ఎంతో ఊరట కలిగించదని చెప్పొచ్చు. అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు ఎవరివంతు వారు ఈ వ్యవస్థకు తూట్లు పొడిచే ప్రయత్నాలు చేశారు. అలాంటి ఆటుపోట్లు ఎన్నో తట్టుకొని రైతుల విశ్వాసాన్ని చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగి స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా మారింది. మొత్తం మీద సహకార వ్యవస్థలో గ్రామీణ రంగంలో ఈ బాధలు తప్పిపోయాయని రైతులు ఎంతగానో ఆనందించారు. రైతులకు కొత్త ఆశలు రేకెత్తించి అంచలంచెలుగా ఎదిగి లక్షలాది మంది రైతులకు కోట్లాది రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి ఈ వ్యవస్థ చేరుకున్నది. మరెన్నో రైతు సంఘాలు ఆవిర్భవించి దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కరీంనగర్ జిల్లా ములకనూరులో ఏర్పడిన సొసైటీ కార్యక్రమాలు చూసేందుకు బ్రిటన్ లాంటి దేశాల నుంచి వచ్చి అధ్యయనం చేసి వెళ్లారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ దురదృష్టవశాత్తు ఈ వ్యవస్థలోకి రాజకీయాలు ప్రవేశించడంతో క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. ముఖ్యంగా గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిస్థితి దిగజారిపోతున్నది. సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. కొందరి ఉద్యోగుల చేతివాటంతో అవినీతి పెరిగిపోవడం అన్నదాతలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు తీసుకొని భోంచేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ కేవలం రాజకీయ జోక్యంతో పతనం అంచుకు చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహకార చట్టంలో ఎన్నిసార్లు మార్పులు, చేర్పులు చేశారో లెక్కలేదు. చివరకు పాలకమండళ్లు లేకుండా తాము నామినేట్ చేసిన వ్యక్తులతో వ్యవస్థను నడిపించేందుకు కూడా పాలకులు వెనుకాడలేదు. రాజకీయ అవసరాలకోసం వారూ, వీరు అని తేడా లేకుండా పది రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చనే సవరణ తీసుకొచ్చారు. మళ్లీ దాన్ని కొంతకాలానికి సవరించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసంఅందరు, అందరి కోసం ఒకరు నిలిచి'అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు వాస్తవాలు గ్రహించాలి. కుప్పకూలుతున్న సహకార వ్యవస్థను కాపాడుకోవాల్సిన తరుణమిది. వాణిజ్య బ్యాంకులు అప్పులు అందిస్తున్నా వాటికితోడు ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ సహకార వ్యవస్థ కీలకమనే విషయం పాలకులు విస్మరించరాదు.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమయిన నిబంధన.



మహాత్మా గాంధీ

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసిన కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

# ప్రజావాక్కు



### పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలి

ఆధునిక వ్యవసాయంలోరసాయన పురుగుమందుల అధిక వాడకం అనివార్యంగా మారింది. అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు లేకుండా వీటినిఉపయోగించడం ప్రజారోగ్యం, పరిసరాలు, వ్యవసాయవ్యవస్థపై తీవ్రప్రభావం చూపుతోంది. ఈరసాయన అవశేషాలు ఆహారంలో ఉండిపోయి, ప్రజల్లో కర్కటరోగం(కాన్సర్), వంధ్యత్వం, నాడీ వ్యవస్థ లోపాలు వంటి తీవ్రఅనారోగ్యాలకు కారణమవుతున్నాయి. మందులుకొట్టే రైతులు సరైన రక్షణపద్ధతులు పాటించకపోతే, వారికి శ్వాసకోశ, చర్మవ్యాధులు వస్తున్నట్లు పరిశోధనలు నిరూపిస్తున్నాయి. అంతేకాక, ఈ రసాయనాలు మేలు చేసే తేనెటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనంచేసి, పరాగసంపర్కానికి ఆటంకం కలిగిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయ చతురత

ప్రపంచ వ్యాపార దిగ్గజాలను హైద్రాబాదుకు ఆహ్వానించి వారిని మర్యాద పూర్వకంగా అర్థించి 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో అనేకరకాల వస్తువులను తయారు చేయడానికి ఒప్పించడం సామాన్యమైన విషయం కాదు. ఈఒప్పందాలు చేసిన వారు మడం తిప్పక తాము చేసిన వాగ్దానాల ప్రకారంవారి సంస్థలను నిర్మిస్తే హైద్రాబాదు ప్రపంచపటంలో మరింతప్రస్ఫుటంగా వెలుగుతుంది. దీనికి హైద్రాబాద్ పేరు అనకుండా భారత్ ఫ్యూచర్ సిటీగా నామకరణం చేయడం ప్రధాని నరేంద్ర మోడీ గారిని ప్రసన్నం చేసుకోడానికిఎంతగానో తోడ్పడుతుంది. ఈ కార్యక్రమాలను చేపట్టానని రేవంత్ రెడ్డి గారు పదే పదే చెప్పడం రాజకీయ చతురతను చెప్పక చెబుతోంది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రజల సమస్యలు పట్టించుకోండి

కూటమి ప్రభుత్వంఅభివృద్ధి, సంక్షేమం రెండుకల్లులా పని చేస్తున్నాయి. ప్రజలు చాలాసంతోషంగా ఉన్నారు. ప్రజలు చాలాచోట్ల ఎదురుచూస్తున్న సమస్యలు కొన్ని తీరుతున్నాయి. కానీ రాత్రి 10 గంటల వరకు రోడ్లమీద చిల్లర రౌడీల అల్లర్లు మితిమీరిపోతున్నారు. తప్ప తాగి డ్రైవింగ్ చేయడం వల్ల అనేకమంది ప్రజలు తమ ప్రాణ మానాలను కోల్పోతున్నారు. స్త్రీలకు భద్రత కల్పించండి.

- కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

### బియ్యం ఎగుమతులపై సుంకం!

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత బియ్యంపైభారీసుంకాలు విధించేఅవకాశాన్ని ప్రస్తావించడంతో, అంతర్జాతీయ వాణిజ్య వర్గాలలో కొత్త చర్చ మొదలైంది. అమెరికన్ రైతులు భారతదేశం తక్కువ ధరలకు బియ్యం డంపింగ్ చేస్తోందని ట్రంప్ వద్ద ఫిర్యాదు చేశారని వచ్చిన సమాచారం ఈ వివాదానికి మరింత ఊతమిచ్చింది. ఈ పరిణామం భారతీయ బియ్యం ఎగుమతులపై మాత్రమే కాదు, రెండు దేశాల ఆర్థిక సంబంధాలపై కూడా స్పష్టమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం. నాణ్యత, ధరలో పోటీ సామర్థ్యం కారణంగా అనేక దేశాలు భారత బియ్యాన్ని ప్రాధాన్యంగా కొనుగోలు చేస్తాయి. భారత బియ్యానికి అమెరికా మార్కెట్లో డిమాండ్ ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ఆశకు అంతెక్కడ?

వేల సంపాదన ఉన్న వారు లక్షలు కావాలనుకుంటారు. లక్షలు వచ్చాక కోట్లు. అయితే ఇంతధనం న్యాయంగా ధర్మంగా సంపాదించలేరు. కనుక అవినీతికి పాల్పడతారు. లాంచాలు తీసుకుంటారు. అలాగే నాయకులకి ఒక రాష్ట్రంలో అధికారం సరిపోదు ఒక రాష్ట్రం తరువాత మరొకటి ఆ తరువాత ఇంకొకటి ఈ విధంగా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలను తమ ఆధీనంలో ఉండాలి. ఎలాగోలా ఎన్నికల్లో గెలవాలి. అన్ని రాష్ట్రాలను తామే పాలించాలి అనుకుంటారు. అనుకున్నది సాధించడానికి అక్రమాలకి మోసాలకి పాల్పడతారు. కొత్త ఓట్లను సృష్టిస్తారు. ఉన్న ఓట్లను మాయం చేస్తారు. మనుషుల్లో నిజాయితీ కరవైంది. తాము గెలిస్తే సక్రమమని ప్రత్యర్థులు గెలిస్తే అక్రమమని అధికార దుర్వినియోగమని అంటారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అక్రమ నిర్మాణాలు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటినుండి రాష్ట్రంలోని మండల కేంద్రాలలోభూకబ్జాలు ఎక్కువ అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీ వికలాంగులకు సంబంధించిన భూములను అక్రమంగా కబ్జాలు చేసి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఇది ఏమిటి అని అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో గ్రామ పెద్దల సమక్షంలో భూ సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'సర్' గడువు పొడిగింపు

## యుపి, బెంగాల్ సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల సవరణలు షెడ్యూల్ కంటె వెనుకంజ

### - ఆ రాష్ట్రాల్లో గడువు పెంచిన ఇసి




**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించనున్నది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణలు షెడ్యూల్ కంటే వెనుకంజలో ఉండటంతో ఆ రాష్ట్రాల్లో గడువును పొడిగించింది. ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రాధాన్యంగా భావిస్తుంది. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ఫేక్ ఓట్లను తొలగించడం, మరణించి వారి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను జాబితాను తొలగించి అర్హత కలిగిన (18 సంవత్సరాలకుపైబడిన) వారి పేర్లను చేర్చడం సర్ ముఖ్య ఉద్దేశం. బీహార్ ఎన్నికలకు ముందు సర్ కార్యక్రమాన్ని అమలు చేసిన ఈసీ ఆ తర్వాత దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో కార్యక్రమం కొనసాగుతున్నది. బూత్ స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పేర్లను ధ్రువీకరిస్తున్నారు. చాలా మంది బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. దాంతో పరిమిత సమయంలో జాబితాను వెరిఫై చేయడం సవాల్‌గా మారుతున్నది. యూపీ ఎన్నికల ప్రధాన అధికారి నవదీప్ రిన్వా బుధవారం మాట్లాడుతూ సర్‌ని పూర్తి చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని రెండువారాల సమయం కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 99.24 శాతం జనాభా గణన ఫారాలు డిజిటలైజ్ చేయబడ్డాయని నవంబర్ 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును ఎన్నికల సంఘం సవరించింది. ఫైనల్ లిస్ట్‌ను ఫిబ్రవరి 14కి మార్చింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు నిర్వహించే ఇంటింటి సర్వే డిసెంబర్ 11తో ముగుస్తుంది. ముసాయిదా ఓటర్ల జాబితాను 16న ప్రచురిస్తారు. ఆ తర్వాత జనవరి 15 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. తుది జాబితాను 14న ప్రచురిస్తారు. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రత్యేక రివిజన్‌కు గడువును పొడిగించింది. ఎనిమిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలితప్రాంతాల్లో ఎన్నికల ఓటర్ల జాబితా సవరణలో చివరిరోజున కేంద్ర ఎన్నికల సంఘం తన నిర్ణయం ప్రకటించింది.

# లోక్‌సభలో ఇ-సిగరెట్లపై దుమారం



**బిజెపి- టిఎంసి సభ్యుల మధ్య మాటలయుద్ధం**

**లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటా: స్పీకర్ ఓం బిర్లా**

**ఒకే దేశం... ఒకే ఎన్నిక కమిటీ గడువు పొడిగింపు**

**రాజ్యసభలో వందేమాతరంపై చర్చలో రగడ**

**ఎన్నికల సంస్కరణలపై చర్చ సోమవారానికి వాయిదా**

**అమిత్ షా ప్రసంగంపై రాహుల్‌గాంధీ మండిపాటు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** గత కొన్ని రోజులుగా తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సభలో ఇ-సిగరెట్లు తాగుతున్నారని బిజెపి సభ్యుడు అనురాగ్ ఠాగూర్ ఆరోపించారు. ప్రశ్నోత్తరాల సమయంలో అనురాగ్ ఈ అంశాన్ని లేవనెత్తుతూ, దేశవ్యాప్తంగా ఇ-సిగరెట్లను నిషేధించారు. సభలో అనుమతించారా? అంటూ స్పీకర్‌ను అడిగారు. దీనికి అధ్యక్ష స్థానంలో ఉన్న ఓం బిర్లా సమాధానమిస్తూ, అలాంటి దేమీ లేదన్నారు. టిఎంసి సభ్యులు సభలో ఇ-సిగరెట్ తాగుతున్నారని ఠాకూర్ ఆరో పించారు. "వారు సభలో కూర్చుని ఇ-సిగరెట్ తాగుతున్నారు. మీరు దానిని తనిఖీ చేయాలి" అని బిజెపి సభ్యుడు స్పీకర్‌ను కోరారు. ఠాకూర్ వ్యాఖ్యలపై టిఎంసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు బిజెపి, అటు టిఎంసి సభ్యులు పరస్పర ఆరోపణలతో సభలో గందరగోళం నెలకొంది. స్పీకర్ జోక్యం చేసుకుని, సభ్యులందరూ సభా నియమాలు, సంప్రదించాలి. ఇ-సిగరెట్ అంశం తన దృష్టికి వస్తే చర్య తీసుకుంటానని పేర్కొ న్నారు. ఠాకూర్ తన ఆరోపణలను కొనసాగించడంతో టిఎంసి సభ్యులు ఎదురుదాడి చేశారు. మరో మారు బిజెపి- టిఎంసి సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్పించారు. స్పీకర్ మరోమారు కల్పించుకుని ఇ- సిగరెట్ తాగుతున్నారనే అంశంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని అనురాగ్ ఠాకూర్‌కు సూచించారు. అనంతరం సభను కొనసాగించారు.

**ఒకే దేశం.. ఒకే ఎన్నిక కమిటీ గడువు పొడిగింపు:** ఒకే దేశం.. ఒకే ఎన్నిక బిల్లుల కమిటీ గడువు పొడిగించాలని పిపి చౌదరి నేతృత్వంలోని పార్లమెంట్ సంయుక్త కమిటీ (జెపిసి) ప్రతిపాదనలకు లోక్‌సభ గురువారం మూజు వాణితో ఆమోదం తెలిపింది. ఇప్పటికే న్యాయ సలహా నివేదికను పార్లమెంట్‌కు అందజేసినప్పటికీ, పూర్తి స్థాయి నివేదిక అందజేయడానికి మరికొంత సమయం కావాలన్న జెపిసి ప్రతిపాదనల మేరకు 2026 బడ్జెట్ సమావేశాల వరకు పొడిగిస్తూ లోక్‌సభ ఆమోదం తెలిపింది.

**వందేమాతరంపై రాజ్యసభలో రభస:** రాజ్యసభలో వందేమాతరం జాతీయ గీతంపై ప్రత్యేక చర్చలో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుల మధ్య రభస చోటుచేసుకుంది. వందేమాతరం గీతాన్ని కొందరు ఒత్తిడి మేరకు ఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తొలగించారని రాజ్యసభ సభా నాయకుడు,

కేంద్ర మంత్రి జెపి నడ్డా తన ప్రసంగంలో ప్రస్తావించగా, కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## అమిత్ షా భాషపై రాహుల్ అభ్యంతరం

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదన్నారు. గురువారం పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ "ఓటు చోరీ అంశంపై మీడియా ముందు తాను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని ఆయన(అమిత్ షా)కు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు" అని పేర్కొన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి నేత గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. బుధవారం లోక్‌సభలో చర్చ జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పారు. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షి ంచి మందులు ఇచ్చారని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ కొట్టి పారిపోయే సూత్రాన్ని అవలంబిస్తారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఇదేనా రాహుల్ ప్రజాస్వామ్యమని ఆరోపించారు.

# భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ధ్వజం

### భారత్‌ను వదులుకున్న అధ్యక్షుడుగా చరిత్రలో ట్రంప్ నిలుస్తారని హెచ్చరిక

**వాషింగ్టన్, డిసెంబరు 11:** భారత్ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరి, టారిఫ్‌ల విధానంపై అమెరికా కాంగ్రెస్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ట్రంప్ దూకుడు కారణంగా అమెరికాకు అత్యంత కీలకమైన భాగస్వామ్య దేశాల్లో ఒకటైన భారత్‌తో సంబంధాలు దీర్ఘకాలంలో దెబ్బతినే ప్రమాదం ఉందని డెమొక్రాట్లు హెచ్చరించారు. అమెరికాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగిన కాంగ్రెస్ కమిటీ విచారణలో డెమొక్రటిక్ సభ్యురాలు సిడ్నీ కామ్లాగర్‌డోవ్ ట్రంప్ పరిపాలనపై తీవ్ర విమర్శలు చేశారు. గత బైడెన్ ప్రభుత్వం ఎంతో పటిష్ఠంగా ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను ట్రంప్ చేతిలో పెట్టిందని, దశాబ్దాలుగా ఇరు పార్టీలు నిర్మించిన బంధాన్ని ఆయన నాశనం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ట్రంప్ తన వైఖరి మార్చుకోకపోతే, భారత్‌ను కోల్పోయిన అమెరికా అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచిపోతారు. కీలక భాగస్వాములను మన ప్రత్యర్థుల వైపు నెట్టడం ద్వారా నోబెల్ శాంతి బహుమతి రాదని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం విధించిన 25 శాతం లిబరేషన్ డే టారిఫ్‌లు, ఆ తర్వాత భారత్ దిగుమతి చేసుకునే రష్యా చమురుపై మరో 25 శాతం సుంకం విధించడంతో మొత్తం టారిఫ్‌ల భారం 50 శాతానికి చేరిందని సిడ్నీ గుర్తుచేశారు. ప్రస్తుతం చైనాపై ఉన్న టారిఫ్‌ల కన్నా భారత్‌పై ఉన్న టారిఫ్‌లే ఎక్కువ. ఇది మనకు మనమే నష్టం చేసుకునే విధానమని ఆమె విమర్శించారు. వీటితో పాటు 70 శాతం మంది భారతీయులు వినియోగించుకునే హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల ఫీజు విధించడం కూడా అమెరికాకు భారతీయులు అందిస్తున్న సేవలను అవమానించడమేనని అన్నారు. ఈ విచారణలో ఓఆర్ఎఫ్ అమెరికాకు చెందిన ధ్రువ జైశంకర్ మాట్లాడుతూ వాషింగ్టన్‌లో రాజకీయ సంకల్పం ఉంటే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి పరిష్కారం అందుబాటులోనే ఉందని తెలిపారు. చైనాను ఎదుర్కోవడం, సరఫరా గొలుసులను స్థిరీకరించడం వంటి కీలక వ్యూహాత్మక అంశాలను ఈ టారిఫ్‌ల వివాదం పక్కదారి పట్టిస్తోందని నిపుణులు హెచ్చరించారు. అమెరికాకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు అందించే ఈ భాగస్వా మ్యాన్ని వదులుకోవడం చారిత్రక తప్పిదం అవుతుంది.

# రెండు కార్లు ఢీకొని ప్రమాదం

### ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి



**ఆజంగఢ్, డిసెంబరు 11:** యూపీలోని బారాబంకి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై రెండు కార్లు ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో తల్లి, నలుగురు పిల్లలో ఉన్నారు. ఇదే ఘటనలో మరో ఐదుగురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. ఆజంగఢ్‌లో విధులు నిర్వరిస్తున్న వారణాసికి చెందిన కానిస్టేబుల్ జావెద్ అష్రఫ్ భార్య, ముగ్గురు కూతుళ్లు, కొడుకు మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు గాయపడగా వారిని బారాబంకి ఎస్పీ అర్పిత విజయ వర్గియా పేర్కొన్నారు. కారును జావెద్ బావమరిది నడుపుతున్నాడని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై కొద్దిసేపు ఆపగాఇదే సమయంలో ఆజంగఢ్ నుంచి వస్తున్న బ్రెజ్జా కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. యూపీడీఏ బృందాలు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంలో వ్యాగనార్ కారులోని సీఎన్‌జీ సిలిండర్ పేలడంతోనే మంటలు చెలరేగి ఉంటాయని అనుమానిస్తున్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వ్యాగనర్ కారు రోడ్డుపై ఆపి సర్వీస్ రోడ్డుపై స్నాక్స్ తీసుకుంటున్నారు. ఈ సమయంలో నలుగురు కారులోనే ఉన్నారు. వేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఆ తర్వాత వెంటనే మంటలు చెలరేగాయని తెలిపారు. బ్రెజ్జా కారులో ఉన్న వారిని ఢిల్లీలోని సౌత్‌పురికి చెందిన దీపాంశుతో పాటు నలుగురు ఉండగా.. వారిని బయటకు తీశారు. పోలీసులు వచ్చే సరికి వ్యాగనర్ కారు మంటల్లో కాలిపోయింది. జిల్లా మేజిస్ట్రేట్ శశాంక్ త్రిపాఠి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత విజయవర్గీయ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని విచారణకు ఆదేశించారు.

# కాలుష్యం కోరల్లో రాజధాని సతమతం!

### వెరీ పూర్ కేటగిరీలోనే ఇప్పటికీ కొనసాగింపు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వరుసగా మూడో రోజు గురువారం కూడా గాలి నాణ్యత పూర్ కేటగిరీలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గణాంకాల ప్రకారం, ఈ ఉదయం 7 గంటలకు నగరంలో సగటు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 285గా నమోదైంది. ఇది వెరీ పూర్ కేటగిరీ (301)కి చాలా దగ్గరగా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. నగరంలోని పదికి పైగా పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ ఇప్పటికే 300 మార్కును దాటి వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 300, అశోక్ విహార్‌లో 328, చాందినీ చౌక్‌లో 305, ఐటీఓ వద్ద 309గా కాలుష్య తీవ్రత రికార్డయింది. ఢిల్లీని ఆనుకుని ఉన్న నోయిడాలో సగటు ఏక్యూఐ 294గా ఉండగా, గ్రేటర్ నోయిడాలోని కొన్ని ప్రాంతాల్లో 331 వరకు నమోదైంది. బుధవారం నగర సగటు ఏక్యూఐ 259గా, మంగళవారం 282గా నమోదైంది. అంతకుముందు తొమ్మిది రోజుల పాటు వెరీ పూర్ జోన్‌లో ఉన్న గాలి నాణ్యత, గాలుల వేగం పెరగడంతో స్వల్పంగా మెరుగుపడింది. అయితే, ఆ ఊరట ఎక్కువ కాలం నిలవలేదు. వాయు కాలుష్యంతో పాటు నగరంలో చలి తీవ్రత కూడా పెరిగింది.

బుధవారం కనీస ఉష్ణోగ్రత 10 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం ఉదయం పొగమంచు ఉంటుందని, కనీస ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. రానున్న రెండు రోజుల తర్వాత ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

# భారత్‌కు పోటీగా పాక్ త్రైపాక్షిక కూటమి విస్తరణ కుట్రలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దక్షిణాసియా రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న భారత్‌కు పోటీగా పాకిస్థాన్ సరికొత్త ఎత్తుగడకు తెరలేపింది. భారత్‌ను పూర్తిగా పక్కనపెట్టి, ఈ ప్రాంతంలో ఒక కొత్త కూటమిని ఏర్పాటు చేసేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా, బంగ్లాదేశ్‌లతో ఇప్పటికే ఉన్న తమ త్రైపాక్షిక కూటమిని మరింత విస్తరించి, ఇతర దేశాలను కూడా చేర్చుకోవాలని చూస్తున్నట్లు పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్‌ధర్ వెల్లడించారు. ఏళ్లుగా నిర్వీర్యంగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి (సార్క్) స్థానంలో కొత్త ప్రాంతీయ కూటమి అవసరమని ఆయన నొక్కిచెప్పారు. విభజన రాజకీయాలకు స్వస్తి పలికి, పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో భారత్ వైఖరి కారణంగానే సార్క్ బలహీనపడిందని పరోక్షంగా విమర్శించారు. ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ కలిసి ఒక త్రైపాక్షిక వేదికను ఏర్పాటు చేశాయి. జూన్‌లో చైనాలోని కున్‌మింగ్‌లో తొలి సమావేశం కూడా జరిగింది. ఇప్పుడు దీనిని మరింత విస్తరించాలని పాక్ భావిస్తోంది. పాకిస్థాన్ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత్ వంటి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను, బలమైన సైనిక శక్తిని కాదని ఏ పొరుగు దేశం కూడా పాకిస్థాన్ కూటమిలో చేరే సాహసం చేయదని వారు స్పష్టం చేస్తున్నారు. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కంటే భారత్ ఆర్థిక వ్యవస్థ 12 రెట్లు పెద్దదని, విపత్కర సమయాల్లో పొరుగు దేశాలను ఆదుకోవడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని గుర్తుచేస్తున్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దౌత్యం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో భారత్ నాయకత్వ పటిమను నిరూపించుకుంది.

# ట్రంప్ గోల్డ్‌కార్డ్ జారీ షురూ!




**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతిష్ఠాత్మక గోల్డ్ కార్డ్ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ పథకం కింద 1 మిలియన్ డాలర్లు చెల్లించే వ్యక్తులకు, లేదా ఒక్కో విదేశీ ఉద్యోగికి 2 మిలియన్ డాలర్లు చెల్లించే కార్పొరేట్ సంస్థలకు అమెరికాలో చట్టబద్ధమైన నివాసం కల్పించి, పౌరసత్వానికి మార్గం సుగమం చేయనున్నారు. ఈ మేరకు దరఖాస్తుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. వైట్‌హౌస్‌లో వ్యాపార ప్రముఖుల సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. 1990 నుంచి అమల్లో ఉన్న ఈబీ5 వీసా స్థానంలో ఈ కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా వచ్చే నిధులన్నీ నేరుగా ప్రభుత్వ ఖజానాకు వెళ్తాయని, దేశ ప్రగతికి ఉపయోగిస్తామని ట్రంప్ తెలిపారు. "ఇది గ్రీన్ కార్డ్ లాంటిదే కానీ, దానికంటే చాలా ఉత్తమమైనది, శక్తిమంతమైనది" అని ఆయన తెలిపారు. ఒకవైపు కఠినమైన వలస విధానాలు అమలు చేస్తూ, భారీస్థాయిలో బహిష్కరణలు చేపడుతున్న ట్రంప్, మరోవైపు సంపన్న వలసదారుల కోసం ఈ పథకాన్ని తీసుకురావడం గమనార్హం. అమెరికాలోని ప్రముఖ యూనివర్సిటీల్లో చదివిన ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులను ఇక్కడే అట్టిపెట్టుకోవడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని ట్రంప్ అన్నారు. ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకునే వారి నేపథ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు 15,000 డాలర్ల ఫీజు వసూలు చేస్తామని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లట్నిక్ తెలిపారు. భారత్, చైనా, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి వచ్చే అత్యుత్తమ గ్రాడ్యుయేట్లు ఈ గోల్డ్ కార్డ్ పొందవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, యూకే, స్పెయిన్, కెనడా వంటి అనేక దేశాల్లో ఇటువంటి గోల్డెన్ వీసా పథకాలు ఇప్పటికే అమల్లో ఉండటం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### వెనిజులా చమురు నౌకను సీజ్ చేసిన అమెరికా సైన్యం



**కారకాస్, డిసెంబరు 11:** వెనెజులా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పదవి నుంచి దిగిపోవాలని వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మధురోను ఇప్పటికే హెచ్చరించిన ట్రంప్ ఇటీవల కరేబియన్ సముద్రంలో యుద్ధ నౌకలను మోహరించారు. డ్రగ్ స్మగ్లర్లకు వంత పాడుతున్నారని మధురోపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల పలు డ్రగ్ స్మగ్లింగ్ బోట్లను అమెరికా సైన్యం సముద్రంలోనే పేల్చివేసింది. ఈ క్రమంలో తాజాగా వెనెజులా ఆయిల్ ట్యాంకర్ షిప్ ను అమెరికా సైన్యం సీజ్ చేసింది. వెనెజులా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ షిప్ ను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి షిప్ పై దిగిన సైనికులుఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ అని చెప్పారు.

### అఫ్ఘాన్‌పై పాక్ వైఖరిని దుయ్యబట్టిన భారత్!



**న్యూయార్కు, డిసెంబరు 11:** ఆఫ్ఘనిస్థాన్ విషయంలో పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిపై భారత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పాక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు జరపడాన్ని, అమాయక మహిళలు, చిన్నారులు, క్రికెటర్లను పొట్టనబెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండించింది.సమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ పాకిస్థాన్ చర్యలను ట్రేడ్ అండ్ ట్రాన్సిట్ టెర్రరిజంగా అభివర్ణించారు. భూపరివేష్టిత దేశమైన ఆఫ్ఘనిస్థాన్‌కు వాణిజ్య, రవాణా మార్గాలను దురుద్దేశంతో మూసివేయడం ద్వారా పాకిస్థాన్ ఆ దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇది అత్యంత గర్హనీయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న దేశంపై ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన అన్నారు.

### టివికె విజయ్ సన్నిహితుడు డిఎంకెలో చేరిక



**చెన్నై, డిసెంబరు 11:** తమిళ సూపర్‌స్టార్ విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఏర్పాటైన కొద్ది కాలానికే అంతర్గత సమస్యలు బయటపడుతున్నాయి. తాజాగా విజయ్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సెల్వకుమార్ పార్టీని వీడి, అధికార డీఎంకేలో చేరడం తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో సెల్వకుమార్ డీఎంకే కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీవీకేలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు, గౌరవం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. టీవీకేలో సెల్వకుమార్‌కు అధికారికంగా ఎలాంటి పదవి లేనప్పటికీ, ఆయన విజయ్‌కు వ్యక్తిగతంగా చాలా సన్నిహితుడు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీని వీడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

### మీ కిచెన్ టూల్స్‌తోనే జవాబు: సిఎం మమత



**కోల్‌కతా, డిసెంబర్ 11:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్‌కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ గురువారం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో మీ పేరు లేకపోతే మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయి కదా వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారి వెనుక ఉంటారు. మహిళలా లేక బిజెపినా? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో బిజెపి డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుందని ఆమె విమర్శించారు.

# గోవాక్లబ్ నిర్వాహకులు థాయిలాండ్‌లో అరెస్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** గోవాక్లబ్‌లోప్రమాదానికి కారణమైన క్లబ్ యాజమాన్యం లూథ్రాసోదరులను థాయిలాండ్‌పోలీసులు అరెస్టుచేసారు. థాయ్ లాండ్ కు పారిపోయినట్లు గుర్తించిన భారత్ పోలీసులు అక్కడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా పుకెట్ లో దాక్కున్న లూథ్రా బ్రదర్స్ ను థాయ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి చేతికి సంకెళ్లు వేసిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. త్వరలోనే వారిని భారత్ కు పంపించనున్నట్లు థాయ్ లాండ్ పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదం తర్వాత థాయ్ లాండ్ పారిపోయిన లూథ్రా బ్రదర్స్ ఢిల్లీ హైకోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. వారి తరఫున లాయర్ దాఖలు చేసిన ఈ పిటిషన్ లో తాము ఎక్కడికీ పారిపోలేదని చెప్పారు. బిజినెస్ మీటింగ్ కోసం థాయ్ లాండ్ వచ్చామని అందులో పేర్కొన్నారు. క్లబ్ నిర్వహణలో ఎలాంటి నిబంధల ఉల్లంఘన జరగలేదని చెప్పారు.

ఆ క్లబ్ నడుపుతున్న బిల్డింగ్ కు తాము యజమానులం కాదని వివరించారు. ప్రమాదం జరిగిన సమయంలో తాము క్లబ్ లో లేమని చెప్పారు. తాము ఢిల్లీలో విమానం దిగగానే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని, తమకు నాలుగు వారాల ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. గోవాలోని నైట్ క్లబ్ లో అగ్నిప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే క్లబ్ యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా థాయ్ లాండ్ పారిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ నడుపుతూ 25 మంది మృతికి కారణమయ్యారని పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

# జన్యులోపంతో 200 మంది చిన్నారులకు కేన్సర్ ముప్పు

### జన్యులోపం ఉన్న వీర్యదాత నుంచి సేకరణవల్లే ఈ దారుణం

**కొపెన్‌హ్యాగెన్; డిసెంబరు 11:** ఐరోపా వ్యాప్తంగా ఓ వీర్యదాత కారణంగా సుమారు 200 మంది చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. క్యాన్సర్‌కు కారణమయ్యే ఓ ప్రమాదకరమైన జన్యు లోపం ఉన్న వ్యక్తి నుంచి సేకరించిన వీర్యాన్ని ఉపయోగించ డంతో ఈ తీవ్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీర్యంతో గర్భం దాల్చిన వారిలో కొందరు చిన్నారులు ఇప్పటికే క్యాన్సర్ బారిన పడి మరణించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. డెన్మార్క్‌కు చెందిన ఓ వ్యక్తి వీర్యంలో జన్యువులో లోపం ఉంది. ఈ లోపం వల్ల పుట్టే పిల్లలకు లీఫ్రామినీ సిండ్రోమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి వస్తుంది. దీనివల్ల 60 ఏళ్లు వచ్చేసరికి క్యాన్సర్ బారిన పడే ప్రమాదం 90 శాతం వరకు ఉంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్లు, ఎముకల క్యాన్సర్ వంటివి వీరిలో ఎక్కువగా కనిపిస్తాయి. 2005లో ఓ విద్యార్థి వీర్యదానం చేయగా, అతడి నమూనాలను 17 ఏళ్ల పాటు వివిధ సంతాన సాఫల్య కేంద్రాలు ఉపయోగించాయి. ఆ సమయంలో నిర్వహించిన సాధారణ స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ జన్యు లోపాన్ని గుర్తించడం సాధ్యం కాలేదు. డెన్మార్క్‌కు చెందిన యూరోపియన్ స్పెర్మ్ బ్యాంక్ ఈ వీర్యాన్ని 14 దేశాల్లోని 67 క్లినిక్‌లకు సరఫరా చేసింది. ఈ ఏడాది వైద్య నిపుణులు ఈ అంశాన్ని గుర్తించి హెచ్చరించడంతో విషయం బయటపడింది. ప్రపంచవ్యాప్తంగా కనీసం 197 మంది చిన్నారులు ఈ దాత వీర్యంతో పుట్టి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో వీర్యదాతల స్క్రీనింగ్, దేశాల మధ్య సంతాన సాఫల్య చికిత్సలపై ఉన్న నిబంధనలలోని లోపాలు బయటపడ్డాయి. యూకేలో ఒక దాత వీర్యాన్ని గరిష్ఠంగా 10 కుటుంబాలకు మాత్రమే ఉపయోగించాలనే నిబంధన ఉండగా, ఇతర దేశాల్లో అలాంటి కఠిన నియమాలు లేకపోవడమే ఈ దుస్థితికి కారణంగా తెలుస్తోంది. జన్యు లోపంతో ఉన్న కుటుంబాలను వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

# అమరావతిలో కాగ్ కార్యాలయ నిర్మాణానికి అనుమతి

## - రూ.60 కోట్లతో తపాలా శాఖ ప్రాంతీయ కార్యాలయం: కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతిలో కేటాయించిన 2.05 ఎకరాల స్థలంలో కాగ్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభించాయి. ఈ విషయాన్ని డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కేఎస్ సుబ్రహ్మణియన్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. దీనిపట్ల మంత్రి పెమ్మసాని సంతోషం వ్యక్తం చేశారు. అమరావతిలో రూ.80 కోట్లతో అత్యాధునిక రీతిలో తపాలాశాఖ ప్రాంతీయ కార్యాలయం నిర్మించనున్నట్లు పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఆయన లోక్‌సభలో కొత్త పోస్టాఫీసుల నిర్మాణంపై అనంతపురం సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఈ విషయం చెప్పారు. 2021 నుంచి 2024-25 మధ్యకాలంలో రాష్ట్రంలో ఐదు కొత్త పోస్టాఫీసులు నిర్మించినట్లు తెలిపారు. ఇకకేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్‌తో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఇక్కడ సమావేశమయ్యారు. గుంటూరు జిల్లా నడింపాలెంలో ప్రతిపాదించిన 100 పడకల ఆస్పత్రి, సెంట్రల్ యోగా, నేచురోపతి ఇనిస్టిట్యూట్‌ను త్వరగా పూర్తి చేసే విషయంపై చర్చించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ విధానం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్‌కు 587 పాఠశాలలు మంజూరు చేయగా, ప్రస్తుతం 499 మాత్రమే పనిచేస్తున్నాయని, కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి జయంత్‌చౌదరి తెలిపారు. రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఆక్వా పార్క్ నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయాలన్న షరతుతో రాష్ట్ర ప్రభుత్వం 2025 ఆగస్టు 5న ఎల్ 1 బిడ్డర్‌కు అప్పగించిందని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్ తెలిపారు. రాజ్యసభలో టిడిపి సభ్యుడు బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు. 2025 మార్చి 30 కల్లా పూర్తి చేయాలన్న షరతుతో కేంద్ర ప్రభుత్వం 2022-23 లో రూ.52.85 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే భూసేకరణలో సమస్యలున్నట్లు తొలుత రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని వెల్లడించారు.

చివరకు 2024 ఆగస్టులో భూమి కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తన వాటాను సకాలంలో చెల్లించకపోవడం కూడా జాప్యానికి ఒక కారణమని వివరించారు. వీటన్నింటినీ అధిగమించి ప్రాజెక్టు నిర్మాణ భాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించి 2026 ఆగస్టు 5కు పూర్తిచేయాలని షరతు పెట్టినట్లు వెల్లడించారు.



## సిఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామం - ప్రధాని నరేంద్రమోడీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల బీజేపీ ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్నాయని, ఇది చాలా మంచి అభివృద్ధి అని మోదీ కితాబిచ్చారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు బీజేపీ కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని మోదీ దిశానిర్దేశం చేశారు. ఈ అల్పాహార విందులో ఎంపీ పురందేశ్వరి, సీఎం. రమేష్, భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్య ఏంటని, రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించు కోవడంలో విఫలమవుతున్నారని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పరిణామాలపై తెలుగు ఎంపీలు యాక్టివ్‌గా ఉండాలని, పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని మోదీ సూచించారు.

# గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అరెస్ట్

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 11 ప్రభాతవార్త.** కురబలకోట మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, తెలిపారు. మదనపల్లి డిఎస్పి ఆఫీసులో గురువారం సాయంత్రం అరెస్ట్ చూపించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, ముదివేడు ఎస్ఐ మధురామ చంద్రుడు మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, అంగళ్లు కేంద్రంగా గంజాయి విక్రయిస్తుండగా వెల్లి సర్కారు తోపు వద్ద ఏడుగురిని పట్టుకుని వారి వద్ద 6కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డవారిపై ఎన్ డిపిఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామన్నారు. అరెస్ట్ అయిన వారి వద్ద ఏడు మొబైల్ ఫోన్లు, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాగా ఈ కేసు లో ఇంకా ఇద్దరు తప్పించు కున్నారని తెలిపారు. అరెస్టయిన వారిలో కరమల ఆవేశ్ అలియాస్ పండు (22), కూరగాయల సురేష్ బాబు అలియాస్ సూరి(30), చల్లా తేజ్ కుమార్ (20), కోటకొండ చిట్టి సాయి(22), సాకే చంద్రశేఖర్ అలియాస్ ఆటో చంద్ర(55), భూమి శెట్టి భార్గవ్ కుమార్ (30), కూని వెంకటరమణ(60) లు ఉన్నారు..

# ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం

## విదేశీ పారిశ్రాక వేత్తలతో సిఎం చంద్రబాబు




**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ఏర్పాటు అవుతున్న క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షి ంచారు. విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం పనిచేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో గురువారం వివిధ దేశాల నుంచి బృందంగా వచ్చిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల బృందంతో సీఎం సమావేశం అయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పనతో పాటు మెటీరియల్ సైన్స్ పై పరిశోధనలకు గానూ గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం ముఖ్యమంత్రికి తెలిపింది. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా ఏర్పాటు అవుతున్నట్టు వివరించింది. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం సభ్యులకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి.. వైద్యారోగ్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు జరగాల్సి ఉందని అన్నారు. క్వాంటం పరిశోధనలతో బయోసెన్సార్ల లాంటి అప్లికేషన్లను కూడా ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తేవాల్సి ఉందని అన్నారు. అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని సీఎం వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాయని వారికి వివరించారు. ఇప్పుడు క్వాంటం గురించి అంతా ఆలోచిస్తున్న సమయంలో ఆ రంగంలో పనిచేయడానికి ఔత్సాహిక కంపెనీలు ఏపీని సంప్రదిస్తున్నాయని అన్నారు.

## ఫైబర్‌నెట్ కేసులో గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్‌ను తిరస్కరించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా దాఖలైన ఆ నెట్ మాజీ చైర్మన్ గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపింది ఏసీబీ న్యాయస్థానం. ఇప్పటికే ఫైబర్ నెట్ కేసును సీఐడీ క్లోజ్ చేసిందని పేర్కొంటూ.. ప్రొటెస్ట్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది.

# రాష్ట్రంలో రూ.16 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి సాధిస్తాం

## - ప్రణాళిక, ఆర్థికశాఖల ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖలను మూడు విభాగాలుగా చేసి జీఎస్‌డీపీతో మ్యాపింగ్ చేశాం ఏపీ తప్ప ఏ రాష్ట్రమూ ప్రతి త్రైమాసికానికి ఇలా వృద్ధి గణాంకాలు విడుదల చేయడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఏడాది ఒకటి రెండు సార్లు విడుదల చేసినా ప్రజలకు అందుబాటులో ఉంచడం లేదు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు సాధించేందుకు ఈ నివేదికలు ఎంతో ఉపయోగపడతాయి' అని రాష్ట్ర ప్రణాళిక,ఆర్థికశాఖల ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.16.88 లక్షల కోట్ల స్థూల ఉత్పత్తిని సాధించాలనేది లక్ష్యమని తెలిపారు. తొలి 6 నెలల్లో 41%సాధించామని, మిగిలిన లక్ష్య సాధనకు రంగాల వారీగా నిర్దిష్ట వ్యూహాలు అవలంభిస్తామని చెప్పారు. రాష్ట్ర వృద్ధి రేటు ఎంతో బాగున్నా ద్రవోల్బణం వల్ల ఆ వృద్ధి మొత్తం ప్రతిఫలించడం లేదు. జాతీయ స్థాయితో పోలిస్తే 2.6% అధికంగా ఉంది. జిల్లా స్థాయిలో పరిశ్రమల శాఖలో కొత్త పారావీ ుటర్లను ఏర్పాటు చేస్తున్నాం. వ్యవసాయంలో కూడా వినియోగం ఆధారంగా ఉత్పత్తి ఉండేలా చూస్తున్నాం. ఆర్‌టీజీఎస్‌తోనూ అనుసంధానం చేస్తున్నాం. పరిశ్రమల రంగంలో దేశం కన్నా మంచి పురోగతి సాధించాం. మధ్య చిన్న తరహా పరిశ్రమలకు కూడా ప్రోత్సాహకాలు అందించాం. అంతర్జాతీయ డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి ఉండేలా చూస్తున్నాం. గనుల విభాగాన్ని కూడా బలోపేతం చేశాం. ఆర్‌టీజీఎస్‌లో ప్రత్యేకంగా 'డిజీ వెరిఫై' అనే ఏర్పాటు చేశాం. ఏ ధృవప త్రాలైనా ఇక ఈ విభాగంలో సులభంగా, వేగంగా తనిఖీ చేయవచ్చు. అవి అసలైనవో కావో తెలుసు కోవచ్చ. ఇందుకోసం ఆర్‌టీజీఎస్ ప్రత్యేక సదుపాయం కల్పిస్తోంది.' అని ఐటీ ఆర్‌టీజీ శాఖల కార్యదర్శి కాటమనేని భాస్కర్ చెప్పారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల కోసమే లబ్ధిదారులు సమర్పించే ధృవపత్రాలను విద్యార్థుల సర్టిఫికెట్లను తనిఖీ చేయాలన్నా, ఈ సదుపాయాన్ని ఉపయోగించు కుంటే ఎంతో వేగటంగా పరిశీలన పూర్తవ ుతుందన్నారు. ఏపీపీఎస్సీ వంటి సంస్థలకు ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో ధృవీకరణ పత్రాల తనిఖీకి చాలా సమయం పడుతోందని, ఇక ఆ అవసరం ఉం డదని డిజి వెరిఫై ద్వారా సులభంగా ఈ ప్రక్రి య పూర్తి చేయాలన్నారు. సదు పాయా న్నివిస్తృతంగా వినియోగించుకోవాలన్నారు.

## రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి సిఆర్డీఏ కీలక నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి ఏపీ సీఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రాయపూడి సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇకపై రోజూ రైతుల నుండి అర్జీలు స్వీకరించనున్నారు. పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ఈ మేరకు సీఆర్డీఏ కమీషనర్ కన్నబాబు వివరాలు వెల్లడించారు.

## మెడికల్ కాలేజీల పిపిపి విధానంపై వైఎస్సార్సీ పోరాటం - మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరి స్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ చేపట్టిన ఉద్యమం తుది దశకు చేరుకుంది. ఈ ఆందోళనలో భాగంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించేందుకు ఆ పార్టీ అధినేత జగన్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీన ఆయన గవర్నర్‌తో భేటీ కానున్నారు. ముందుగా డిసెంబర్ 17న కలవాలని నిర్ణయించినప్పటికీ, షెడ్యూల్‌లో స్వల్ప మార్పుల కారణంగా ఈ భేటీ 18వ తేదీకి వాయిదా పడింది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, ఇది ప్రైవేటీకరణేనంటూ వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించి "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని చేపట్టింది. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో కలిసి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను జగన్ కలుస్తారు.

# టిటిడి డైరీలు,క్యాలండర్‌లకు అనూహ్యస్పందన

## - ఆన్‌లైన్‌లోనూ బుకింగ్ సదుపాయం



**తిరుమల, డిసెం బర్11 ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తులనుండి అనూహ్యస్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 2026వ సంవత్సరం 12పేజీల క్యాలండర్లు 13లక్షలు, ఆరుపేజీల క్యాలండర్లు 75వేలు, పెద్దడైరీలు 3.50లక్షలు, చిన్నడైరీలు 3లక్షలు, టేబుల్‌టాప్ క్యాలండర్లు 1.50లక్షలు, శ్రీవారి పెద్దక్యాలండర్లు 2.50లక్షలు, పద్మావతిఅమ్మవారి పెద్ద క్యాలండర్లు 10వేలు, శ్రీవారుపద్మావతిఅమ్మవారు క్యాలండర్లు 3లక్షలు, టిటిడి స్థానిక ఆలయాల క్యాలండర్లు 10వేలు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచింది. తిరుమల, తిరుపతిలోని టిటిడి పుస్తకవిక్రయకేంద్రాలతోబాటు దేశంలోని పలు టిటిడి ముఖ్యప్రాంతాల్లో విక్రయాలు జరుగుతున్నాయన్నారు. భక్తులు ఆన్‌లైన్‌లో కూడా బుక్‌చేసుకునేందుకు వీలుగా "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి, టిటిడిదేవస్థానమ్స్. ఎపి. జిఓవి. ఇన్‌లో బుక్‌చేసుకున్న భక్తులకు తపాల శాఖద్వారా పంపబడుతుందన్నారు. టిటిడి ఇఒ పేరున డిడి తీసి కవరింగ్ లెటర్‌తో పంపినా భక్తులకు టిటిడి క్యాలండర్లు, డైరీలు తపాలశాఖద్వారా పంపబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0877-2264209 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## ఉద్యోగులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు

### - ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యలపై అఫీషియల్ కమిటీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉద్యోగులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యలపై మరో ముందడుగు వేసింది. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన ఓ హామీని ప్రభుత్వం ఇవాళ నిలబెట్టుకుంది. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా వారు ఉద్యోగుల ఆరోగ్య పథకంతో పాటు హెల్త్ కార్డుల విషయంలో ఎదురవుతున్న సమస్యల్ని సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇవాళ ఉద్యోగుల హెల్త్ కార్డులపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో ఇచ్చిన హామీ మేరకు అఫీషియల్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో సీఎస్ తో పాటు సాధారణ పరిపాలన శాఖకు చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ప్రధాన కార్యదర్శి లేదా కార్యదర్శుల్లో ఒకరు, హెచ్ ఆర్ వ్యవహారాలు చూస్తున్న ఆర్థిక శాఖ కార్యదర్శి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, ఏపీ ఎన్జీవోల అధ్యక్షుడు విద్యాసాగర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సీఈవో సభ్యులుగా ఉంటారు. అక్టోబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబుతో ఉద్యోగ సంఘాల భేటీ సందర్భంగా హెల్త్ కార్డుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ ఇవాళ ఏడుగురు సభ్యులతో దీన్ని ప్రకటించారు. సీఎస్ విజయానంద్ ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీ ఎనిమిది వారాల్లోగా హెల్త్ కార్డుల సమస్యల్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సీఈవో వీటిపై తదుపరి చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.



## సిఎం చంద్రబాబు తిరుపతి పర్యటనపై పోలీసుల పరిశీలన

**తిరుపతి,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించనున్నారనే సమాచారంతో తిరుపతి జిల్లా పోలీసులు హైరానా పడుతున్నారు. సంస్కృత విద్యాపీఠం ప్రాంగణంలో జరిగే కార్యక్రమాన్నిం పురస్కరించుకుని ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను గురువారం రాత్రి తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపుఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె. వెంకటనారాయణ ,డిఎస్పీలు, సిఐలతో కలసి పరిశీలించారు. అధికారికంగా సిఎం పర్యటన ఖరారుకానప్పటికీ ముందస్తుగా ఉన్న సమాచారంతో పోలీస్ అధికారులు సంస్కృత విద్యాపీఠం ప్రతినిధులతో కలసి సమావేశమయ్యారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్న భద్రత మార్గదర్శకాలు, సిబ్బంది నియామకం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయిలో వివరంగా పరిశీలించారు. విఐపి ప్రవేశాలు, వేదిక పరిసరాలు, పార్కింగ్ ప్రాంతం పాయింట్లు పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చేయాలని ఎస్పీ ఆదేశించారు.

## మంత్రాలయంలోనూ యాత్రికులకు తిరుమల తరహా విధానాలు

### - ఐసిసిసిని సందర్శించిన పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్11ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలుజిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి మఠంలోనూ యాత్రికులకు తిరుమలలో అవలంభిస్తున్న సాంకేతిక విధానాలు ,వసతి, అన్నదానం సదుపాయాలను అమలు చేయనున్నట్లు రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లుచేసేందుకు చూస్తామన్నారు. తిరుమలలో సుబుదేంద్ర తీర్థస్వామి వైకుంఠమ్ 1లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సందర్శించారు. భక్తులకు మంచి చేసేవిధంగా సాంకేతికతను ఉపయోగించుకొంటుండటం.

# తిరుపతి సమాచారం

## భక్తుల భద్రతపై డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

### - వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన పూర్తిస్థాయిలో పోలీసుల సేవలు



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి ఆన్‌లైన్‌లో జారీచేసిన టోకెన్లతో తిరుమలకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్‌కెమెరాలతో నిఘా ఉంచుతున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. వైకుంఠ ఏకాదశిన ప్రముఖులతోబాటు భక్తులు కూడా తిరుమలకు రానున్నందున భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నియంత్రణ వంటి అంశాలపై గురువారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె. వెంకటనారాయణ, ఎస్‌బి సిఐ మద్దయ్యాచారి, తిరుమల డిఎస్పీ కె. విజయశేఖర్, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్, విఎస్ఒ సురేంద్రతో కలసి అలిపిరి టోల్‌గేట్, అలిపిరి పాదాలు, శ్రీనివాసమంగాపురం, శ్రీవారిమెట్టు తదితర ప్రాంతాలు ,క్యూలైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్, భక్తులు చేరుకునే ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ప్రత్యేకంగా అదనపు సిబ్బందిని నియమించి బందోబస్తు నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. టిటిడి, పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ బృందాలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ,అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లుచేయాలని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

## వైకుంఠ ఏకాదశికి 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి చేపట్టే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 23వతేదీ మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమం చేపట్టడం సంప్రదాయం. ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడుగుతారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. 23న ఆలయంలో జరగాల్సి న అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి, ఉగాది ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ.

## తిరుమల మాడవీధులకు ఆధ్యాత్మిక నామాలు

### - భక్తాగ్రేసరుల పేర్లు పెట్టేందుకు టిటిడి నిర్ణయం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల స్వామి కొలువైన ఆలయం చుట్టూ ఉన్న మాఢవీధుల ప్రాశస్త్యంతో ఆధ్యాత్మిక నామాలు పెట్టేలా టిటిడి బోర్డు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నాలుగు మాఢ వీధులకు నలుగురు భక్తాగ్రేసరుల పేర్లు సూచించన ున్నారు. ఈనెల 16వతేదీ జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించి ఆమోదించనున్నారు. ఇప్పటికే తిరుమలలో అతిధిగృహాలు, విశ్రాంతి భవనాలకు పూర్తిగా భక్తిభావం కలిగేలా పేర్లు వెలిశాయి. ఈ పేర్లు అన్నీ కూడా భక్తుల్లో మరింత భక్తిభావాన్ని చాటేలా చూస్తున్నారు. నాలుగుమాఢవీధుల్లో ఒక వీధికి వెంగమాంబపేరు, మరోవీధికి అన్నమయ్యవీధిగా, మరోవీధికి అనంతాళ్వారు, చివరగా రామానుజుల పేర్లతో ఇలా నామకరణం చేయాలని భావిస్తున్నారు. మరీ 16వతేదీ ఈ విష యంపై స్పష్టత రానుంది. ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్ళున్న వీధులను పవిత్రంగా భావించి తమిళంలో "మాడాం"అని పిలిచారు. ఒకప్పుడు తిరుమల ఆలయం చుట్టూ స్వామివారు వాహనంలో ఊరేగడానికి సరియైన వీధులు లేవు. శ్రీరామానుజులు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పాటు చేయించి స్వామివారు వీధుల్లో ఊరేగేందుకు చూశారనేది పురాణాల కథనం. ఆలయం చుట్టూ నాలుగుమాఢవీధులు నాలుగు వేదాలకు ప్రతీకలు. మాఢవీధుల్లో భక్తులు, టిటిడి అధికారులు ,సిబ్బంది ఒక్కరేమిటీ అందరూ పూర్తిగా పాదరక్షలు లేకుండా కనిపిస్తారు. ఆలయానికి తూర్పుముఖంగా ఉన్నదే తూర్పుమాఢవీధి. ఇదే సన్నిధివీధి. దక్షిణమాఢవీధిలోనే తిరుమలనంబి గుడిఉంది. దీనిపక్కనే వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుండి గుడికి చేరే వంతెన క్రిందే ఒకప్పుడు గుర్రాలపాక ఉండేదట. ఇక ఆలయానికి వెనుకవైపు ఉన్నదే పడమరమాఢవీధి. ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ఉత్తరమాఢవీధిలో ఉత్తరాధిమఠం, తిరుమలనంబి తోళపు కైంకర్య నిలయం, అమోబిలమఠం శ్రీవైఖానస అర్చక నిలయం ఉన్నాయి. తాళ్ళపాక వారి ఇల్లుఉండేది.

## స్వచ్ఛతిరుమలలో అందరి భాగస్వామ్యం

### - మరిన్ని ప్రాంతాల్లో రెక్లైమ్ రీసైక్లింగ్ యంత్రాలు



**తిరుమల,డిసెంబర్11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత స్వచ్ఛతకు ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. స్వచ్ఛతిరుమలలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లైమ్ రీసైకిల్ యంత్రాల వినియోగంపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని యంత్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులు శీతలపానీయాలు తాగిన టెట్రాప్యాక్‌లు, టిన్‌లను భక్తులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ యంత్రాలలో వేస్తే తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడేందుకు దోహదపడుతుందని అన్నారు. గురువారం సాయంత్రం తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో టిటిడి డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒలు సోమన్నారాయణ, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ ఇఇ శ్రీనివాస్, రెక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరిన్ని రీసైకిల్ యంత్రాలు ఏర్పాటుచేయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నాలుగునెలల క్రిందట యాత్రికుల వసతి సముదాయం(వేంకటాద్రినిలయం)పిఎసి 5లో ఏర్పాటుచేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ యంత్రాలకు విశేష స్పందన.

## అభద్రతకు కారణమైన వ్యక్తి నగర బహిష్కరణ

### - రౌడీషీట్ నమోదుచేసిన పోలీసులు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** బ్రతుకుతెరువు కోసం తెలంగాణనుండి కొన్నేళ్ళ క్రిందట తిరుమలకు వచ్చిన ఓ వ్యక్తి తనకుతాను బ్లేడ్‌తో చేయికోసుకుని తీవ్రస్థాయిలో రభస చేశాడు. భక్తులు సంచరించే ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ఆభద్రతతోవ్యవహరించడంతో తిరుమల పోలీసులు రౌడీషీట్ నమోదు చేశారు. అతనిని తిరుపతినుండి నగరబహిష్కరణ చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు వెల్లడించారు. తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతకు, ప్రశాంతతకు నిదర్శనం, అలాంటిది గురువారం సాయంత్రం గోగుల శ్రీనివాస్(20)డిఎంబి రోడ్డులో తనకు తానుగా చేయికోసుకుని నానా రచ్చచేశాడు. తిరుమలలో భక్తుల పవిత్రతకు భంగం కలిగించేలా వ్యవహరించాడు. దీనిపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. అతనిని చికిత్సకు అశ్వినీకి తరలించారు. రౌడీషీట్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

## - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగుతోందని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ గురువారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిరలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు డివిజన్లో 53, నందిగామ డివిజన్‌లో 46, విజయవాడ డివిజన్లో 37 రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 23,21,400 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 70,156 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని.. రైతులకు దాదాపు రూ. 146 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఎస్.ఇలక్కియ వెల్లడించారు.

## ఎస్‌పిడిసిఎల్‌లో 25మంది ఉద్యోగులపై వేటు

తిరుపతి, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 25మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ పరిధిలోని వివిధ సర్కిళ్ళలో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, అనధికారికంగా పనులను చేపట్టడం, విధి నిర్వహణలో అలసత్వం,ఏసిబి కేసులు తదితర అంశాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -1, డిఇఇ-ఐదుగురు, ఎఇఇలు 13మందిపై, జెఇ 1, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మ్యాన్ ఒక్కొక్కరు, ఎఎల్‌ఎం-2, ఎనర్జీ అసిస్టెంట్ ఒకరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. రెండు ఇంక్రిమెంట్లను కూడా నిలుపుదలచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కర్నూలు, కడప, నెల్లూరు సర్కిళ్ళలోని ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు.

# సమర్థ నాయకత్వంతోనే ఓట్లు

● టిడిపి కార్యకర్తలకు సిఎం చంద్రబాబు కాఫీ కబుర్లు మార్గనిర్దేశనం ● పాత రోజుల్లో శిక్షణను గుర్తు చేసుకున్న అధినేత ● ప్రతి పోలింగ్ బూత్ బలోపేతంపై దృష్టి పెట్టాలని పిలుపు



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు ఇచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. మన ప్రభుత్వం వాగ్దానాలతోనే సరిపెట్టుకోదు. వాటిని అమలు చేసి చూపిస్తుంద నడానికి ఈ 18నెలల కాలమే కొలమానం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. క్రమశిక్షణతో పనిచేసి పార్టీని మరింత పటిష్టం చేయా లన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం టీడీపీ కేంద్ర కార్యా లయంలో కాఫీ కబుర్లు పేరిట నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ముఖాముఖిగా సమా వేశమై వారికి దిశానిర్దేశం చేశారు. వారితో కలిసి కాఫీ ఆస్వాదించారు. పార్టీలో ఇటీవల నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద˝ర్భంగా చంద్రబాబు పాత రోజులను గుర్తు చేసు కున్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ హయాంలో తాము పడిన కష్టాలను నేతలతో పంచుకున్నారు. "నాడు చెట్ల కింద, ఎర్రటి ఎండలోనూ శిక్షణా కార్యక్రమాలు చేపట్టేవాళ్లం. ఎన్నో ఇబ్బందులున్నా పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడ్డాం. కానీ నేడు పరిస్థితులు మారాయి. ఇప్పుడు చల్లటి ఏసీ గదుల్లో శిక్షణ ఇస్తున్నాం. మారుతున్న కాలానికి, సాంకేతికతకు అనుగుణంగా నాయకులు కూడా తమ నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవాలి. పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రతి కార్యకర్త తెలుసుకోవడం అత్యవసరం" అని ఆయన సూచించారు. నాయకత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ, "ఎక్కడ సమర్థ వంతమైన నాయ కత్వం ఉంటుందో అక్కడ పార్టీకి ఎక్కువ ఓట్లు వస్తాయి. బలహీనమైన నియోజక వర్గానికి మంచి నేతను ఇస్తే, ఆ నియోజకవర్గాన్ని సైతం బలపరుస్తారు. అదే బలమైన నియోజకవర్గాన్ని బలహీన నేత చేతిలో పెడితే పార్టీని నిర్వీర్యం చేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి" అని చంద్ర బాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "అన్నదాత సుఖీభవ, దీపం2.0, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నాం. వీటి ద్వారా మహిళల ఓటు బ్యాంకు మెజారిటీ మనకే వచ్చేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదే" అని అన్నారు. గత ఐదేళ్ల పాలనపై విమర్శలు చేస్తూ, "2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసం జరిగి వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఇప్పుడు వాటన్నింటినీ సరిచేసి గాడిన పెడుతున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత పట్టుదలతో పనిచేశారో, ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు అంతకుమించిన స్థాయిలో పనిచేయాలి. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే ఇస్తున్నాం. కొందరు డబ్బుతోనే ఎన్నికలను గెలవగలమని భావిస్తారు, అది భ్రమ మాత్రమే. మనం చేసే మంచి పనులను ప్రజలకు నిత్యం వివరిస్తేనే నిజమైన విజయం సాధ్యమవుతుంది. పని చేయడం ఒక ఎత్తు అయితే, చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరో ఎత్తు" అని చంద్రబాబు ఉద్బోధించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో బలాబలాలు చూసుకుని, పార్టీని పటిష్టం చేయాలని నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీని నమ్ముకుని ఉన్నవారికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామన్నారు.పార్టీ ముఖ్యమని భావించిన వారెందరో పదవుల కోసం నన్ను అడగలేదు. ఏమీ ఆశించకుండానే నా వెంటనే నడిచారు. ,వారి త్యాగాలు మరచిపోలేనన్నారు.

## జిఎస్‌డిపి వృద్ధిపై ప్రభుత్వం లెక్కలన్నీ తప్పు

### - ఎక్స్‌లో మాజీ సిఎం వైఎస్ జగన్


విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిపై ప్రభుత్వం విడుదల చేసిన అంచనా లెక్కలు ప్రజలను మోసం చేసేందుకేనని వైసిపి నేత జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసే జీఎస్‌డీపీ అంచనా లెక్కలను వండివార్చవచ్చని, కానీ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) ఆడిట్ చేసే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలను మార్చలేరని జగన్ అన్నారు. కాగ్ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం లెక్కల ప్రకారం రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉందని, అప్పులు అపూర్వ స్థాయిలో పెరిగాయని, మూలధన వ్యయం దారుణంగా పడిపోయిందని జగన్ వివరించారు. ఆర్థిక వ్యవస్థలో వినియోగం, పెట్టుబడులు తక్కువగా ఉన్నాయని, రెవెన్యూ, ద్రవ్య లోటు ఆందోళనకర స్థాయిలో వున్నాయని పేర్కొన్నారు. విచ్చలవిడి అవినీతి కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ వాస్తవ పరిస్థితిని దాచిపెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు మూడు సూటి ప్రశ్నలు సంధించారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిజంగానే అభివృద్ధి చెందుతుంటే, ప్రభుత్వం ఎందుకింత ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది?, 2014-19 మధ్య మీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి బాగుంటే, జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 201924 మధ్య కాలంతో పోలిస్తే ఎందుకు తగ్గింది?, 201419 మధ్య మీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తే, తలసరి ఆదాయంలో రాష్ట్ర ర్యాంకు కనీసం ఒక్క స్థానం కూడా ఎందుకు మెరుగుపడలేదు? అని జగన్ ప్రశ్నించారు. ప్రజలందరినీ కొంతకాలం మోసం చేయొచ్చు గానీ, ఎల్లకాలం మోసం చేయలేరన్న అబ్రహం లింకన్ మాటలను చంద్రబాబుకు గుర్తు చేస్తున్నానని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



## విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ పెంపొందించేలా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

### - జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 11 ప్రభాతవార్త: విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ, సమాజం పట్ల గౌరవం పెంపొందించే విధంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచానాలు ఎంతో ఉపయోగ పడతాయని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక కస్తురి భా కళా క్షేత్రంలో విలువల విద్యా సదస్సుపై ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావుచే ప్రవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాలతోపాటు, తల్లిదండ్రులు, గురువుల పట్ల నైతిక విలువలు తెలియచేసి విద్యార్థులలో అవగాహన అవసరం అన్నారు. ప్రభుత్వ సలాహాదారునిగా ఆయన ఆలోచనలు, అనుభవాలు ఎంతో ఉపయోకరమని తెలిపారు. వారి ప్రవచనాలు జీవన మార్గ దర్శకమని, సమాజ మార్పునునకు ఉపయోగపడతాయని అన్నారు. జ్ఞానం మార్గాన్ని, విలువలు గమ్యానికి చేరుస్తాయని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. యస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనూ అందించడం కోసం వారిని ప్రభుత్వం సలహాదారునిగా నియమించినదని కొనియాడారు. అనంతరం చాగంటి కోటేశ్వర రావు విలువలు విద్యా సదస్సు పై సుమారుగా 45 నిముషాల పాటు పిల్లలను, ఉపాధ్యాయులను, పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రవచించించి అందరిని అలరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు పిల్లలకు అర్థమయ్యేలా వివరముగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలాకులు లింగేశ్వరరెడ్డి, విద్యాశాఖాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎపి షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ బ్రోచర్ ఆవిష్కరణ

గుంటూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ బ్రోచర్‌ను గురువారం సచివాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా ఆవిష్కరణ జరిగినట్టు పోటీల కన్వీనర్, సినీదర్శకుడు దిలీప్ రాజా తెలియచేశారు. ప్రవేశ రుసుం లేకుండా జరుగుతున్న పోటీల్లోని విజేతలకు జనవరి 4న ప్రథమ బహుమతికి రూ.50 వేలు, ద్వితీయ రూ.30 వేలు, తృతీయ రూ.20 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, పర్మినెంట్ షీల్డ్‌తో ఇస్తున్నట్లుగా చెప్పారు. తెనాలికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ, మహానటి సావిత్రి, కొంగర జగ్గయ్యల పేరిట విజేతలకు స్మారక అవార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, రచయిత, దర్శకుడు, కెమెరామెన్, మేకప్ మెన్ తదితర వ్యక్తిగత బహుమతులను తెనాలికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు ఏవీ సుబ్బారావు, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, సభారంజని, కాంచనమాల, మక్కపాటి కృష్ణమోహన్ స్మారక బహుమతులు అందిస్తున్నట్లు సహాయ దర్శకుడు గాజులపల్లి రాముడు వివరించారు.

# పెద్దిరాజుకు మహానటి సావిత్రి కళా పురస్కారం



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: దేశ రక్షణలో సేవలందించిన ఎక్స్ సర్వీస్‌మెన్, సమాజ హితకర కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన సమాజ సేవి, సాహిత్య సేవలో నిరంతర ప్రస్థానం సాగిస్తూ పాఠక హృదయాలను గెలుచుకున్న సాహితీవేత్త, ప్రస్తుతం మచిలీపట్నం ఆర్‌టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న టీ పెద్దిరాజుకు ప్రతిష్టాత్మకమైన మహానటి సావిత్రి కళా పురస్కారం ప్రదానం చేశారు. మహానటి సావిత్రి 90వ జయంతి పురస్కరించుకొని రేపల్లె మండలం వడ్డీవారిపాలెం గ్రామంలోని మహానటి సావిత్రి స్వయంగా స్థాపించిన సావిత్రి గణేష్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మహానటి సావిత్రి కళాపీఠం, పాఠశాల యాజమాన్యం సంయుక్తంగా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ఇర్కన్ రైల్వేస్ (ఢిల్లీ) అడిషనల్ జీఎం మెండు చక్రపాణి చేతుల మీదుగా టీ పెద్దిరాజు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. వేడుకలో కళాపీఠం నిర్వాహకులు బడే ప్రభాకర్, కొండవీటి ఈశ్వరరావు, డాక్టర్ రంగిశెట్టి రమేష్ బాబు, కోసూరు మాధవ్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరరావు, కోట సుబ్బారావు, అన్నం శివరామ కృష్ణ, కొట్టి కృష్ణ, వడ్డీవారిపాలెం గ్రామ సర్పంచ్ వడ్డి లక్ష్మీజీ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన భవానీ దీక్షల విరమణ

## జై దుర్గా నామస్మరణతో పులకించిన బెజవాడ దుర్గమ్మవారి ఆలయం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 11 ప్రభాతవార్త: తొలిరోజు భవానీ దీక్షలు విరమణలు గురువారం వైభవంగా ప్రారంభమైనాయి. దీక్షధారులు భక్తిశ్రద్ధలతో ఇరుముడులను శిరస్సున ధరించి దుర్గమ్మవారి ఆలయానికి జై దుర్గా... జైజై దుర్గా నామస్మరణతో చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ఇరుముడులు భక్తితో సమర్పించుకున్నారు. దీక్షల ప్రారంభం సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూల అలంకరణ, మూలాలయం బెంగళూరు నుంచి తెప్పించిన వివిధ రకాల సుగంధ పుష్పాలతో ఆకర్షణీయంగా, ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 6:30 గంటలకు ఆలయ ప్రాధాన అర్చకులు, ఉపప్రధాన, ముఖ్య అర్చకుల బృందం, వైదిక కమిటీ సభ్యులు అగ్నికాగడ (దివిటీ)తో ప్రధాన ఆలయం నుంచి బయలుదేరి పాత మెట్ల మార్గం గుండా హోమగుండాల వద్దకు చేరుకున్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా హోమగుండాలను ఇఓ చైర్మన్, పాలకమండలితో కలిసి ప్రారంభించారు. హోమగుండాల పూజల అనంతరం, ఆలయ చైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యులు ఇరుముడి పాయింట్ల వద్దకు వెళ్లి, మొదటి ఇరుముడిని సమర్పించి అధికారికంగా ప్రారంభించారు. గురుభవానీ శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భవానీలు పెద్ద ఎత్తున "జై భవానీ, జై భవానీ" అనే నినాదాలతో ఇరుముడులను సమర్పించారు. భవాని దీక్షల్లో తొలిరోజు గురువారం అమ్మవారి లడ్డు ప్రసాదాలు ప్రత్యేకంగా బాక్స్‌లో రూపొందించిన వాటిని కావలసినన్ని భక్తులు కొనుగోలు చేశారు.

### సౌకర్యాల పరిశీలన

చైర్మన్, ఈవో యాగశాల నుండి శివాలయం మెట్లమార్గంలో స్నాన ఘట్టాల వరకు భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, భవానీలతో మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. శ్రీ దుర్గమ్మవారి దర్శనం, ఆలయంలో పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, రుచి, ఉచిత అన్నప్రసాదం పంపిణీ, వైద్యసేవలు, వసతి ఏర్పాట్లు, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలు, తాగునీరు, వీల్‌చైర్లలో వృద్దులు, వికలాంగులకు అందిస్తున్న సేవలు, ఇరుముడి పాయింట్లు, కేశఖండన శాలలు, ఆలయ పరిసరాలు మరియు స్నాన ఘట్టాల వద్ద పరిశుభ్రతలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. భక్తుల సంతృప్తి వ్యక్తం చేశారు.

### బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: భవాని దీక్షల విరమణ కార్యక్రమ ప్రారంభమైన నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్త్ ఏర్పాట్లను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్‌లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్త్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. డ్రోన్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలను పర్యవేక్షించారు. అనంతరం హోమగుండాలను, విరుముడి స్టాల్స్, ప్రసాదం కౌంటర్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలిస్తూ అప్రమత్తం చేశారు. నగర పోలీస్ కమీషనర్‌తోపాటు డిసిపిలు కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ డిసిపిలు షిరీన్ బేగం, జి.రామకృష్ణ, ఎసిపిలు కె.లతాకుమారి ఎన్.వి.దుర్గారావు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, పాల్గొన్నారు.



## యా అల్లా... సేవ్ కలువాయి

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 11 ప్రభాతవార్త: అన్ని విధాల రుణానుబంధంతో నెల్లూరు జిల్లాతో కలిసి ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపి ముంచకండి, మమ్మల్ని నెల్లూరులోని వుంచి బ్రతకనివ్వండి అంటు కలువాయి సేవ్ నినాదంతో రిలే నిరాహార్‌దీక్షలు పాల్గొన్న ముస్లీం మైనార్టీ నాయకులతోపాటు పలు వర్గాల నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లీం మైనార్టీ సోదరులు "యా అల్లా" సేవ్ కలువాయి అంటు అల్లాను ప్రార్థించారు. కలువాయి బస్టాండ్ కూడలి నందు 3 వ రోజు గురువారం నిరసన కారులు పెద్దఎత్తున నినాదాలతో హోరెత్తించారు. తిరుపతి జిల్లా మాకు చాలాదూరం, జిల్లా స్థాయిలో ఏ కార్యాలయానికి వెళ్ళాలన్న కనీసం 150 కిలోమీటర్లు వెళ్ళాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 100 సంవత్సరాలు వయస్సుపైగలిగిన సయ్యద్ ముర్తుజా అనే వృద్ధుడు కూడా రిలేనిరాహార దీక్షలు పాల్గొని మద్దతు తెలిపారు.
సీతారామ పల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు కలువాయి సేవ్ ఉద్యమం కోసం కదలింది... కదిలింది... కలువాయి మండలం కలసి అడుగు వేస్తుంది ఈ జనసమోహం తిరుపతి వద్దంటు... నెల్లూరు ముద్దంటు..... కలిసి పోరాడదాం మన ఉనికిని కలువాయమ్మ దీవెనలు ఉంటే తప్పక విజయం మనదే... గొంతెత్తి అడగనిదే ఆ నిర్ణయాలు ఆగవు.... పలకండి, పలకండి సేవ్ కలువాయి, సేవ్ కలువాయి అనే పాటను సభా ప్రాంగణంలో విడుదల చేయగా ఈ సందర్భంగా ఉద్యమకారులు మహేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమాలలో తిరుమళ్ళపాడు, లలితానగర్, గోపవరం, దాసరి పల్లి నుండి నాయకులు ప్రజలు మద్దతు తెలిపారు.

# హస్తకళలకు మరింత ప్రోత్సాహం

● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ● ఎపి హస్త కళాకారులకు 5 జాతీయ స్థాయి అవార్డుల రాకపై మంత్రి హర్షం ● కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతోనే అవార్డుల రాక ● 13న అవార్డు గ్రహీతలకు శ్రీకాళహస్తిలో సన్మానం

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం అందివ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా రెండ్రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో ఏపీకి చెందిన అయిదుగురు హస్త కళాకారులు అవార్డులు అందుకోవడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఈ అవార్డులు ఏపీకి వరించాయన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ హస్త కళల వారోత్సవాలు (డిసెంబర్ 8-14) సందర్భంగా భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి అవార్డులు ప్రకటించిందన్నారు. ఏపీకి 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయన్నారు. 2023కు సంబంధించి, మహిళల విభాగంలో శ్రీ కృష్ణ చరిత తోలు బొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు లభించిందన్నారు. కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మికి జాతీయ హస్తకళ అవార్డు వరించిందన్నారు. 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోష్‌కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజన్నప్పకు, క్రాఫ్ట్ లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్‌కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు వరించాయన్నారు. అవార్డు గ్రహీతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితంగానే అవార్డులు వరించాయన్నారు. కళాకారుల సంక్షేమంతో పాటు హస్తకళా రంగాన్ని కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. కళాకారులకు శిక్షణతో పాటు ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసాతో కూడిన గౌరవ ప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. హస్త కళల రంగానికి విశేష ప్రోత్సాహమందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న కళాకారులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. జాతీయ అవార్డులు అందిన స్ఫూర్తితో హస్త కళలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా కృషి చేస్తామన్నారు.



### 13న అవార్డు గ్రహీతలకు సన్మానం

అవార్డు గ్రహీతలకు ఈ నెల 13న శ్రీకాళహస్తిలో సన్మానించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇదే కార్యక్రమంలో వంద మంది హస్త కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

## సేవ్ రాపూరు... నేడు కొవ్వొత్తుల ర్యాలీ

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 11 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వద్దు.. నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో సేవ్ రాపూరు అంటూ శుక్రవారం సాయంత్రం రాపూరులో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీకి రాపూరు జెఏసి పిలుపునిచ్చింది. రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలన్న ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం అన్ని వర్గాల వారితో సమావేశం నిర్వహించి రాపూరును నెల్లూరు జిల్లాలోనే ఉంచాలంటూ రిలే నిరాహార దీక్షలు చేయాలన్న అంశాన్ని చర్చించనున్నట్లు తెలిపారు.

# ఐజిపిఎల్ ఇన్విటేషనల్..
# టైటిల్ సాధించిన కరణ్‌దీప్




**న్యూఢిల్లీ:** ఐజీపీఎల్ ఇన్విటేషనల్ యుఎఈ లో కరణ్‌దీప్ కొచ్చర్ చివరకు తన తొలి టైటిల్‌ను సాధించాడు. దుబాయ్‌లో తొలి సీజన్‌కు సంబంధించి గురువారం జరిగిన పదవ ఐజిపిఎల్ ఈవెంట్‌లో కొచ్చర్ తన ప్రత్యర్థులు యువ వీర్ గణపతి, పుఖ్‌రాజ్ సింగ్‌లనుఓడించాడు. ఇటీవల ఆసియా డెవలప్ మెంట్ టూర్ విజేత అయిన కొచ్చర్ వరుసగా మూడోసారి 3అండర్ 69తో మొత్తం 9అండర్ కొట్టాడు. అయితే అద్భుతమైన విజయాన్ని సాధిస్తున్న గణపతి వెనుక తొమ్మిది పాయింట్ల వద్ద పార్4 14వ హోల్‌పై ఖరీదైన ట్రిపుల్ బోగీతో ఉన్నాడు. అయితే అతను సమాన పార్ 72 స్కోర్ చేసి కొచ్చర్ కంటే ఒక షాట్ వెనుక ఉన్నాడు. అలాగే జంషెడ్‌పూర్ విజేత పుఖ్‌రాజ్ రెండవ స్థానంలో నిలిచాడు. అతను 2 అండర్ 70తో షాట్ చేశాడు. మరియు గణపతి లాగానే, 8అండర్ వద్ద మరియు విజేత కంటే ఒక అడుగు వెనుకబడి ఉన్నాడు. ఇక ఐజీపీఎల్ ముంబైలో చరిత్ర సృష్టించిన ప్రణవి ఉర్స్, నాల్గవ స్థానంలో నిలిచింది. ఆమె 54 హోల్స్‌కు 1 అండర్ 71 స్కోర్ చేసి మొత్తం 7అండర్ స్కోర్ చేసింది. ప్రణవి ఐజీపీఎల్‌లో మొదటి మహిళా విజేతగా మరియు పురుషులతో ఆడుతూ ప్రో ఈవెంట్‌ను గెలిచిన మొదటి మహిళగా నిలిచింది. గగన్‌జీత్ భుల్లార్ విజయాల పరంపర 71 రౌండ్ మరియు మొత్తం 6అండర్ తర్వాత ఐదవ స్థానంలో నిలిచింది. అతని మునుపటి రౌండ్లు 6772. భుల్లార్ గతంలో తన చివరి మూడు ఈవెంట్‌ల ప్రారంభంలో ఓడిపోయినా తదుపరి ప్రతిసారీ గెలిచాడు.

# ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్..
# ఫైనల్స్‌కు కార్ల్‌సెన్




**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్‌లో మాగ్నస్ కార్ల్‌సెన్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే లెవాన్ అరోనియన్ మరో సెమీఫైనల్లో జర్మన్ గ్రాండ్ మాస్టర్ విన్సెంట్ కీమర్‌ను అధిగమించాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జావోఖిర్ సిందారోవ్‌ను ఓడించి ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్ టైటిల్ పోరుకు చేరుకున్నాడు. ఆట ప్రారంభంలో సిందరోవ్ తన ప్రత్యర్థి కార్ల్‌సెన్‌పై తీవ్రంగా ఒత్తిడి తెచ్చాడు. రెండవ రాపిడ్ గేమ్‌ను గెలిచి బ్లిట్జ్ టైబ్రేక్‌ను సైతం బలవంతం చేశాడు. ఇది ఇరువురి వ్యూహాల నడుమ తీవ్రమైన పెనుగులాటలకు దారితీసింది. నార్వేజియన్ ఆటగాడు మొదటి 5+2 గేమ్‌ను గెలిచాడు. మరియు రెండవ గేమ్‌ను డ్రాగా ముగించి తన పురోగతిని నిర్ధారించాడు. అక్కడ అతను అమెరికాకు చెందిన లెవాన్ అరోనియన్‌తో తలపడనున్నాడు. మరో సెమీఫైనల్లో, రెండు ప్రారంభ రాపిడ్ రౌండ్లలో డ్రా అయిన తర్వాత, బ్లిట్జ్ టైబ్రేక్‌లలో అరోనియన్ జర్మన్ గ్రాండ్ మాస్టర్ విన్సెంట్ కీమర్‌ను 2-0తో ఓడించాడు. ఇక దిగువ బ్రాకెట్‌లో, భారత గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి సెమీఫైనల్‌లో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ హాన్స్ నీమాన్‌ను ఓడించాడు. ఐదవ స్థానం కోసం ఎరిగైసి ఇప్పుడు అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు.

ఆట

## వన్డే ర్యాంకింగ్స్‌లో
# రో.. కో.. హవా

**వరల్డ్ నం. 1, 2 బ్యాటర్లుగా రోహిత్, కోహ్లీ రికార్డు**



**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి రెండో స్థానానికి చేరుకోగా, రోహిత్ శర్మ నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజా ర్యాంకింగ్‌లో కోహ్లి స్థానం మెరుగైంది. దక్షిణాఫ్రికాతో ఇటీవల జరిగిన ఓడీఐ సిరీస్‌లో 302 పరుగులు చేసిన కోహ్లి రెండవ స్థానానికి ఎగబాకాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేలలో ప్రపంచ నంబర్1 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్‌కు కూడా బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో కొన్ని స్థానాలు మెరుగయ్యాడు. కోహ్లి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో 2 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో సహా 302 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో రన్ మేషిన్ కోహ్లి 4వ స్థానం నుండి 2వ స్థానానికి చేరుకున్నాడు. కోహ్లి రేటింగ్ పాయింట్లు 773 కాగా, మొదటి స్థానంలో ఉన్న రోహిత్ శర్మ 781 రేటింగ్ పాయింట్లతో టాప్ లో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ 146 పరుగులు చేశాడు. దాంతో మొదటి స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ ఆడకపోయినా రెగ్యూలర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 5వ స్థానం సురక్షితంగా ఉంది. అయితే అతనికి బాబర్ ఆజమ్‌కు మధ్య రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఒక్క పాయింట్ మాత్రమే కావడంతో నెక్స్ట్ సిరీస్ లో మెరుగ్గా ఆడితేనే టాప్ 5లో ఉంటాడు. టాప్10లో నాల్గవ భారత బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్, ఒక స్థానం పడిపోయి 10వ స్థానానికి చేరాడు. కేఎల్ రాహుల్‌కు 2 స్థానాలు మెరుగు పరుచుకుని 12వ స్థానానికి ఎగబాకాడు. ఇక బౌలర్లలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఓడీఐ సిరీస్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 9 వికెట్లు తీసి సిరీస్‌లో సక్సెస్ ఫుల్ బౌలర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శన అతన్ని వన్డే బౌలింగ్ ర్యాంకింగ్‌లో 3వ స్థానానికి చేర్చింది. కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్10 జాబితాలో ఉన్న ఏకైక భారత బౌలర్. మరోవైపు స్పిన్నర్ రవీంద్ర జడేజా 2 స్థానాలు కోల్పోయి 16వ స్థానానికి పడిపోయాడు. అయితే భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 29 స్థానాలు ఎగబాకి 66వ స్థానాన్ని సాధించాడు. మరో స్పిన్నర్ అక్షర్ పటేల్‌కు బౌలింగ్ ర్యాంకింగ్‌లో మరింత కిందకు వెళ్లాడు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఫైనల్స్‌లో
# మనుష్-దియా ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ ద్వయం మనుష్ షా-దియా చిటాలే వరుసగా 10 పాయింట్లు కోల్పోయి మ్యాచ్‌ను వదులుకున్నారు. హాంకాంగ్‌లో ఫైనల్స్‌లో గురువారం జరిగిన గ్రూప్ 1 పోరులో భారత టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా వరుసగా రెండో ఓటమిని చవిచూశారు. వారు తమ సొంత ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్-డూ హోయ్ కెమ్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయారు. నిర్ణయాత్మక మ్యాచ్‌లో షా, చిటాలే 4-1 ఆధిక్యాన్ని పొందారు, తర్వాత వారి ప్రపంచ నంబర్ 5 ప్రత్యర్థులు వరుసగా పది పాయింట్లు గెలుచుకుని తమ విజయాన్ని సాధించారు. స్కోరు 4-1 నుండి 4-11కి చేరుకోవడంతో భారత జట్టు ఓటమిని చవిచూసింది. అంతకుముందు, ప్రపంచ 9వ ర్యాంక్ షా-చిటాలే తొలి రెండు గేమ్‌లను వరుసగా 7-11, 3-11 తేడాతో ఓడించారు. షా నుండి కొన్ని అసాధారణ బ్యాక్‌హ్యాండ్ ఆట, చిటాలే నుండి స్మార్ట్ సర్వీస్‌లతో తదుపరి రెండు గేమ్‌లను 11-4, 12-10 తేడాతో గెలిచారు. కాగా 2025 డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో ఇప్పటివరకు తమ గ్రూప్1 మ్యాచ్‌లలో రెండు ఓడిపోయిన చిటాలే-షా ప్రస్తుతం నాలుగు జట్ల పట్టికలో అట్టడుగున ఉన్నారు. గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న రెండు జట్లు మాత్రమే సెమీఫైనల్‌కు చేరుకోనున్నాయి. దీంతో ఈ టోర్నీలో కొనసాగాలంటే చిటాలే-షా తదుపరి చైనాకు చెందిన లిన్ షిడాంగ్-కుయ్ మ్యాన్‌లతో జరిగే మూడవ, చివరి మ్యాచ్‌లో విధిగా గెలవాల్సి ఉంటుంది.



## స్క్వాష్ ప్రపంచ కప్..
# క్వార్టర్ ఫైనల్లోకి భారత్

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్-2025, క్వార్టర్ ఫైనల్లోకి భారత్ దూసుకెళ్లింది. చెన్నైలో గురువారం బ్రెజిల్‌పై 3-0 తేడాతో క్లినికల్ విజయంతో 2025 స్క్వాష్ ప్రపంచ కప్‌లో భారతదేశం తన స్థిరమైన పరుగును కొనసాగించింది. భారత్ జాతీయ ఛాంపియన్ వేలవన్ సెంథిల్‌కుమార్ పెడ్రో మొమెట్టోపై బలమైన ప్రదర్శనతో ప్రారంభించాడు. బ్రెజిలియన్‌ను 3-0 (7-5, 7-2, 7-2)తో ఓడించాడు. ప్రపంచ 45వ ర్యాంకర్ డ్రాప్ షాట్‌ల కలయికతో భారత్‌కు బలమైన ఓపెనింగ్ ఇవ్వడానికి టెంపోను నిర్దేశించాడు. అలాగే టీనేజ్ సంచలనం అనాహత్ సింగ్ తన ప్రత్యర్థి లారా సిల్వాపై 3-0 (7-4, 7-0, 7-2) తేడాతో విజయం సాధించి ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. భారత్ అగ్రశ్రేణి మహిళ అనాహత్ ఈ టోర్నమెంట్‌లో అతి పిన్న వయస్కురాలైన స్క్వాష్ క్రీడాకారిణి. ఇక అభయ్ సింగ్ కూడా త్వరగా మ్యాచ్‌ను భారత్‌కు అనుకూలంగా మార్చాడు. ప్రపంచ 86వ ర్యాంకర్ డియెగో గొబ్బిపై 3-0 (7-3, 7-1, 7-1) తేడాతో విజయం సాధించాడు. శుక్రవారం దక్షిణాఫ్రికాతో క్వార్టర్‌ఫైనల్ పోరుకు భారత్ ప్లేయర్లు సిద్ధమయ్యారు.



# గ్లోబల్ పారిశ్రామిక పవర్‌హౌస్‌గా భారత్




**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఉత్పత్తిరంగంలో భారత్ 2047 నాటికి ప్రపంచ పారిశ్రామిక పవర్‌హౌస్‌గా మారుతుందని, దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పత్తిరంగం వాటా 17శాతంనుంచి 25శాతానికి పెరుగుతుందని నివేదిక స్పష్టంచేసింది. బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్, జడ్47 సంస్థల సంయుక్త సర్వేలో ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, ఆటోమోటివ్, ఎలిక్ట్రిక్ వాహనాలు, ఇంధనం, ఫార్మారంగం వంటి ఐదు రంగాలు 2047 నాటికి జిడిపికి 25 లక్షలకోట్ల డాలర్ల వాటాను అందిస్తాయని అంచనావేసాయి. ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్స్ రంగాల్లో భారీ విస్తరణ చోటుచేసుకుంటుందని, భారత్‌లో సెమికండక్టర్ డిమాండ్ 33 బిలియన్ డాలర్లనుంచి 2030 నాటికి 117 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనావేసారు. ఆత్మనిర్భరత వ్యూహంతో ముందుకు వెళుతున్నదని తేల్చారు.

### బోస్టన్, జడ్ 47 సంస్థల సంయుక్త సర్వే

కేవలం అసెంబ్లింగ్ మాత్రమే కాకుండా డిజైనింగ్; ఇన్నోవేటింగ్; ఇంటిగ్రేటింగ్ వంటి వాటితో గ్లోబల్ విలువల బాటకు మరింత పటిష్టత తెస్తుందని బిసిజి ఎండి ఇషాంగ్ జావా వెల్లడించారు.

విద్యుత్ వాహనాల విక్రయాలు 50 వేలనుంచి 2024 నాటికి 20 లక్షలకు పెరిగాయని ప్రపంచ ఇవి స్టాక్‌లో 9శాతం వాటాతోఉన్నట్లు తేలింది. అంతే కాకుండా ఆటో విడిబాగాలపరంగా 100 బిలియన్ డాలర్ల ఎగుమతి అవకాశాలు కూడా పెరుగుతాయని బిసిజి వివరించింది. ఉత్పత్తిరంగంలో అనూహ్యంగా తన అంతర్జాతీయ స్థాయి హోదాను సుస్థిరం చేసుకుంటుందని బిసిజి భాగస్వామి నటరాజన్ శంకర్ వ్యాఖ్యానించారు. ఈవీలు, అడ్వాన్సు ఎలక్ట్రానిక్స్‌రంగాల్లో భారత్ అన్నిరంగాలకంటే ముందుకు సాగుతోందన్నారు. శిలాజ ఇంధన సామర్థ్యంలో 50శాతం లక్ష్యాలు సాధించిందని, మరింతగా సాధిస్తుందన్నారు. ఆర్అండ్‌డి పటిష్టంచేయడం, డిజైన్ మెరుగుపరుచుకోవడం, ప్రతిభను మరింత శక్తివంతంచేయడం, బ్రెయిన్‌డ్రెయిన్‌ను సానపెట్టడం వంటివి అవసరం అవుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనకు ఈరంగాలే భారత్ ఉత్పత్తి రంగాన్ని టాప్‌లో నిలుపుతాయని జడ్47 ఎండి సుదీప్తో సన్నిగ్రాహి తెలిపారు. అమెరికాలోని భారతీయ నిపుణులు, పిహెచ్‌డి ప్రతిభావంతులను రాబట్టుకోవాలని, నిర్దేశిత పాలసీల్లో రెవెన్యూ వృద్ధికి డీప్‌టెక్ స్టార్టప్‌లను పెంచాలని సూచించారు.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, డిసెంబరు 11:** భారతీయ స్టాక్‌మార్కెట్లు మూడురోజుల నష్టాల నుంచి రికవరీ కాగలిగాయి. అమెరికా ఫెడ్ రిజర్వు 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆప్రభావం సెన్సెక్స్ నిఫ్టీలపై చూపించింది. ట్రేడింగ్ ముగిసే నాటికి సెన్సెక్స్ 426.86 పాయింట్లు పెరిగి 84,818.13 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 140.55 పాయింట్లు పెరిగి 25,898.55 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. మేజర్ స్టాక్స్ రికవరీ బాటలో నడిచాయి. టాటాస్టీల్, ఎటర్నల్, కోటక్ మహీంద్రబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్; మారుతిసుజుకి, ఇండియా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్ర, టిఎంపివిలు సెన్సెక్స్‌లో టాప్ పనితీరుచూపించాయి. ఇవన్నీ కూడా 2.5శాతం వరకూ పెరిగాయి. అలాగే ఏసియన్ పెయింట్స్, బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ సంస్థలు కొంతమేర నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచీ 0.97శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.81శాతం పెరిగాయి. సెక్టార్ల వారీగాచూస్తే నిఫ్టీ మీడియా సూచి ఎక్కువ నష్టపోయింది. నిఫ్టీ అయిల్ అండ్ గ్యాస్ సూచీ కూడా స్వల్పంగా తగ్గి 0.03వద్దనిలిచింది. ఇక సానుకూలంగా చూస్తే మెటల్, ఆటోరంగాలషేర్లు పటిష్టంగా ట్రేడ్ అయ్యాయి. బయ్యర్లలో ఆసక్తిని పెంచాయి. నిఫ్టీ మెటల్, నిఫ్టీ ఆటోసూచీలు 1.06శాతం, 1.11శాతం చొప్పున పెరిగాయి. ఫార్మా కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు కూడా ఒకటి శాతం చొప్పున పెరిగాయి. దేశీయ మార్కెట్లు ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్ల రేట్‌కట్‌తో పాటు అమెరికా అధికద్రవ్యోల్బణం వల్లననేనని తేలింది. అమెరికా పదేళ్లబాండ్ల రాబడులు స్వల్పంగా మెరుగుపడినా భవిష్యత్తులో విదేశీ ఇన్వెస్టర్లు విత్‌డ్రాలకు సంకేతాలిచ్చాయి.


ఇక డాలరుతో రూపాయిమారకం విలువలు 39 పైసలు క్షీణించి 90.33వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదవ తేదీనాటివి 0.94శాతంపెరిగి 1.31 లక్షల పదిరూపాయలకు చేరింది. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు జనవరినెల సెటిల్‌మెంట్లు 88 సెంట్లు తగ్గి 61.33 డాలర్లకు ట్రేడ్ అయింది. గ్లోబల్ మార్కెట్లపరంగా యూరోపియన్ మార్కెట్లు కొంతమేర పెరిగాయి. స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంకు తన ఎంపిసి నిర్ణయాలను ప్రకటించింది. వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించింది. ఆసియా మార్కెట్లుమాత్రం దిగువ స్థాయిలోనే ముగిసాయి. రాత్రికి రాత్రే అమెరికా మార్కెట్లలో డౌజోన్స్ పారిశ్రా మిక సగటు 1.1శాతంగా ఉంది. ఎస్అండ్‌పి 500 0.7శాతంపెరిగితే నాస్‌డాక్ కాంపోజిట్ 0.3శాతం పెరిగింది. ఫెడ్‌రిజర్వు తన వడ్డీరేట్ల సమీక్షలో 25 బేసిస్‌పాయింట్లు తగ్గించి 3.75శాతంనుంచి 3.50శాతానికి తీసుకువచ్చింది. సంస్థ ఛైర్మన్ జెరోమ్‌పావెల్ మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకు చర్యలు మార్కెట్లలో నగదు లభ్యతను పెంచుతుందన్నారు. అలాగే ఫెడ్ రిజర్వు 40 బిలియన్ డాలర్ల ట్రెజరీ బిల్స్ కొనుగోలుచేయాలనినిర్ణయించింది.



# అమెరికా బాటలోనే మెక్సికో..
## దిగుమతులపై 50% సుంకాలు

**మెక్సికోసిటీ, డిసెంబరు 11:** భారత్‌పై అమెరికా భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ట్రంప్‌నిర్ణయంతో భారత్ అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇక ఇప్పుడు తాజాగా అమెరికా బాటలోనే మరో దేశంకూడా ఇండియాకి షాకిచ్చింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలపై సుంకాలు విధించేందుకు మెక్సికో సిద్ధమైంది. భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కనీసం 5శాతం నుంచి 50శాతం వరకు దిగుమతి సుంకాల్ని పెంచేబిల్లుకు మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 76 మంది అనుకూలంగా, 5 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కొత్త సుంకాలు వచ్చే ఏడాది నుంచే అమల్లోకి రానున్నాయి. దుస్తులు, లోహాలు, ఆటోమొబైల్ విడి భాగాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉక్కు సహా అనేక ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుంది. ఈ నిర్ణయంతో దక్షిణాసియా దేశాలపై మెక్సికో వాణిజ్య యుద్ధం ప్రకటించినట్లైంది.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు రెడీ




## ఎలాన్‌మస్క్ ట్వీట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించనున్నది. ఈ మేరకు ఎలాన్ మస్క్ చేసిన ట్వీట్ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. కొద్దిరోజుల్లోనే సేవలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన సంకేతాలను పంపారు. సోషల్ మీడియా వేదికగా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ స్టార్‌లింక్‌తో భారత్‌కు సేవ చేసేందుకు ఎదురుచూస్తున్నాను అని స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో స్టార్‌లింక్ బృందం చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నది.

స్టార్‌లింక్‌కు చివరి దశ అనుమతి రావాల్సి ఉన్నది. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో స్టార్‌లింక్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఇటీవల ఢిల్లీలో భేటీ అయ్యారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు శాటిలైట్ ఆధారిత కనెక్టివిటీని విస్తరించడం ప్రయత్నంలో భాగంగా చర్చలు జరిపినట్లుగా సింధియా చెప్పారు. సంప్రదాయ నెట్‌వర్క్ అందుబాటులో లేని చోట్ల శాటిలైట్ ఇంటర్నెట్ కీలకం కానుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని లారెన్ డ్రేయర్ తెలిపారు. అయితే, గ్రామీణ ప్రాంతాలకే స్టార్‌లింక్ సేవలు పరిమితమవుతాయని మస్క్ స్పష్టం చేశారు. కనెక్టివి లేని, ఖరీదైన, నమ్మకం లేని బ్రాడ్‌బ్యాండ్ ఉన్న ప్రాంతాల్లోని వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించినట్లు పేర్కొన్నారు. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలు వెబ్‌సైట్‌లో వైరల్ అయ్యాయి. రెసిడెన్షియల్ యూజర్స్‌కు నెలకు రూ.8600, హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34 వేలు చెల్లించాల్సి ఉంటుందని ఈ ప్యాకేజీలో శాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మోంటింగ్ స్టాండ్, పవర్ అడాప్టర్, కేబుల్స్‌తో కూడిన ప్లగ్ అండ్ ప్లే కిట్‌ను కస్టమర్లకు ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే, ఈ ధరలపై స్టార్‌లింక్ స్పందిస్తూ సాంకేతిక లోపం వల్లే అలా జరిగిందని ఆ ధరలు వాస్తవమైనవి కావని కంపెనీ స్పష్టం చేసింది. స్టార్‌లింక్ ఇండియా వెబ్‌సైట్ ఇంకా అధికారికంగా లాంచ్ చేయలేదని.. కస్టమర్ల నుంచి ఆర్డర్లు తీసుకోవడం లేదని తెలిపింది.

# అన్నిరంగాలకంటే పసిడి పెట్టుబడుల్లోనే 15% రిటర్నులు
## ఫండ్స్ ఇండియా విశ్లేషణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెట్టుబడుల పరంగా ఇపుడు అన్నింటికంటే బంగారం సురక్షితంగా కనిపిస్తున్నది. దీర్ఘకాలిక రిటర్నుల్లో కూడా బంగారం రిటర్నులు భారీగా ఉంటున్నాయి. వార్షిక సమిష్టిరిటర్నులు 15శాతంగా ఉంటున్నట్లు నిపుణుల అంచనా. రానున్న 20యేళ్లపాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. భారతీయ ఈక్విటీ మార్కెట్లలో అయితే 13.5శాతం, నిఫ్టీ 50 సూచీలోనూ ఇదే తీరు ఉంటే రూపాయి విలువల్లో పసిడి రిటర్నులు సాలీనా 15శాతంవరకూ ఉంటాయని ఫండ్స్ ఇండియా నివేదిక స్పష్టంచేసింది. ఇక రియల్‌ఎస్టేట్ 7.8శాతం రిటర్నులు ఇస్తే డెట్‌రంగం 7.6శాతం రిటర్నులు ఇస్తుందని, భారత ఈక్విటీలు 20 ఏళ్లకాలానికి రిటర్నులు 14.8శాతంగాను ఉంటాయని అంచనావేసింది. స్వల్పకాలానికిగాను ఐదేళ్ల కాలపరిమితితో పసిడి పనితీరుపటిష్టంగా ఉంది. ఐదేళ్లకాలానికిగాను సమిష్టి వార్షిక వృద్ధిపరంగా 23.2శాతంగాఉంటుంది. అదే భారతీయ ఈక్విటీలు 16.5 శాతం, అమెరికా ఈక్విటీలు 19.6శాతం మాత్రమే రిటర్నులు ఇస్తాయని తేలింది. ఇక మిడ్ స్మాల్‌క్యాప్ స్టాక్స్ 20 ఏళ్లకాలానికిగాను నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 సూచీ 16.5 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ250 సూచీ 14.3శాతం మాత్రమే రిటర్నులు రాబట్ట గలవని అంచనావేసింది. మిడ్, స్మాల్‌క్యాప్‌స్టాక్స్ ఎక్కువ అనిశ్చితిని పెంచుతుందని తేలింది. 22 ఏళ్లకాలానికి దీర్ఘ ప్రణాళికప్రకారంచూస్తే 19.6శాతం మాత్రమే రిటర్నులుంటాయని అంచనావేసింది. ఇక డెట్‌మార్కెట్లు మాత్రం దీర్ఘకాలిక రిటర్నుల పరంగా 7నుంచి 8శాతం వరకూ ఉంటాయని ఫండ్స్ఇండియా విశ్లేషించింది. విధాన నిర్ణయాలకు తోడు వినియోగం పునరుద్ధరణ జరిగితే భారత ఈక్విటీ మార్కెట్లలో రెండంకెల వృద్ధిని సాధించగలమని హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి అంచనావేసింది.




# నెలవారీగా తగ్గుతున్న 'సిప్' ఫండ్స్

**ముంబయి, డిసెంబరు 11:** పెట్టుబడులపరంగా సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) పెట్టుబడులు నవంబరునెలలో రూ.29,445కోట్లుగా ఉన్నట్లు తేలింది. అంతకుముందు అక్టోబరునెలలో 29,529 కోట్లుతో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. మ్యూచవల్‌ఫండ్ అసోసియేషన్ ఇండియా ఆంఫీ గురువారం గణాంకాలను విడుదలచేసింది. స్వల్ప తగ్గుదలతోపాటు మొత్తంగా ఇన్వెస్టర్లు మాత్రం నవంబరులో భారీ సంఖ్యలోనే పెట్టుబడులకు ముందుకువచ్చారు. నికర ఈక్విటీ పెట్టుబడులు 29,894 కోట్లుగా ఉన్నాయి. మొత్తం నిర్వహణ ఆస్తులు ఆంఫీ పరంగాచూస్తే రూ.80.80 లక్షలకోట్లుగా ఉన్నాయి. అంతకుముందు నెలలో రూ.79.87 లక్షలకోట్ల నుంచి గణనీయంగా వృద్ధినినమోదుచేసింది. లార్జ్‌క్యాప్ ఫండ్స్ రూ.1640 కోట్లు పెట్టుబడులు ఆకర్షిస్తే మిడ్‌క్యాప్‌ఫండ్స్‌లో 4487 కోట్లవరకూ పెట్టుబడులు వచ్చాయి. ఇక స్మాల్‌క్యాప్‌ఫండ్స్‌పరంగా 4407 కోట్లు పెట్టుబడులు నవంబరులో ఉన్నట్లు తేలింది. ఇక గోల్డ్ ఇటిఎఫ్‌లపరంగా కొంతమేర క్షీణత కనిపించింది. రూ.7743 కోట్లనుంచి 3742కోట్లకు తగ్గాయి. ఇక ఇతర ఇటిఎఫ్‌లు స్వల్పంగాపెరిగాయి. 6182 కోట్లనుంచి రూ.9721 కోట్లవరకూ ఉన్నట్లు ఆంఫీ వెల్లడించింది. ఎంపికచేసిన ప్రత్యేక విభాగాల్లో ఫండ్స్ 1865 కోట్లకు పెట్టుబడులుపెరిగాయి. ఇక ఫండ్స్ విత్‌డ్రాలపరంగా నవంబరులో రూ.14,050 కోట్లుగా ఉన్నాయి. అదే అక్టోబరులో రూ.89.375 కోట్లతోపోలిస్తే మెరుగుపడినట్లు తెలుస్తోంది. డివిడెండ్లు ఇచ్చే ఫండ్స్ కూడా ఎక్కువ విత్‌డ్రా అయ్యాయి. రూ.179 కోట్లనుంచి రూ.278 కోట్లకు పెరిగినట్లు ఆంఫీ వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శుక్రవారం | 12 డిసెంబర్ 2025 | 6


## రెవెన్యూ డివిజన్ కంటే జిల్లాలో....

# విలీనం ఉత్తమ పరిష్కారం : జేఏసీ

### ▸▸ విలీనం మద్దతుగా సంతకాల సేకరణ ▸▸ మేము సైతం మీ వెంట నియోజకవర్గ ప్రజలు

**రామచంద్రపురం, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాతోనే రామచంద్రపురం నియోజకవర్గ భవిష్యత్తు ఉందని అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ చేసిన ఈ కార్యక్రమానికి ప్రజలు విశేష స్పందన తెలిపారని జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కోకన్వీనర్ బత్తుల సిద్ధూ తెలిపారు. ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తోందని, గత ఐదు నెలల ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు, రెండు మండల ప్రజా పరిషత్ రామచంద్రపురం మున్సిపాలిటీ తీర్మానాలను పట్టించుకోకపోవడం దౌర్భాగ్యకరమని వారు విమర్శించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ సుముఖత చూపకపోవడం ప్రజలను నిరాశ పరుస్తోందని




అన్నారు. కాకినాడ జిల్లాలో విలీనం చేయకపోతే రామచంద్రపురం, కె.గంగవరం మండలాలు దిక్కులేనివిగా మారే ప్రమాదం ఉందని, రెవెన్యూ డివిజన్ కూడా క్రమంగా అదృశ్యం అయ్యే అవకాశముందని జేఏసీ హెచ్చరించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రామచంద్రపురం కాకినాడ జిల్లా విలీనం ప్రకటించాలి, లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు తీవ్రమై ఉంటుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ కంటే జిల్లాలో విలీనం ఉత్తమ పరిష్కారం అని, అలా చేస్తే కాకినాడ ప్రజలకు చేరువ అవడంతో పాటు రామచంద్రపురం డివిజన్ కూడా శాశ్వతంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలంతా కాకినాడ జిల్లా కావాలని ముక్తకంఠంతో కోరుతున్నారని జేఏసీ కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దోమ్మలపాటి సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, కాపవరం నాయకులు విష్ణు, షేక్ వల్లి, లాయర్స్ గంగాధర్, శేషు, కె. సత్యనారాయణ, షేక్ శ్రీనివాస్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు పలివెల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

## వైకాపా వారు ఉర్దూ అకాడమీని నిర్లక్ష్యం చేశారు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### రూ. 50 లక్షలతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులకు శంకుస్థాపన

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబరు 11 (ప్రభాతవార్త) :** గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌ను గత వైకాపా పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. గత ఐదేళ్ల సమయంలో వైకాపా పాలకులు ఎన్నో సార్లు అదే మార్గంలో ప్రయాణించారని, కనీసం దానివైపు కన్నెత్తి చూసిన పాపాన లేదని మండిపడ్డారు. గోకవరం బస్టాండ్ వద్ద బీమా గోల్డ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు చేసేందుకు రూ. 50 లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరు షాపింగ్ కాంప్లెక్స్ ఏ విధంగా ఉన్నది అనేది ఒక్క క్షణం ఆగి చూస్తే



తెలుస్తుందన్నారు. ఇదే షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తులో ఉర్దూ అకాడమీ కూడా ఉందని, దాని పరిస్థితి కూడా పై కప్పు పెచ్చులూడుతూ చాలా దారుణంగా ఉందన్నారు. ఇది చాలా దౌర్భాగ్య పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళని ఒక్కటే అడుగుతా ఉన్నామని, గత ఐదు సంవత్సరాలు వారు ఇదే రోడ్డుపై ఎన్నో సార్లు తిరిగి ఉంటారని వారికి ఈ షాపింగ్ కాంప్లెక్స్ పరిస్థితి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇదే మార్గంలో రోడ్డు షోలు, ర్యాలీలు చేశారని, మహనీయులు అంబేద్కర్ కు నివాళులర్పించి ఉంటారని, ఆ సమయంలోనైనా కనిపించలేదా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి, ఒక కమిట్మెంట్ అంటే తమ కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. రూ. 50 లక్షలతో ఈరోజు మొత్తం కాంప్లెక్స్ కి మరమత్తులు ప్రారంభించడం జరుగుతోందన్నారు. నూతన భవనం మాదిరిగా సదరు షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. స్లాబ్ లీకేజీలను సరి చేయడం, అలాగే ఉర్దూ అకాడమీలోపల టాయిలెట్స్‌కు పూర్తిగా మరమ్మతులు చేయడం, షాపింగ్ కాంప్లెక్స్ మొత్తానికి మళ్ళీ కొత్త వైరింగ్ చేసే కార్యక్రమం తీసుకున్నామన్నారు. కాగా జ్కె కొడితే నాయకుడు అయిపోరని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేసే గుర్తుంచుకుంటారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు, అభివృద్ధి పనులేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవా జూనియర్ కళాశాలలో

# అన్యమత ప్రచారం

### పట్టించుకోని ప్రిన్సిపాల్



**అన్నవరం, డిసెంబర్ 11, (ప్రభాత వార్త).** కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్యదేవా జూనియర్ కళాశాలలో కొందరు అన్యమత ప్రచారానికి పాల్పడుతూ హింధూ సాంప్రదాయాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ఏకంగా హైంధవానికి మూలమైన సంస్కృతం క్లాస్ రూంనందు పాఠ్యాంశాలు బోధించే బోర్డుపై అన్యమత చిత్రాలు గీసి ప్రచారం సాగిస్తున్నాగానీ, కళాశాల ప్రిన్సిపాల్ ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. దేవాదాయ ధర్మాదాయ శాఖచే నడుప బడుచున్న ఎంతో పవిత్రమైన సత్యదేవుని దేవాలయం లాంటి కళాశాలలో అన్యమత ప్రచారం చేయడంపై హిందువులు, స్థానిక బిజెపి నాయకులు మండిపడుచున్నారు. అసలు జూనియర్ కళాశాలలో ఏం జరుగుతుందని, సంస్కృతం బోధించే క్లాస్ రూంలో ఇంత తతంగం జరుగుచున్నా సంస్కృతం లెక్చరర్, ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నారని వీరు ప్రశ్నిస్తున్నారు. జీతాలు దేవస్థానం నుండి పొందుచూ, అన్యమత ప్రచారానికి పాల్పడటం ఏమిటని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్.టి.యు రావులపాలెం శాఖ కార్యవర్గ ఎన్నిక



**రావులపాలెం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ల సాధనకు సంఘటితంగా కృషి చేద్దామని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు కె.వి.శేఖర్, జి.నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. బుధవారం రావులపాలెం జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వారి ఆధ్వర్యంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) రావులపాలెం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పి. మరియన్ రాజు, అధ్యక్షుడిగా అడపా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శిగా కె. శ్రీరామచంద్రుడు, మహిళా కార్యదర్శిగా గాడ అంజలి, అభయ్ కన్వీనర్ గా వి.రమేష్ బాబు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా బి.రామచంద్రరావు, సి.పి.ఎస్ కన్వీనర్ గా టి. రామకృష్ణలు ఎన్నికయ్యారు.

## సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

### స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**కొత్తపేట, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)** సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం అలాగే స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డా. బండారు పెద వెర్రియ్య(చిట్టిబాబు) తెలిపారు కొత్తపేట ఆర్ఎస్ కాంప్లెక్స్ లోని సందీప్ ఐ క్లినిక్ వద్ద ఈ శిబిరం నిర్వహిస్తారని తెలిపారు అమలాపురానికి చెందిన ప్రఖ్యాత చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.కె శ్రీమన్నారాయణ తమ సేవలు అందిస్తారని చిట్టిబాబు తెలిపారు అలాగే అమలాపురం కు చెందిన ప్రముఖ చర్మవ్యాధుల నిపుణులు డా. కడి రమేష్ తన సేవలను అందిస్తారు అన్నారు రాజమహేంద్రవరానికి చెందిన జనరల్ ఆర్థోపెటిక్ వైద్య నిపుణులు అలాగే స్త్రీల వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ ఏవివి సుప్రజ తమ తమ సేవలు అందిస్తారన్నారు కొత్తపేటకు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు ఎం శ్రీధర్ నాయుడు అలాగే జనరల్ ఫిజిషియన్ డా. ఎం యు భాస్కరరావు బిపి షుగర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తారని చిట్టిబాబు తెలిపారు శనివారం ఉచిత రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు రక్తదాన సభలో పాల్గొనాలని అలాగే కొత్తపేట పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిట్టిబాబు పిలుపునిచ్చారు

## నియోజకవర్గంలో 9 రహదారుల నిర్మాణానికి

# రూ.14.93 కోట్లు మంజూరు

- పంచాయతీ రాజ్ నిధులతో నిర్మాణం
- ఫలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి



**కొత్తపేట, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)** కొత్తపేట నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరైనట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు ఈ మేరకు జీవో విడుదల అయ్యిందన్నారు నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే బండారు ఆయనకు నివేదించారు నిధులు మంజూరు చేస్తానని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు ఇచ్చిన హామీ మేరకు నేడు నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు నిర్మాణం జరగనున్న రహదారుల వివరాలివి పొడగట్లపల్లి నుంచి జానిరెడ్డివారిపాలెం వరకూ 0.821 కి.మీల రహదారి నిర్మాణానికి రూ60లక్షలు జాతీయరహదారి 216 గౌతమి గోదావరి నుండి వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి వరకు ఏటిగట్టు రహదారి 7.000 కి.మీలకు రూ6కోట్లు పలివెల నుండి పూజారిపాలెం వరకూ 2.975 కి.మీల రహదారి నిర్మాణానికి రూ1.64కోట్లు నక్కావారిపేట నుండి మసాయిపేట యెలిశెట్టివారిపాలెం బిళ్ళకర్రు వరకూ 2.122 కి.మీ రహదారి నిర్మాణానికి రూ1.4 కోట్లు.లపలివెల నుంచి పెదపేట వరకూ 1.635 కి.మీ రహదారి నిర్మాణానికి రూ1.16కోట్లు అమలాపురం కెనాల్ దేగలవారివారిపాలెం బ్రిడ్జ్ నుంచి శ్రీరామ్ నగర్ వరకూ 1.390 కి.మీ రహదారి నిర్మాణానికి ఎస్సీ పేట నుండి ర్యాలీ పుంత మెర్లపాలెం వరకు 1.935 కి.మీ రహదారి నిర్మాణానికి రూ1.64 కోట్లు ఆత్రేయపురం నుంచి యూజీ పాలెం వరకూ 0.946 కి.మీ రహదారి నిర్మాణానికి రూ52 లక్షలు ఆలమూరు మండలం పినపళ్ళ నుండి వరహాల కాలువ రహదారి వరకూ 2.003 కి.మీల రహదారి నిర్మాణానికి రూ1.21కోట్లు మొత్తం 9 రహదారుల నిర్మాణానికి రూ14.93 కోట్లు మంజూరయ్యాయి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు

## మాదిగలను రాజకీయంగా చిన్నచూపు....ఎంఎల్సీ బొమ్మి



**అమలాపురం, డిసెంబర్11, ప్రభాతవార్త.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్యేమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన మాదిగల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ విచ్చేసి మాట్లాడారు. రాజకీయంగా వివిధ రాజకీయ పార్టీలు జిల్లాలో మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని, ఇది దుర్మార్గమని అన్నారు. 70 సంవత్సరాల చరిత్రలో మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని ఇది తగదని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిలిమిటేషన్ అవుతుంటే రెండు అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని అన్నారు. పెరిగిన స్థలాలతో పాటు ఒక పార్లమెంట్ స్థానాన్ని రాజకీయ పార్టీలు మాదికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాకు రావలసిన రాజ్యాంగబద్ధమైన వాటాను అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు వడ్డించాలని అన్నారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి కోనసీమ జిల్లాకు ఎమ్మెల్సీ ఇచ్చి తమ ప్రాధాన్యత ను పెంచు కున్నారని కొనియాడారు. ఇతర పార్టీలు మాదిగల పట్ల తమ వైఖరి ఏమిటో తేల్చాలని అన్నారు. మాదిగల ఆత్మీయ కలయిక ప్రతి సంవత్సరం జాతి సమైక్యత కోసం నిర్వహించ బడుతుందని ఎమ్మెల్సీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడికి శ్రీరాములు, యార్లగడ్డ రవీంద్ర, చెయ్యేటి శ్రీనుబాబు, బడుగు శ్రీను, నేదునూరి నథానిల్, పలివెల సుధాకర్, బడుగుసాయి, కముజు శ్రీను, చేట్ల సత్యనారాయణ, మంద గాంధీ, ముసుడి నరసింహ స్వామి, ఉల్లంపర్తి రమేష్, తవిటికి వీరాభిమానుడు, మంద రాజేష్, ఉందుర్తి ప్రసాద్, మల్లవరపు శ్రీను, బుంగ ఆనందశేఖర్, పెదపూడి ఏడుకొండలు, ఆకుమర్తి సత్యనారాయణ, ఉందుర్తి చంద్ర రావు, సవరపు వెంకట్, ఉల్లంపర్తి ప్రేమ్ కుమార్, సిద్ధిన పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబాన్ని పరామర్శించిన యనమల



**తుని, డిసెంబర్ 11, ( ప్రభాతవార్త )** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తుని పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోండా రత్నావతి కుటుంబాన్ని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు గురువారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి తుని పట్టణంలోని రత్నావతి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రత్నావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ తుని పట్టణానికి తొలి మహిళా చైర్ పర్సన్ గా బొండా రత్నవతి సేవలందించారన్నారు. తుని పట్టణ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, నార్ల రత్నాజీ, కుక్కడపు బాలాజీ, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం.. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

### వొమ్మంగిలో ఫాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు



**ప్రత్తిపాడు, డిసెంబరు ( ప్రభాతవార్త ):** క్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. మండలంలోని వొమ్మంగి గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రేమ, శాంతిలకు ప్రతీక ఏసుక్రీస్తు అన్నారు. క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో మత విశ్వాసులు, క్రైస్తవులు పాల్గొన్నారు

## జనవాణిలో ప్రజా సమస్యలు స్వీకరించిన ఆర్డీయస్.

**అమలాపురం, డిసెంబర్11, ప్రభాతవార్త** ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు జనసేన పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జనవాణి' మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో జరిగింది. జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన పౌరులు తమ సమస్యలను, అభ్యర్థనలను ఇందులో వివరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్.డి.యస్. ప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వెంటనే పరిష్కారం అవసరమైన అంశాలను సంబంధిత విభాగాధికారులకు పంపించి చర్యలు తీసుకునేలా సూచించారు. ప్రజలకు ఎప్పుడైనా చేరువలో ఉంటూ సమస్యలు పరిష్కరించడం జనసేన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గ దేవస్థానం డైరెక్టర్ పద్మావతి అజయ్, లీగల్ సెల్ ప్రతినిధులు గుండు శ్రీనివాస్, కాకి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని వ్యక్తి మృతి

**జగ్గంపేట డిసెంబర్ 11 (ప్రభాతవార్త )** జగ్గంపేట మండలం రామవరం రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు గురువారం ఉదయం ఏలేశ్వరం గ్రామానికి చెందిన దొండపాటి శ్రీను వయసు సుమారు 25 సంవత్సరాలు అతని తాత బొల్లం నూకరాజుకలసి జగ్గంపేటలో బండికి ఫైనాన్స్ కట్టు నిమిత్తం ఏపీ 40ఈవి 1651 టీవీఎస్ ఎక్స్ ఎల్ బండిపై బయలుదేరారు. బండిని శ్రీను నడుపుతూ తాతయ్య వెనక కూర్చుని ఉండగా జగ్గంపేట మండలం రామవరం గ్రామం బొప్పిడిసిరామిక్స్ ఫ్యాక్టరీ దగ్గరకు కు వచ్చేసరికి వెనుక నుండి ఏపీ 31 సీజె 555 నంబరు గల వెర్న కారు స్పీడుగా వచ్చి మోటార్ సైకిల్ ను డికొంది వెనుక కూర్చున్న శ్రీను తాతయ్య అయిన బొల్లం నూకరాజు కు బలమైన రక్తపు గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయాడు శ్రీనుకి గాయాలు తగలగా జగ్గంపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు గుద్దిన ఆసామికులకు కూడా రక్తపు గాయాలు అవ్వడంతోవారు కూడా సాయి ఆస్పత్రి రాజమండ్రిలో చికిత్స పొందుతున్నట్లు దొండపాటి శ్రీను స్టేట్మెంట్ ఇచ్చాడు జగ్గంపేటఎస్ ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన అన్నవరం దేవస్థానం ఈవో



తుని, డిసెంబర్ 11( ప్రభాతవార్త) రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన ఈవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వేంద్ర త్రినాధరావు గురువారం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. తుని మండలం తేటగుంట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద యనమలను కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈవో త్రినాధరావుకు శుభాకాంక్షలు తెలిపారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటూ, దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలన్నారు.


## స్వయం సహాయక సంఘాల రుణాలు సకాలంలో చెల్లించాలి

### డిఆర్.డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిలాని




గండేపల్లి డిసెంబర్ 11 (ప్రభాతవార్త): స్వయం సహాయక సంఘాల రుణాలు సకాలంలో చెల్లించాలని డిఆర్.డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిలాని సూచించారు. నాలుగు బృందాలతో, 26 గ్రామ సంఘాలలో పుస్తక నిర్వహణ, స్త్రీనిధి,ఉన్నతి అప్పుల రికవరి, అప్పుల చెల్లింపు విదానం పై మురారి, మల్లేపల్లి, తాళ్ళూరు, నీలాద్రిరావుపేట, సూరంపాలెం, కె గోపాలపురం,ఉప్పలపాడు, గ్రామాలలో గ్రామ సంఘాలకు వెళ్ళి గ్రామ సంఘాలు,స్వయం సహాయక సంఘాల యొక్క స్ధితి గతులు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం,మండల ఎపిఎమ్ సన్యాసిరావు,సిసి లు వివోఏలు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులుకు స్థానం




కొత్తపేట, డిసెంబర్ 11,(ప్రభాతవార్త) వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గంలో అగ్నికుల క్షత్రియులకు స్థానం కల్పించాలన్న అభ్యర్థనకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానం కల్పించినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు ఆమేరకు ఆ సంఘీయులు కోరిక మేరకు కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను ప్రత్యేక ఆహ్వానితునిగా చేరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు మంగళవారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో జిల్లా అగ్నికుల క్షత్రియుల సమావేశం నిర్వహించారు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతంలో పినపోతు గజేంద్రుడు విగ్రహం ఏర్పాటు ఆసంఘియులకు పాలకమండలిలో స్థానం కల్పించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను కోరారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం వెలగపూడిలో సీఎం క్యాంపు ఆఫీసు వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీస్కుని వెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు ఈ మేరకు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులుగా కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది పినపోతు గజేంద్రుడు విగ్రహ పెట్టడానికి కూడా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు పాలక మండలిలో మత్స్యకార వర్గానికి చెందిన గోసాల అప్పల నరస సభ్యులుగా అగ్నికుల క్షత్రియులకు చెందిన మసకపల్లి త్రిమూర్తులు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం పట్ల ఆ సంఘీయులు వర్షం వ్యక్తం చేశారు

## సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు



కాకినాడ రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త): నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం కోసం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులు విజయవాడ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను అధినాయకుడు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను , నియోజక వర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు రూరల్ నియోజకవర్గంలో పరిష్కారం కావాల్సిన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## జాబ్ మేళాలో 55 మంది అభ్యర్థులు ఎంపిక



రావులపాలెం, డిసెంబర్ 11 (ప్రభాతవార్త) : రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జెకెసి ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. జెకెసి కోఆర్డినేటర్ కె. రజిని సమన్వయంతో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. హెూండా మోబిస్, ఇసుజి మోటార్స్, ఐసన్ ఎక్స్పీరియన్స్, పహార్‌పూర్ ప్రైవేట్ లిమిటెడ్, దక్కన్ కెమికల్స్, గీకియా, టాటా ఎలక్ట్రానిక్స్ తదితర సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో సుమారు 55 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేలు నుండి రూ.25 వేలు వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులుగా రాజా రమేష్, రవితేజ, దినేష్ వర్మ, కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్. అరుణ్ కుమార్, అధ్యాపకులు సుభాషిని, సిద్ధార్థ, సుందరరామిరెడ్డి, యువరాజ్, వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి కుంచె రూ.25 వేలు ఆర్థిక సాయం.



అమలాపురం,డిసెంబర్11,ప్రభాతవార్త. పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బి ఎస్ సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ.25వేలు చెక్కును అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య, తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తూన్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్ , నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్,విప్పర్తి రమేష్,అంజి,నాని తదితరులు పాల్గొన్నారు.

## పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో సుబ్రహ్మణ్య భారతి జయంతి



సీతానగరం డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని రఘుదేవపురం పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో మహాకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా గురువారం భారతీయ భాషా ఉత్సవ్‌ను నిర్వహించారు. హెచ్ఎం శ్యామలాదేవి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు విద్యార్థులచే ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించామన్నారు. విద్యార్థులలో అన్ని భాషలపైనా మమకారం కల్పించడం, వాటి సారం ఒకటేనని తెలియజేయడం, భాషల పట్ల గౌరవాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవాలను ప్రజలు నమ్మవద్దు



రామచంద్రపురం,డిసెంబర్11(ప్రభాతవార్త): రెవెన్యూ డివిజన్ అధికారిక కార్యాలయాలు కనుమరుగవుతున్నాయని చేస్తున్న ప్రచారం అవాస్తవమని పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు పేర్కొన్నారు.నియోజవర్గం పరిధిలో ఉన్న రెవిన్యూ డివిజన్,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు యధావిధిగా కొనసాగుతాయని,ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారని ఆయన అన్నారు.అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్యాలయాలపై ప్రతిపక్ష పార్టీ చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు బాబురావు విజ్ఞప్తి చేశారు...

## హిందూ దేవాలయాలపై వైయస్సార్ పార్టీ చేస్తున్న చౌకబారు వ్యాఖ్యలు తగవు

### బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కనకేశ్వరరావు



కొత్తపేట, డిసెంబర్ 11 (ప్రభాతవార్త) కలియుగ దైవమైన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పై వైయస్సార్ పార్టీ చేస్తున్న చౌకబారు వ్యాఖ్యలు తగవని కొత్తపేట మండలం బిజెపి అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు విమర్శించారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక దేవస్థానం శరవేగంగా దిన దిన అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు కొత్తపేట నియోజకవర్గంలో ఈ పుణ్యక్షేత్రం ఈ విధంగా ప్రాచుర్యం సంతరించుకోవడం శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రత్యేక నిధులు తెచ్చి రోడ్లు భవనాలు విస్తరింప చేయడం దేవస్థానం పై ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులను పరుగులు పెట్టించి భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు దానిని చూసి ఓర్వలేక వైయస్సార్ పార్టీ అవాకులు చవాకులు పేలుతుందని ఎద్దేవా చేశారు గత ప్రభుత్వా హయాంలో దేవస్థానంలో ఏమి జరిగిందో ప్రజలందరికీ తెలుసునని ఆ మచ్చను తుడుచుకోవడానికి ఇప్పుడు కూటమి నాయకులు పై అవినీతి ఆరోపణ చేస్తున్నారన్నారు అక్కడితో ఆగకుండా దేవస్థానం అధికారిపై దిగజారుడు ఆరోపణలు చేయడం ఆ స్థాయి నాయకులకు తగదని ఆయన హితవు పలికారు ఏది ఏమైనా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం పై బురద జల్లి ఆలయ పవిత్రతకు దెబ్బతీయడానికి కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని హిందువులు మనోభావాలు దెబ్బతీసే విధంగా అభివృద్ధి చెందుతున్న దేవాలయాలపై ఇటువంటి వ్యాఖ్యలు చేసేవారికి బిజెపి పార్టీ తగిన బుద్ధి చెబుతుందని ఆయన అన్నారు అయినా అవినీతి జరిగితే సంబంధిత అధికారులకు తగిన ఆధారాలతో రిపోర్ట్ చేయవచ్చునన్నారు పనితనం బాగోకపోతే అధికారులపై రిపోర్ట్ చేసే అధికారం ప్రతి భక్తుడికి ఉందన్నారు అంతేగాని ఇలా వెంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీసే విధముగా మీడియా ముఖంగా ఆరోపణలు చేసి పవిత్రతను దెబ్బ తీసే ప్రయత్నాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు పార్టీ పరంగా రాజకీయాలను ఎదుర్కోవాలి కానీ ఇలా పవిత్ర దేవాలయాలను అడ్డంపెట్టుకునీ ఆరోపణలు చేస్తే భగవంతుడు చూస్తూ ఊరుకోడని కనకేశ్వరరావు విమర్శించారు

## భాషా ఔనత్యాన్ని పెంపొందించుకోవాలి..



అంబాజీపేట,డిసెంబర్ 11, (ప్రభాతవార్త).. ప్రతీ ఉపాధ్యాయుడుతో పాటు విద్యార్థి భాషా ఔనత్యాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓలు కాంగ్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో సుబ్రహ్మణ్య భారతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ భాషోత్సవాల ముగింపు వేడుక హెచ్ఎం కడలి సాయిరామ్ అధ్యక్షతన గురువారం జరిగింది. మహాకవి, తమిళ రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారతీయార్ గా పిలవబడే సుబ్రహ్మణ్య భారతి జయంతిని పురస్కరించుకుని భారతీయ భాషా దినంగా భారత ప్రభుత్వం గుర్తించిందన్నారు. భారతీయ వారోత్సవాలు ఈనెల 4న భాషా వృక్షం-భాషా వారసత్వ ప్రదర్శనతో ప్రారంభమయ్యాయన్నారు. ప్రతీ రోజు పాఠశాలలో జరిగే అసెంబ్లీలో విద్యార్థులచే కన్నడం,ఒరియా,సంస్కృతం బాషలను విద్యార్థులచే పలికిచారని తెలిపారు. అనంతరం విద్యార్థులచే బాషా నాటిక ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు..



అంబాజీపేట, డిసెంబర్ 11, (ప్రభాతవార్త): ప్రకృతి వ్యవసాయంతోనే సంపూర్ణ ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ డీపీఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వక్కలంకలో రైతు శాస్త్రవేత్త సుధీర్ వ్యవసాయ క్షేత్రంలో ఐసీఆర్పీలకు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్,పంటల ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసేలా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చేలకు చుట్టూ ఉన్న గట్లపై వివిధ రకాల పంటలను పండించి ఆర్థిక పురోభివృద్ధి చెందవచ్చని వివరించాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో సాగు విధానం, ఎరువులు, యాజమాన్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ మహేష్, ఎఫ్ఎంటీలు,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా యనమల దివ్య ఘన విజయం సాధించాలని మొక్కులు

### - మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్ర చేపట్టిన టిడిపి సీనియర్ నేత సత్తిబాబు



తుని, డిసెంబర్ 11( ప్రభాతవార్త) తుని నియోజకవర్గంలో నుండి ఎమ్మెల్యేగా యనమల దివ్య ఘనవిజయం సాధించాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టాలని గత ఎన్నికల ముందు టిడిపి సీనియర్ నేత, మాజీ కౌన్సిల్ సభ్యుడు సిద్ధాంతపు సత్తిబాబు గౌరీపట్నం మేరీమాతను మొక్కుకున్నట్లు తెలిపారు. మొక్కుబడి తీర్చుకునేందుకు తుని నుండి గౌరీపట్నం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కోరిన కోర్కెలు తీర్చి ఎమ్మెల్యేగా యనమల దివ్యను గెలిపించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు భగవంతునికి మొక్కలు తీర్చుకునేందుకు పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు.గతంలో 23 వ వార్డ్ కౌన్సిలర్ గా రామకృష్ణ కాలనీ అభివృద్ధికి సిద్ధాంతపు సత్తిబాబు కృషి చేశారు.టిడిపి సీనియర్ నేతగా మంచి గుర్తింపు కలిగిన సిద్ధాంతపు సత్తిబాబు పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, టిడిపి సీనియర్ నేత మోతుకూరు వెంకటేష్, రామకృష్ణ కాలనీ కూటమినేతలు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియచేసారు.

## ఘనంగా ముగిసిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి పవిత్రోత్సవములు....



ఆత్రేయపురం,డిసెంబర్, 11,(ప్రభాత వార్త) అతి పురాతన పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి ఆలయం నందు మూడు రోజులు పాటు జరిగిన పవిత్రోత్సవములు గురువారం తో ఘనంగా ముగిసాయి.ఈ కార్యక్రమాలను శ్రీనివాసుల వెంకటాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు నేతృత్వంలో ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాఃవచనం, పంచశమోద్ధారణ, శాంతిహెూమములు, పూర్ణాహుతి, శ్రీ జగన్మోహనికేశవస్వామి, గోపాలస్వామి వార్లకు పవిత్రములు సమర్పణ, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం, ఘనంగా నిర్వహించారు. స్వామివారి అమ్మవార్లకు ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి దంపతులు, పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పవిత్రోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యనిర్వాహ్నధికారి, బాగవతుల వెంకట రమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ లు మేడిద శ్రీను, దత్తు, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కాపుల రాజ్యాధికారణకు కృషి చేయాలి

### : కాపు కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలి : రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్



కాకినాడ రూరల్, డిసెంబర్ 11(ప్రభాతవార్త): రాష్ట్రంలోని కాపు సంఘాలు ఒక తాటి మీదకు వచ్చి కాపుల రాజ్యాధికారణ కోసం కృషి చేయాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు. గురువారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన కాపు, తెలగ, ఒంటరి, బలిజ, తూర్పు, మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలో పలు జిల్లాలను కాపు జేఏసీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయించిన రెండు వేల కోట్లు కాపు కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని,రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న కాపులకు ప్రాధాన్యతనిచ్చి, పరిపాలన సాగాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాపుల అండదండలతోనే అధికారం చేజిక్కించుకుని అధికారం కొనసాగిస్తుందన్నారు. కాపులతో కలిసేందుకు దళిత, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు చెందిన నేతలు ఆసక్తి చూపుతున్నారని వారితో కలిసి పయనించాలని అక్కడకు హాజరైన ముఖ్య నేతలు సూచనలు చేశారు. రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ శాంతియుతంగా కాపులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని దానిని తక్కువగా అంచనా వేయొద్దని సూచించారు. ప్రకాశం జిల్లా కాపు నాయకులు కాకుపాటి వెంకటేష్, అనంతపురం జిల్లా కాపు నాయకులు రాయల బాబులు మాట్లాడుతూ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కాపుల మనుగడ కష్టంగా ఉందని, వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కాపు నాయకులపై ఉందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. , తెలిపారు. కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సమావేశాలకు హాజరయ్యి కాపు సమాజ శ్రేయస్సు కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాపు ఐక్యతను ప్రదర్శించారు. సమావేశంలో రాష్ట్ర జేఏసీ నాయకులు , కాపు పెద్దలు, ఆంధ్ర కాపు సద్భావన సంఘం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించాలి.. వైసీపీ నేత మురళీ కృష్ణం రాజు

### అగ్ని ప్రమాద బాధితు కుటుంబాలకి రూ.35 వేలు ఆర్థిక సాయం



ప్రత్తిపాడు,డిసెంబరు11( ప్రభాతవార్త): ప్రతిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరి గుడిసెలు అగ్నికి ఆహుతి అవడంతో కుటుంబాలు రోడ్డును పడ్డాయని వారికి వెంటనే ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. గురువారం పెద్దిపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని బాధిత కుటుంబాల్ని మురళి రాజు పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 చొప్పున, మంటలకు పాక్షికంగా దెబ్బతిన్న మరో కుటుంబానికి రూ.5 వేలు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను ప్రభుత్వ అధికారులు అత్యవసరంగా ఆదుకోకుండా కంటి తుడుపు చర్యలు చేపట్టడం బాధ్యత రహిత్యం అన్నారు. సత్వరమే బాధిత కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రభుత్వం తరపున రావాల్సిన ఆర్థిక సాయం అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ మేక చంటిబాబు, విత్తనాల నాగేశ్వరరావు,దేవ లక్ష్మణ్, తుట్ట జమీందారు,దేవ రాము,కొల్లుబోయిన ఏసుబాబు,ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి పార్టీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దానం చేసిన భూముల కబ్జాదారులపై చర్యలు చేపట్టాలి

### సీఎం చంద్రబాబుకు నివేదికను అందజేసిన ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ రురల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త): విద్య వికాసం కోసం పిఠాపురం మహారాజా దానం చేసిన బాలుర ఆనంద నిలయంకు చెందిన సుమారు 1000 కోట్ల ఆస్తి ఆక్రమణకు గురికాకుండా కబ్జాదారులపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నివేదిక అందజేశారు.ఐటీ సెజ్ అభివృద్ధి, కాకినాడ నగర అభివృద్ధి తదితర అంశాలపై గురువారం సిటీ ఎమ్మెల్యే కొండబాబు గురువారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ విద్యా వికాసం కోసం దాతలు దానం చేసిన భూముల అన్యాక్రాంతానికి గురవుతున్నాయని, దాతల ఆశయానికి తూట్లు పొడుస్తూ వెయ్యి కోట్లు విలువైన ఆనంద నిలయం భూమిపై అక్రమార్కుల పాగా, అధికారుల నిర్లక్ష్యంపై వివరించి భూ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరడం జరిగిందని, అదే విధంగా కాకినాడ సర్పవరం నందు ఉన్న ఐటీ సెజ్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని, ఆనాడు 1998 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాచార సాంకేతిక విద్యని అభ్యసించిన యువత అభివృద్ధి కొరకు కాకినాడ సర్పవరం గ్రామం లో భూమి కేటాయించి ఐటీ-సెజ్ కు అంకురార్పణ చేయడం జరిగిందని, కాకినాడ ఐటి సెజ్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని, అదే విధంగా కాకినాడ నగరం మరింత అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించి స్మార్ట్ సిటీ నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు.

## డిప్యూటీ ఎం.పి.డి.ఓగా కె. రమేష్ బాబు బాధ్యతలు..



ఆత్రేయపురం, డిసెంబర్ 11 (ప్రభాతవార్త ): ఆత్రేయపురం మండల డిప్యూటీ ఎం.పి.డి.ఓ గా కె,రమేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈయన కోరుకొండ మండలం కోరుకొండ గ్రామ పంచాయతీ గ్రేడ్ -1 కార్యదర్శి గా పనిచేసి పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్, కలిశారు. అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ డిప్యూటీ ఎం.పి.డి.ఓ కె.రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదిత్యలో హోరాహోరీగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు



గండేపల్లి డిసెంబర్ 11 (ప్రభాతవార్త ): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు రెండవ రోజు వివిధ టీమ్ ల మధ్య హెూరాహెూరీగా సాగాయని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ టోర్నమెంట్ లో పూల్ డి%-% ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ నిర్వహణలో జరుగుతున్నాయని రెండవ రోజు పోటీలలో భాగంగా జెప్పియార్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కె ఎల్ ఈ యూనివర్సిటీ, కేరళ వెటర్నరీ యూనివర్సిటీ, జె ఎన్ టి యు అనంతపురం యూనివర్సిటీ, విట్ వెల్లూరు తమిళనాడు తదితర జట్లు తలపడగా,రెండవ రౌండ్ విజేతలుగా జెప్పియార్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కన్నూర్ యూనివర్సిటీ ,జె ఎన్ టి యు ఎ అనంతపూర్, జె ఎన్ టి యు హైదరాబాద్, వెల్ టెక్ చెన్నై, కర్పగం కోయంబత్తూరు జట్లు నిలిచాయని ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి డాక్టర్ ఎన్ రవి తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఘనంగా హాక్ స్ప్రింట్ -2కె 25 హ్యాకథాన్



గండేపల్లి డిసెంబర్ 11 (ప్రభాతవార్త): ఆదిత్య యూనివర్సిటీ ఘనంగా హాక్ స్ప్రింట్ - 2కె 25 హ్యాకథాన్‌ను గూగుల్ క్లౌడ్ సహకారంతో నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ హ్యాకథాన్‌ను గీక్స్ ఫర్ గీక్స్ టీమ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం ప్రతిభావంతమైన కోడర్స్, డిజైనర్లు, సమస్యల పరిష్కార కులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, కలిసి పనిచేసే, నిజ జీవిత సమస్యలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభావవంతమైన పరిష్కారాలు రూపొందించేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తోంది అని వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మొత్తం 148 జట్లు 621 మంది పాల్గొంటున్నట్లు డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమానికి హెనోటిక్ గ్రూప్,వ్యవస్థాపకుడు సి.ఈ.ఓ , బి. మల్లేష్, గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత స్థాయి పెంచారు.గీక్స్ ఫర్ గీక్స్ మెంటర్లు అయిన హర్షవర్ధన్ సింగ్ దేవాశిష్ ఖారే పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, ఈ ఈవెంట్‌ను విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్సిటీ నుండి ప్రో-చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్-చాన్సలర్ అకడమిక్స్ డా. ఎస్. రమా శ్రీ, ప్రో వైస్-చాన్సలర్ ఇంజనీరింగ్ సైన్సెస్ డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్స్, అసోసియేట్ డీన్స్ హెచ్ఓడీలు హాజరయ్యారు.ఈ హ్యాకథాన్‌కు ఐటి విభాగాధిపతి డా. ఎం. రాజబాబు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

## గడ్డి మందు తాగి యువకుడు మృతి



సీతానగరం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) : మండలంలోని రాజంపేట గ్రామానికి చెందిన మామిడి వీర వెంకట సత్యనారాయణ (24) అనే యువకుడు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ రేలంగి శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజంపేటకు చెందిన మామిడి వీర వెంకట సత్యనారాయణ తన తండ్రి వీరబాబుకు ఉన్న కూరగాయల షాపులో పనిచేస్తున్నాడు. అయ్యప్ప మాల ధరించి శబరిమల యాత్రకు వెళ్లి వచ్చిన తర్వాత, అతను షాపునకు వెళ్లడం మానేశాడు. దీంతో తండ్రి మందలించగా, మనస్తాపం చెంది గడ్డిమందు తాగాడు. బంధువులు అతడిని రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. తండ్రి వీరబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

## గ్రామీణ యువత వ్యాపారాల్లో రాణించాలి : ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రత్తిపాడు,డిసెంబరు11(ప్రభాతవార్త) గ్రామీణ యువత వ్యాపారాల్లో రాణించాలని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడులో యల్లపు అప్పారావు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపారాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత వ్యాపారాలపై మొగ్గు చూపడం అభినందనీయమన్నారు. కష్టనష్టాలకు నిరవకుండా చేసే వ్యాపారంపై దృష్టి సారిస్తే విజయం సాధిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, కూటమి నాయకులు యాళ్ళ జగదీష్,యాళ్ళ విశ్వేశ్వరరావు,అంబటి బుజ్జి,వెలుగుల నాని ,జ్యోతుల పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps